



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక







Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 27 శుక్రవారం | జూన్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 282
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## ఇకపై ద్విచక్ర వాహనాలకూ టోల్ ఫీజు..



2 నిజం కాదని కొట్టివేసిన కేంద్ర మంత్రి గడ్కరి

## మందుకొట్టి చిందేసిన పూజారులు



3 తమిళనాడు రాష్ట్రంలో ఘటన..వీడియో వైరల్

## సంతూర్ సబ్బుల లోడ్ లారీకి యాక్సిడెంట్..

క్షణాల్లో సబ్బులు మాయం చేసిన జనం 2



## తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు



2 ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్

## అనంత విశ్వంలో కొత్త గ్రహాన్ని గుర్తించిన నాసా



2 టీడబ్ల్యూపీ 7బి గా పేరు, అత్యంత తక్కువ బరువు

## బీజేపీలోకి సినీనటి మీనా?



2 ఇప్పటికే గౌతమి బీజేపీలో చేరిక.. మరికొంత మంది కమలం వైపు

# పాక్ దుమ్ము దులిపిన భారత్

- దాయాది దేశానిది దుర్మార్గపు ఎజెండా అంటూ భారత్ ఎద్దేవా
- పాకిస్థాన్ దుష్ట ఎజెండాను ఐరాస వేదికగా ఎండగట్టిన భారత్
- భారత్‌పై నిరాధారమైన ఆరోపణలు జచేసిన పాకిస్థాన్
- పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత్

2

న్యూయార్క్-నవభూమిబ్యూరో

అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అపఖ్యాతికి గురి చేసేందుకు పాకిస్థాన్ తన దుష్ట ఎజెండాను మరోసారి ప్రదర్శించింది. ఐక్య రాజ్యసమితి (ఐరాస) వేదికగా భారత్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.. భారత్ పట్ల తనకున్న ద్వేషాన్ని చాటుకుంది. అయితే భారత్ తన వాదనను బలంగా వినిపిస్తూ.. పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టింది. ముఖ్యంగా పిల్లలు, సాయుధ సంఘర్షణ అంశంపై బహిరంగంగా చర్చ జరుగుతుండగా.. పాక్ రాయబారి ఇండియాపై తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగానే భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ.. పాక్ వ్యాఖ్యలను ఎండగట్టారు.ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరాటానికి ఏకాభిప్రాయం పెరుగుతున్న తరుణంలో.. పాకిస్థాన్ మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ఐరాస సమావేశాల్లో తరచుగా కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడం, భారత్ అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించడం పాకిస్థాన్‌కు పరిపాటిగా



మారింది. ఈసారి కూడా భారత్‌పై వివిధ ఆరోపణలు చేస్తూ, ప్రపంచ దేశాల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించింది. భారతదేశం తన పౌరులపై అణచివేతకు పాల్పడుతోందని, మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. ముఖ్యంగా పిల్లలు, సాయుధ సంఘర్షణ అంశంపై బహిరంగంగా చర్చ జరుగుతుండగా..

# అమెరికాకు చావుదెబ్బ!



- ఇజ్రాయిల్‌తో యుద్ధంలో మేమే గెలిచాం
- ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ అధ్యక్షులు అయతుల్లా అలీ ఖమేని తొలి స్పందన
- యుద్ధం వల్ల ఇజ్రాయిల్ సర్వనాశనం అవుతుందనే అమెరికా దాడులకు దిగింది
- యుద్ధం వల్ల అమెరికాకు ప్రయోజనం లేదు

**దుబాయి-నవభూమిబ్యూరో:** ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. 12 రోజుల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో ఇజ్రాయెల్పై తమ దేశమే విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. అలాగే, అమెరికా స్థావరాలపై దాడి చేయడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చామని వ్యాఖ్యానించారు. జూన్ 19 తర్వాత తొలిసారిగా ఇరానియన్ స్టేట్ టెలివిజన్లో ఖమేనీ వ్యాఖ్యల వీడియో ప్రసారమైంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇజ్రాయెల్ నాశనమవుతుందని అగ్రరాజ్యం భావించడం వల్లే ఈ యుద్ధంలో జోక్యం చేసుకుందన్నారు. అయితే, ఈ యుద్ధం వల్ల అమెరికా ఎటువంటి ప్రయోజనం సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు.

"ఇస్లామిక్ రిపబ్లిక్ విజయం సాధించింది. అమెరికాను చెంపదెబ్బ కొట్టింది. సోమవారం ఖతార్లో అమెరికా కీలక స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది.. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను యాక్సెస్ చేయగలదు. అవసరమనుకుంటే దాడులూ చేయగలదు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు పునరావృతం కావొచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే.. శత్రువు కచ్చితంగా ఓటమేనని ఖమేనీ హెచ్చరించారు.

# రాజ్యాంగమే సుప్రీం

- పార్లమెంట్ కాదు.. చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు
- 'భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగమే అత్యున్నతమైంది..

2



# కొండాకు నోటీసు

- కొండాపై పార్టీ క్రమశిక్షణా సంఘం అనూహ్య నిర్ణయం..!?
- పార్టీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సంజాయిషీ కోరుతూ నోటీసులు
- అలాగే కొండా సురేఖపై ఆరోపణలపై చర్చించిన అధిష్టానం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో



తెలంగాణ కాంగ్రెస్ లో కొండా వివాదం సంచలనంగా మారుతోంది. కొండా దంపతుల పైన కాంగ్రెస్ వరంగల్ జిల్లా నేతలు చేసిన ఫిర్యాదుల పై పార్టీ ఫోకస్ చేసింది. క్రమశిక్షణా సంఘం ఈ ఫిర్యాదులపైన విచారణ మొదలు పెట్టింది. కొండా వ్యాఖ్యలు.. తదనంతర పరిణామాల పైన ఆరా తీసిన కమిటీ.. ఈ వివాదం పైన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఇతర నియోజకవర్గాల్లో పార్టీలో నెలకొన్న వివాదాల పైన చర్చించింది. దీంతో, కొండా దంపతుల పైన పార్టీ తీసుకొనే నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

కొండా మురళీ సొంత పార్టీ నేతల పైన చేసిన వ్యాఖ్యలతో వివాదం మొదలైంది. జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు నేరుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేసారు. కొండా దంపతుల పైన చర్యలు తీసుకుంటారా.. లేక, తమ నిర్ణయం తామే తీసుకోవాలో తేల్చి చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ వివాదం పైన పార్టీ పరిశీలకుల నుంచి నివేదిక కోరామని.. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే అంశం పైన కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం భేటీ అయింది. కొండా సురేఖ పై

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

- స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం
- భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనన్న సీఎం చంద్రబాబు

2



అమరావతి-నవభూమిబ్యూరో

స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు.

గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.


**45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు**

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా

# తెలంగాణను జల్లెడ పడుతున్న 'గద్దలు'

- డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్
- అక్రమ గంజాయి పెంపకంతో పాటు డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- డ్రగ్స్ రహిత రాష్ట్రానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు
- గంజాయి పెంపకం,డ్రగ్స్‌పై 'ఈగల్' నిశిత పరిశీలన

హైదరాబాద్-నవభూమిబ్యూరో




తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించింది. అక్రమ గంజాయి పెంపకంతో పాటు డ్రగ్స్ వాడకంపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్‌ను రంగంలోకి దింపారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రం కోసం ఈగల్ నేటి నుంచి పని మొదలు పెడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. మేరకు తన సోషల్ మీడియా ఖాతాల్లో ఈగల్‌కు సంబంధించిన ఓ కీలక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో..'తెలంగాణ భూభాగంలో ఒక్క గంజాయి మొక్క మొలిచినా.. డ్రగ్స్‌తో రాష్ట్రంలోకి ప్రవేశించినా ఇక పై ఈగల్ నిశితంగా గమనిస్తుంది. తస్మాత్ జాగ్రత్త. శిక్షణ పొందిన గద్దలు తెలంగాణ భూభాగాన్ని నిత్యం జల్లెడ పడతాయి. గంజాయిని గమనించినా.. డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా.. క్షణంలో పట్టేస్తాయి. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రజా ప్రభుత్వంతో ప్రతి ఒక్కరు కలిసి నడవాలని కోరుతున్నాను' అని అన్నారు.

# పెహల్గాం ప్రస్తావన లేకుండా డిక్లరేషన్‌పై నో సైన్

- పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి డిక్లరేషన్‌లో ప్రస్తావన లేదు
- ఉగ్రవాదంపై చర్చించినప్పుడు పెహల్గాం ప్రస్తావన ఎందుకు లేదు
- క్వింగ్‌డోవ్‌లో జరుగుతున్న సమావేశాల్లో ప్రశ్నించిన రాజ్‌నాథ్



**క్వింగ్‌డోవ్-నవభూమి:** షాంఘై సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాల్లో రూపొందించిన సంయుక్త డిక్లేరేషన్‌పై సంతకం చేసేందుకు భారత్ నిరాకరించింది. ఆ డిక్లరేషన్‌పై సంతకం చేయబోమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. చైనాలోని క్వింగ్‌డావోలో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి ఆ డిక్లరేషన్‌లో ప్రస్తావన చేయని కారణంగా.. ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయడంలేదని మంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు. ఉగ్రవాద అంశంపై సమావేశాల్లో చర్చించారు. ఈ నేపథ్యంలో జాయింట్ డిక్లరేషన్ సమర్పించారు. కానీ ఉగ్రవాదంపై ఇండియా వ్యక్తం చేసిన అభిప్రాయాలను దాంట్లో పేర్కొనలేదు. అయితే భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. జాయింట్ డిక్లరేషన్‌ను నిలిపివేశారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ ఆరోపిస్తున్నది.ఎస్సీవో డిక్లరేషన్‌లో బలోచిస్తాన్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. మార్చిలో హైజాక్ అయిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఘటనను ఖండించారు. కానీ ఆ డాక్యుమెంట్ నుంచి పెహల్గామ్ దాడి విషయాన్ని తొలగించారు. దీంతో రాజ్‌నాథ్‌తో పాటు భారత బృందం ఆ డిక్లరేషన్‌ను వ్యతిరేకించింది.

# ఆరేళ్లుగా పోటీ చేయని రాజకీయ పార్టీలు

- ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలపై ఎన్నికల సంఘం చర్యలు
- ఆరేళ్లుగా యాక్టివ్‌గా లేని 345 పార్టీల డీలిస్టింగ్ ప్రాసెస్ షురూ
- సంబంధిత పార్టీలకు కార్యాలయాలు కూడా లేవని గుర్తింపు
- దేశవ్యాప్తంగా 2,800కు పైగా గుర్తింపు లేని నమోదిత పార్టీలు
- వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలపై వేటు

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో




దేశంలో రాజకీయ పార్టీగా నమోదు చేసుకుని, ఆరేళ్లుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా నిష్క్రియంగా ఉన్న పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) దృష్టి సారించింది. 2019 నుంచి ఇప్పటివరకు ఒక్క ఎన్నికలో కూడా పాల్గొనని 345 గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్ - ఆర్‌యూపీపీ) గుర్తించి, వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఈ పార్టీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో వాటి కార్యాలయాలు కూడా ఉనికిలో లేవని ఎన్నికల సంఘం తన పరిశీలనలో గుర్తించింది. ఈ నేపథ్యంలోనే సదరు పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు ఈసీ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం వద్ద సుమారు 2,800కు పైగా గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి.సాధారణంగా, ఒక రాజకీయ పార్టీ ఎన్నికల సంఘం నుంచి

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

2 హైదరాబాద్ శుక్రవారం 27, జూన్, 2025





## సీఎం పదవిపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రి కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు.

**కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుంది.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు జగ్గారెడ్డి. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతకనివ్వకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

**నవ వార్త**



## టీటీడీ ప్రాణదాన ట్రస్టుకు కోటి విరాళం ఇచ్చిన గూగుల్ వీపీ



**తిరుపతి-నవభూమి:** గూగుల్ సంస్థ ఉపాధ్యక్షుడు తోట చంద్రశేఖర్ భారీ విరాళం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో భాగమైన ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు ఆయన కోటి విరాళం అందజేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం చెక్కును అందజేశారు. దాత చంద్రశేఖర్ అందజేసిన విరాళం పట్ల టీటీడీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. తిరుమలలోని చైర్మన్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో చెక్కును ఇచ్చారు.

## డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్.. తెగిన రోప్‌వే..
### భయాందోళనలో స్థానిక ప్రజలు..



**హైదరాబాద్-నవభూమి:** ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలో రుతుపవనాలు చురుగ్గా కదులుతూ కుండపోత వర్షాలను కురిపిస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా కృష్ణా నదికి అనుబంధంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా.. తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా నదిపై నిర్మించిన తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాలకు అనూహ్యమైన స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో జలాశయం గరిష్ట నీటిమట్టానికి చేరువ కావడంతో, ఇంజనీర్లు వెంటనే అప్రమత్తమై నీటి మట్టాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా.. ప్రాజెక్టుకు ఉన్న మొత్తం గేట్లలో 12 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు, శ్రీశైలం జలాశయం వైపు విడుదల చేస్తున్నారు. అయితే.. ఈ ప్రక్రియలో ఊహించని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రాజెక్టు గేట్లను పైకి లేపుతున్న సమయంలో.. 9వ నెంబర్ గేటుకు సంబంధించిన బలమైన ఉక్కు మోకులు ఒక్కసారిగా తెగిపోయాయి. ఈ పరిణామంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు, 12వ, 16వ నెంబర్ గేట్లు కూడా అత్యంత బలహీనంగా, ప్రమాదకర స్థితిలో ఉన్నాయని సమాచారం. ఈ వార్త క్షణాల్లో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలకు, ఆయకట్టు గ్రామాలకు పాకిపోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు రోప్ తెగిపోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా వరదల సీజన్‌కు ముందు గేట్లకు గ్రీసింగ్ చేయడం, గేట్ రోప్ వే బలాన్ని పరీక్షించడం, అవసరమైతే మార్చడం వంటి పనులు చేపట్టాలి. కానీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈరోజు ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వారు వాపోతున్నారు. ఒకవైపు లక్షల క్యూసెక్కుల వరద ఉధృతి కొనసాగుతుండగా, మరోవైపు కీలకమైన గేట్లు పనిచేయకపోతే ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ గేటు పూర్తిగా పనిచేయకపోయినా లేదా అదుపు తప్పినా, నీటి విడుదల అస్తవ్యస్తంగా మారి దిగువ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకునే ప్రమాదం ఉంది. ఈ ఊహే స్థానిక ప్రజలను, రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టాలని, ప్రాజెక్టు భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు. అయితే దీనిపై అధికారులు మాత్రం ఎలాంటి ప్రమాదం లేదని చెబుతున్నారు.

## తిరుమలరావుతో సహా కీలక సూత్రధారులు అరెస్టు



**హైదరాబాద్-నవభూమి:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన నవవరుడు తేజేశ్వర్ హత్య కేసును జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భార్య ఐశ్వర్య ఆమె ప్రియుడు తిరుమలరావు కలిసి సుఫారీ గ్యాంగ్‌తో తేజేశ్వర్‌ను హత్య చేయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ టి.శ్రీనివాస్ రావు తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితుల నుంచి కారు, 2 కొడవళ్లు, కత్తి, రూ.1.20లక్షలు, 10 మొబైల్ ఫోన్‌లు, జీపీఎస్ ట్రాకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో తిరుమలరావుతో సహా కీలక సూత్రధారులు అందరినీ అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. తేజేశ్వర్, ఐశ్వర్య పెళ్లికి ముందు నుంచే తేజేశ్వర్‌ను అంతమొందించాలని తిరుమలరావు పన్నాగం చేశారన్నారు. మే 17వ తేదీన బీచుపల్లి దేవస్థానంలో తేజేశ్వర్, ఐశ్వర్యల వివాహం జరిగిందని, వారు కొన్ని రోజులపాటు కర్నూల్‌లోనే కాపురం పెట్టారన్నారు. ఆ క్రమంలో ఐశ్వర్య, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుతో సన్నిహితంగా ఉండటం చూసిన తేజేశ్వర్.. అనుమానం వచ్చి భార్య ఐశ్వర్యను గద్వాలకు తీసుకువచ్చాడన్నారు. దీంతో తేజేశ్వర్ అడ్డు తొలగించుకోవాలని ఐశ్వర్య తిరుమలరావు నిర్ణయించారని, ఆ మేరకు తేజేశ్వర్ బైక్‌లో జీపీఎస్ పరికరం అమర్చారన్నారు.

నాలుగైదు సార్లు హత్యాయత్నం చేసినా.. విఫలం..తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు నాలుగైదు సార్లు ప్రయత్నించి విఫలమయ్యారని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. దీంతో జూన్ 17న మాయమాటలు చెప్పి తేజేశ్వర్‌ను ఇంటి నుంచి కిడ్నాప్ చేసి.. కారులోనే దారుణంగా హత్య చేశారని వెల్లడించారు. అక్కడి నుంచి మృతదేహాన్ని కారులో తీసుకువచ్చి నంద్యాల జిల్లా పాణ్యం వద్ద పడేశారన్నారు. సెల్ ఫోన్ కాల్స్.. కారు ట్రాకింగ్ ఆధారంగా పోలీసులు ఈ కేసును ఛేదించారని ఎస్పీ వెల్లడించారు. కడపలో తిరుమలరావు అరెస్టు..హత్య అనంతరం బ్యాంక్ మేనేజర్ తిరుమలరావు హైదరాబాద్ పారిపోయాడని, అక్కడి నుంచి తన స్నేహితుడు అశోక్ స్వగ్రామం కడప జిల్లా పొద్దుటూరుకు మకాం మార్చాడని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు అశోక్ ద్వారా తిరుమలరావు ఆచూకీ తెలుసుకొని అరెస్టు చేశారన్నారు. తేజేశ్వర్ హత్య తర్వాత మిస్సింగ్ కేసుగానే ఉంటుందని భావించిన తిరుమలరావు.. ఐశ్వర్యతో కలిసి లద్దాక్ వెళ్లి అక్కడే కొన్నాళ్లు ఉండాలనుకున్నాడని పేర్కొన్నారు. అనంతరం వీలైతే విదేశాలకు వెళ్లాలని రూ.20 లక్షల లోన్ కూడా తీసుకున్నాడని ఎస్పీ వివరించారు.

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్‌న్యూస్



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. నేడు అనగా గురువారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి బకాయి పడ్డ వైద్య బిల్లులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం రూ.180.38 కోట్ల వైద్య బిల్లుల బకాయిలు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఉద్యోగులకు సంబంధించిన వైద్య బిల్లుల బకాయిలను విడుదల చేశామని తెలిపారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. బకాయిలు ఉన్న మొత్తం రూ. 180.30 కోట్లు మెడికల్ బిల్లులను విడుదల చేశామని.. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం కలగనుందని భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న బకాయిలతో పాటుగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేరుకుపోయిన బకాయిలను కూడా విడుదల చేశామని వెల్లడించారు. పెండింగ్ బకాయిలను విడుదల చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ సర్కార్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు. గతంలో ప్రభుత్వం మారినప్పుడు ఈ విధంగా వెంటనే స్పందించిన సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయని ఉద్యోగ సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. ఇక తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రెండు డీఏలో ఒకదాన్ని వెంటనే ప్రకటించగా.. రెండో దాన్ని ఆరు నెలల్లో విడుదల చేస్తామని ప్రకటించింది. అలానే విద్యుత్ ఉద్యోగుల డీఏను కూడా 2 శాతం విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈపెంచిన డీఏ ఈ ఏడాది నుంచే అనగా 2025, జనవరి నుండి వర్తిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 71,417 మంది విద్యుత్ శాఖ సిబ్బంది, పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది అని తెలిపారు. ఇక తాజాగా మెడికల్ బకాయిలు విడుదల చేసి.. వారికి మరింత ప్రయోజనం కలగజేసింది.

## సంతూర్ సబ్బుల లోడ్‌తో వెళ్తోన్న లారీకి యాక్సిడెంట్..
### నిమిషాల వ్యవధిలో సబ్బులు మాయం



**హైదరాబాద్-నవభూమి:** 'ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే, చుట్టకు నిప్పు దొరికిందని మరొకడు సంబరపడ్డాడట' ఈ సామెత అక్షర సత్యం అనిపించేలాంటి అత్యంత దయనీయ మైన, సిగ్గుచేటు సంఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది. ప్రమాదంలో ప్రాణాలు గాల్లో కలుస్తుంటే, మానవత్వాన్ని మరిచి కొందరు ప్రవర్తించిన తీరు సభ్యసమాజాన్ని నివ్వెరపరిచింది .వివరాల్లోకి వెళితే... మంచిర్యాల జిల్లా, లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల వద్ద ఉన్న జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఓ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లక్సెట్టిపేట నుంచి రాయచూర్‌కు సంతూర్ సబ్బుల లోడుతో వెళుతున్న ఒక లారీని, ఎదురుగా వస్తున్న కేటీసీ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో రెండు వాహనాల ముందు భాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాద తీవ్రతకు సబ్బుల లారీ క్యాబిన్‌లో డ్రైవర్ ఇరుక్కుపోయి, అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మరో లారీ డ్రైవర్, క్లీనర్ తీవ్రమైన గాయాలతో రక్తపు మడుగులో పడి సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. జిమ్‌కి వెళ్లకుండానే 30 కిలోలు తగ్గిన యువతి, ముఖంపై పేరుకుపోయిన కొవ్వు కూడా మాయం, బరువు తగ్గడానికి ఆమె ఏం చేసిందో తెలుసా?

అయితే.. ఆ మార్గంలో వెళ్తున్నవారు, సమీప గ్రామస్థులు ప్రమాదం జరిగిందని పరుగున వచ్చారు. కానీ, వారిలో చాలామంది క్షతగాత్రులను కాపాడాలనే ఆలోచన చేయలేదు. వారి కళ్లు చెల్లాచెదురుగా పడి ఉన్న సబ్బు పెట్టెలపై పడ్డాయి. ఇంకేముంది.. ఒకరిని మించి ఒకరు పోటీ పడుతూ ఆ సబ్బుల బాక్సులను చేతికి అందినంత వరకు ఎత్తుకెళ్లడం మొదలుపెట్టారు. ఒకవైపు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న మనుషుల ఆర్తనాదాలు, మరోవైపు సబ్బులను దోచుకుపోతున్న వారి ఆనంద కేరింతలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. కొందరైతే.. తమకు ఎక్కువ సబ్బులు దొరికాయని సంబరపడిపోతూ సెల్ ఫోన్లలో ఫోటోలు తీసుకోవడం గమనార్హం. ఈ అమానవీయ దృశ్యం చూసి కొందరు సున్నిత మనస్కులు చలించిపోయి పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించారు. రంగంలోకి ప్రవేశించిన పోలీసులు తొలుత గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తూనే, గుంపును చెదరగొట్టడానికి శ్రమించాల్సి వచ్చింది. మిగిలిన సబ్బుల లోడును కాపాడటానికి వారు నానా తంటాలు పడ్డారు. ప్రమాదం వల్ల ఇరుకైన ఆ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపట్టారు. దురదృష్టకరమైన విషయం ఏంటంటే.. ఈ ప్రమాదరంలో ఇద్దరు డ్రైవర్లు చనిపోయినట్లుగా తెలుస్తోంది.

## అనంత విశ్వంలో కొత్త గ్రహాన్ని గుర్తించిన నాసా

**న్యూయార్కు-నవభూమిబ్యూరో**

అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, నాసాకు చెందిన ప్రఖ్యాత జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేమ్స్ వెబ్) ఒక చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి, ఖగోళ శాస్త్రంలో తనదైన ముద్ర వేసింది.

**బుల్లి గ్రహం 'టీడబ్ల్యూఏ 7బి' ఆవిష్కరణ**

జేమ్స్ వెబ్ ద్వారా ఆవిష్కృతమైన ఈ నూతన గ్రహానికి శాస్త్రవేత్తలు 'టీడబ్ల్యూఏ 7బి' అని నామకరణం చేశారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా చిత్రీకరించిన పరాయి గ్రహాల్లో ఇదే అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగినది కావడం గమనార్హం. దీని బరువు మన సౌర కుటుంబంలోని గురు గ్రహంతో పోలిస్తే కేవలం 0.3 రెట్లు (భూమి కన్నా సుమారు 100 రెట్లు ఎక్కువ) మాత్రమే ఉంటుందని, గతంలో కనుగొన్న ఇలాంటి గ్రహాల కన్నా ఇది పది రెట్లు తేలికైనదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ బుల్లి గ్రహం, భూమి నుంచి సుమారు 111 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'సీఈ యాంట్లియే' (టీడబ్ల్యూఏ 7) అనే అతి పిన్న వయసు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ నక్షత్రం వయసు కేవలం 64 లక్షల సంవత్సరాలు మాత్రమే.

## రాజ్యాంగమే సుప్రీం

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

పార్లమెంట్ కాదు.. చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు రాజ్యాంగంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగమే అత్యున్నమైంది.. న్యాయవ్యవస్థ, శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖ అన్నీ రాజ్యాంగ పరిధిలోనే పనిచేస్తాయి' అని ఆయన స్పష్టం చేశారు. తన సొంత రాష్ట్రం మహారాష్ట్రలోని అమరావతిలో బుధవారం జరిగిన అభినందన సభలో జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీసుకున్న 'రాజ్యాంగ మౌలిక నిర్మాణ సిద్ధాంతం' గురించి ప్రస్తావించారు. 'రాజ్యాంగాన్ని సవరించే శక్తి పార్లమెంటుకు ఉంటుంది. కానీ, అది రాజ్యాంగ మూలిక నిర్మాణాన్ని మాత్రం మార్చలేదు' అని ఆయన తేల్చిచెప్పారు. ఇటీవల బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరిగిన విషయం తెలిసిందే. "ఒక న్యాయమూర్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన స్వతంత్రంగా పరిగణించలేరు. న్యాయమూర్తిగా ప్రజల హక్కుల సంరక్షకులమన్న బాధ్యత మనపై ఉంది. రాజ్యాంగ మూలాలు, సూత్రాలను రక్షించాల్సిన కర్తవ్యం మనది' అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. 'ప్రజలు నా తీర్పుల గురించి ఏమనుకుంటారోనన్న ఆలోచనతో నేను తీర్పులు ఇవ్వను. నా తీర్పులు స్వతంత్రంగా, న్యాయబద్ధంగా ఉండాలి. ప్రజాభిప్రాయం నా నిర్ణయాల్లో ప్రభావం చూపకూడదు' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామ్ గవాయ్ ఆయన అన్నారు.

జస్టిస్ గవాయి గతంలో ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం 'బుల్డోజర్ జస్టిస్'కు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ. 'నివాసం కలిగి ఉండటమనే హక్కు (%=అస్త్రష్ట్ ¯శీ రాష్ట్రవశ్రీవతీ%) రాజ్యాంగంలోని ఒక ప్రధాన హక్కు' అని స్పష్టం చేశారు. కాగా, సుప్రీంకోర్టు రాష్ట్రపతికి బిల్లుల ఆమోదం విషయంలో గడువు విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధిస్తూ ఓ లేఖ రాయగా.. బీజేపీకి చెందిన కొందరు నేతలు కూడా సుప్రీంకోర్టును కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని విమర్శించారు. 'మేము (న్యాయమూర్తులు) ప్రోటోకాల్‌ను అతిక్రమించి ఉంటే... ఆర్టికల్ 142 గురించి చర్చలు మొదలయ్యేవి' అని పరోక్షంగా ఆ విమర్శలకు చీఫ్ జస్టిస్ గతంలో సమాధానం ఇచ్చారు.


రాజ్యాంగం అంశంపై లోక్‌సభలో ప్రధాని మోడీ ప్రసంగం

ఇక, తన బాల్యాన్ని గుర్తుచేసుకున్న ఆయన.. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ అవ్వాలని కోరుకున్నానని, కానీ తన తండ్రి కోరిక మేరకు న్యాయవాదిగా మారానని తెలిపారు. 'నా తండ్రికి న్యాయవాది అవ్వాలన్న ఆశ ఉండేది. కానీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నందుకు అరెస్ట్ కావడంతో ఆయన ఆ కలను నెరవేర్చలేకపోయారు' అని జస్టిస్ గవాయి చెప్పారు. భారత రాజ్యాంగ సమర్థతపై న్యాయవ్యవస్థ ఏ స్థాయిలో కట్టుబడి ఉందో చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు స్పష్టంగా సూచిస్తున్నాయి.

## సీఎం రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు: హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్-నవభూమి:** ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది.

గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో



క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రసంగించారని, అది కేవలం రాజకీయపరమైన ప్రసంగం మాత్రమేనని కోర్టుకు తెలిపారు. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగత దూషణగా పరిగణించరాదని, అందువల్ల ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.

## ఆరేళ్లుగా పోటీ చేయని రాజకీయ పార్టీలు

**(1వపేజీ తరువాయి)**అధికారిక గుర్తింపు పొందాలంటే, జరిగిన సాధారణ ఎన్నికల్లో పోలైన మొత్తం ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు సాధించాలి లేదా నిర్దిష్ట సంఖ్యలో అసెంబ్లీ లేదా లోక్‌సభ సీట్లను గెలుచుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రమాణాలను అందుకోలేని పార్టీలను కేవలం నమోదిత గుర్తింపు లేని పార్టీలుగానే పరిగణిస్తారు. ఇటువంటి పార్టీలు సుదీర్ఘకాలం పాటు ఎటువంటి ఎన్నికల కార్యకలాపాల్లో పాల్గొనకపోవడం, కనీసం పార్టీ కార్యాలయాలను కూడా నిర్వహించకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల సంఘం ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## కొండాకు నోటీసు

**(1వపేజీ తరువాయి)**ఫిర్యాదుల పై చర్చించింది. కొండా వ్యాఖ్యలు.. పార్టీ నేతల ఫిర్యాదుల పైన ఆరా తీసింది. కొండాకు సంజాయిషీ నోటీసులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక, శనివారం మరోసారి క్రమశిక్షణా సంఘం భేటీ కావాలని నిర్ణయించింది. ఈ రోజు జరిగిన సమావేశంలో కొండా వివాదంతో పాటుగా ఆసీఫాబాద్ పరిణామాల పైన చర్చ చేసినట్లు పార్టీ నేతల సమాచారం. అటు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవుతున్న సమయంలో సొంత పార్టీ నేతల పైన వ్యాఖ్యలు చేయటం.. వివాదాలు ఏంటని ఇప్పటికే పార్టీ పరిశీలకులు కొండా పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదే సమయంలో పార్టీ నేతలెవరూ మీడియాలో మాట్లాడవద్దని.. పార్టీలో ఎవరు క్రమశిక్షణ ఉల్లంఘించిన చర్యలు ఉంటాయని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. పార్టీ నేతల సమాచారం ప్రకారం కొండా మురళీ పైన చర్యలకు పార్టీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు పార్టీకి కొండా దంపతులు ఎలాంటి వివరణ ఇస్తారనేది కీలకంగా మారుతోంది. ఈ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ లో సంచలనంగా మారింది.

## పాక్ దుమ్ము దులిపిన భారత్

**(1వపేజీ తరువాయి)**దాయాది దేశం ఈ విమర్శలు గుప్పించింది.

అయితే భారత్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌కు దీటైన జవాబిచ్చారు. ఉగ్రవాదానికి పాకిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని, దాని గడ్డపై నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు సాగుతున్నాయని వివరించారు. దీని వల్ల ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతోందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ తన అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి, భారత దేశంపై నిందలు వేస్తోందని తేల్చి చెప్పారు. తన దుర్మార్గపు అజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ఇండియాను పదే పదే కించపరుస్తోందని అన్నారు.

పాక్‌లోని పిల్లలపై జరుగుతున్న దారుణాలు, సీమాంతర ఉగ్రవాదం నుంచి దృష్టి మళ్లించేందుకే పాక్ ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తుందన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరోసారి చెప్పిన పర్వతనేని హరీష్.. సీఏసీ అజెండాను తీవ్రంగా ఉల్లంఘించే దేశాల్లో పాక్ ఒకటని స్పష్టం చేశారు. పాక్ దళాలు సీమాంతర షెల్లింగ్, వైమానిక దాడుల కారణంగా పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. పాక్‌కు చెందిన ఉగ్రవాదులు చేసిన క్రూరమైన దాడులను ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదని వెల్లడించారు. ఈ సందర్భంగానే ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రస్తావించారు. అందుకు బదులుగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను కూడా వివరించారు.

## తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

**(1వపేజీ తరువాయి)** పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

**లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ**

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ**

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూ౦%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో 3 రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్-నవభూమి:** వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రానున్న మూడు రోజులపాటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వివరించింది. దీని ప్రభావంతో తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదు అవుతాయని పేర్కొంది. అంతేకాక గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అంచనా వేసింది.

తెలంగాణలో రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు నమోదవుతాయని తెలిపింది. అలాగే ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శుక్రవారం
27 । జూన్ । 2025

## ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ.. పోలింగ్ వీడియో ఇవ్వాలని డిమాండ్



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. కాంగ్రెస్ ఓటర్ల జాబితా, పోలింగ్ రోజు నాటి వీడియో ఫుటేజీని ఇవ్వాలని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలకు సంబంధించి లేఖను పంపింది. మహారాష్ట్ర, హర్యానా ఓటర్ల జాబితాల డిజిటల్, మెషిన్-రీడబుల్ కాపీలను వారంలోగా అందుబాటులో ఉంచాలని కాంగ్రెస్ తన లేఖలో స్పష్టంగా పేర్కొంది. అలాగే, పోలింగ్ రోజు వీడియో రికార్డింగ్‌ను ఇవ్వాలని కోరింది. తమ డిమాండ్‌ను పరిష్కరించడం ఎన్నికల సంఘానికి కష్టమైన పనేం కాదని పేర్కొంది. తమ ఈ డిమాండ్ కూడా కొత్తదేం కాదని.. ఈ విషయంలో పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తుందని చెప్పారు. రాజకీయ పార్టీల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోవాలని కోరింది. అయితే, పార్టీ అగ్రనాయకత్వ బృందం ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ తెలిపింది. మొత్తం ప్రక్రియపై బహిరంగ చర్చ జరిగేలా విశ్లేషించడంతో పాటు ఆధారాలను కమిషన్ ముందుంచనున్నది. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను బహిర్గతం చేసే డేటా, విశ్లేషణ తమ వద్ద ఉందని పార్టీ పేర్కొంది. మహారాష్ట్ర, హర్యానాలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓటింగ్‌లో పారదర్శకత లేదంటూ ఆరోపిస్తూ వస్తున్నది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. బ్లాక్ బాక్సుల నుంచి డేటా డౌన్‌లోడ్ చేసిన ఏఏఐబీ ల్యాబ్




**న్యూదిల్లీ-నవభూమి:** అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానానికి చెందిన బ్లాక్ బాక్సుల్లో ఉన్న డేటాను అధ్యయనం చేస్తున్నట్లు ఇవాళ కేంద్ర విమానయాన శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో పత్రికా ప్రకటన జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డ్స్(సీవీఆర్), ఫ్లయిట్ డేటా రికార్డ్స్(ఎఫ్‌డీఆర్) నుంచి సేకరించిన డేటాను విశ్లేషిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ముందు ఉండే బ్లాక్ బాక్సు నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్‌ను సురక్షితంగా రిట్రీవ్ చేసినట్లు తెలిపారు. మెమోరీ మాడ్యూల్‌ను విజయవంతంగా తీశామని, దాంట్లో ఉన్న డేటాను ఏఏఐబీ డౌన్‌లోడ్ చేసినట్లు ప్రభుత్వం చెప్పింది.
%సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటా ఆధారంగా.. విమాన దుర్ఘటనకు కారణాలను కనుగొననున్నట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొన్నది. విమానయాన భద్రతకు, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోనున్నట్లు సివిల్ యేవియేషన్ శాఖ తెలిపింది. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ) .. అహ్మదాబాద్ ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపడుతున్నది.ఓ ఇంటి పైకప్పు నుంచి సీవీఆర్, ఎఫ్‌డీఆర్ రికవరీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. సీవీఆర్‌ను జూన్ 13వ తేదీన , ఎఫ్‌డీఆర్‌ను జూన్ 16వ తేదీన వెలికితీసినట్లు చెప్పారు. అహ్మదాబాద్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటాకు భద్రత కల్పించామని, పోలీసులు, సీసీటీవీ నిఘాలో ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. పూర్తి భద్రత మధ్య బ్లాక్ బాక్సులను అహ్మదాబాద్ నుంచి ఢిల్లీకి జూన్ 24వ తేదీన తరలించినట్లు తెలిపారు. ఫంట్, రియర్ బ్లాక్ బాక్సులు ప్రస్తుతం ఏఏఐబీ ల్యాబ్‌లో ఉన్నాయి.

## టూ వీలర్లపై ఎలాంటి టోల్ ఛార్జీలు లేవు.. స్పష్టం చేసిన కేంద్రం



**న్యూదిల్లీ-నవభూమి:** జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోందంటూ ఇవాళ ఉదయం నుంచి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ వసూలు వార్తలను ఖండించింది.ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేసింది. టోల్ వసూలు ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఛార్జీలను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవు. అవన్నీ ఫేక్ వార్తలు' అంటూ ఎన్‌హెచ్‌ఏఐ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది.

## ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షిగూడు..



**అహ్మదాబాద్-నవభూమి:** విమాన ప్రమాదం అనంతరం దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ) తరచూ వార్తల్లో నిలుస్తోంది. ప్రమాదం తర్వాత నుంచి సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఆ సంస్థ మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది. ముంబై నుంచి బ్యాంకాక్ వెళ్లే ఓ ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షి గూడు కలకలం రేపుతోంది.ఎయిర్ ఇండియాకు చెందిన 2354 విమానం నిన్న ఉదయం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బ్యాంకాక్ వెళ్లేందుకు రన్‌వేపై సిద్ధంగా ఉంది. ఉదయం 7:45 గంటలకు విమానం బయల్దేరాల్సి ఉంది. అయితే, విమానం రెక్క లోపల పక్షి గూడును ఓ ప్రయాణికుడు గుర్తించి విమాన సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వారు గ్రౌండ్ స్టాఫ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే సిబ్బంది రన్‌వేపై ఉన్న విమానం వద్దకు వచ్చి వాటిని తొలగించారు. ఈ కారణంగా విమానం దాదాపు మూడు గంటలు ఆలస్యంగా బయల్దేరి వెళ్లింది. విమానం రెక్క నుంచి సిబ్బంది పక్షి గూడును తొలగిస్తున్న వీడియోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## ఇకపై ద్విచక్ర వాహనాలకూ టోల్ ఫీజు.. త్వరలో ప్రకటన..?

**న్యూదిల్లీ-నవభూమి:** జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ద్విచక్ర వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇకపై టూవీలర్స్ కూడా టోల్ కట్టాల్సి ఉంటుందట. ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. త్వరలోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే ద్విచక్ర వాహనదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది.

# ఆలయంలో పార్టీ.. మందుకొట్టి చిందేసిన పూజారులు



**చెన్నై-నవభూమి:** అది ప్రముఖ ఆలయం.. అక్కడ 28 ఏళ్ల అనంతరం కుంభాభిషేకం నిర్వహించనున్నారు. జులై 2న జరగనున్న మహోత్సవానికి ఏర్పాట్లు జరుగుతుండగా.. ఇందుకోసం వచ్చిన పూజారులు మందు పార్టీ చేసుకున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. విస్తుగొలిపే ఈ ఘటన తమిళనాడు విరుద్‌నగర్ శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉన్న ప్రసిద్ధ పెరిగియా మారియమ్మన్ ఆలయంలో చోటుచేసుకుంది. ఆలయ ఉప-పూజారీ కోమతి వినాయగం (30), కుంభాభిషేక పనుల నిమిత్తం వచ్చిన ఇతర అర్చకులతో కలిసి తమ ఇంట్లో మద్యం సేవిస్తూ, అశ్లీలంగా నృత్యం చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి వచ్చింది. అక్కడితో ఆగకుండా ఆలయానికి వచ్చిన మహిళా భక్తులతో అసభ్యంగా ప్రవర్తించడం తీవ్ర దుమారం రేగుతోంది.వినోద్, గణేశన్ అనే అర్చకులు ప్రభుత్వ నియామకంతో కాకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. వీరిపై ఆలయ ప్రాంగణంలో మద్యం సేవించడం, మహిళా భక్తులపై అనుచిత ప్రవర్తించట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే, సోషల్ మీడియాలో ఈ వీడియోను షేర్ చేశాడని మాజీ అర్చకుడు హరిహరన్ కుమారుడు సబరినాథన్‌పై వినాయగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, మరోవైపు, హిందూ మున్నాని సంస్థ జూన్ 15న ప్రధాన అర్చకుడు సుందర్ మద్యం తాగి పూజలు చేసినట్లు ఆరోపించింది. వైద్య పరీక్షలో ఇది నిర్ధారణ అయిందని చెబుతున్నారు. అలాగే, ఆలయానికి చెందిన ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు, బోగస్ రసీదుల ద్వారా నిధుల వసూళ్లు, ఛైర్మన్ల ఆదేశం లేకుండానే పనులు జరిగాయన్న ఆరోపణలతో ఫిర్యాదు చేసింది. దీనిపై కూడా పోలీసులు కేసు నమోదుచేసి విచారణ కొనసాగిస్తున్నారు.ఈ ఆరోపణలపై స్పందించిన ఆలయ ధర్మకర్త సర్కరయ్యమ్మాళ్.. కోమతి వినాయగం సహా నలుగురు అర్చకులను తొలగించామని, వారిని ఆలయ పూజా కార్యక్రమాల్లో పాల్గొనకుండా నిషేధం విధించామని తెలిపారు. ప్రధాన అర్చకుడు సుందర్‌పై కుంభాభిషేకం అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోమతి వినాయగం, గణేశన్, వినోద్‌లను ప్రభుత్వ నియమించలేదని, వారి సేవలు కుంభాభిషేక కార్యక్రమాలకు వినియోగించబోమని, భవిష్యత్తులో వారు ఆలయ పూజలలో పాల్గొనరాదని ఆదేశించినట్లు దేవస్థానం ఈఓ జోతిలక్ష్మి పేర్కొన్నారు. అటు, అర్చకులను కుట్రపూరితంగా ఇరికించారా? అనే అనుమానంతో ప్రత్యేక పోలీసు బృందాలు విచారిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి ఈ ఘటనలపై భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల పవిత్రతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

# చైనాలో పాక్‌పై రాజ్‌నాథ్ విమర్శలు



**క్వింగ్‌డావో-నవభూమి:** శాంతి, భద్రత, విశ్వాసం లేకపోవడం అనే అంశాలు ప్రస్తుతం ఈ ప్రాంతానికి ఎదురవుతున్న అత్యంత కీలకమైన సవాళ్లని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చైనాలోని క్వింగ్‌డావో నగరంలో జరుగుతోన్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ పేరు ఎత్తకుండానే సరిహద్దు ఉగ్రవాదం గురించి భారతదేశం ఆందోళనలను సింగ్ హైలైట్ చేశారు. ఎస్‌సీఓ సభ్య దేశాలు సూత్రప్రాయమైన వైఖరిని తీసుకోవాలని ఆయన కోరారు."మన ప్రాంతానికి ఎదురవుతున్న అతిపెద్ద సవాళ్లు శాంతి, భద్రత, నమ్మక లోపానికి సంబంధించినవే... ఈ సమస్యలు దేశాల మధ్య విభేదాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.. బలమైన సంస్కరణలతో కూడిన బహుళపక్ష విధానాలు అవసరం" అని రాజ్‌నాథ్ వివరించారు.ఉగ్రవాదమే వారి విధానం.."కొన్ని దేశాలు అంతర్జాతీయ సరిహద్దులు దాటి ఉగ్రవాదాన్ని తమ విధానంగా మార్చుకుని.. వారికి ఆశ్రయం కల్పిస్తున్నాయి.. అటువంటి ద్వంద్వ ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు. అలాంటి దేశాలను విమర్శించడానికి %వాజూ% వెనుకాడకూడదు" అని పరోక్షంగా పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పించారు. "ఎన్ని కారణాలు చెప్పినా ఉగ్రవాదం అనేది నేరమే. అది ఎక్కడ జరిగినా, ఎప్పుడు జరిగినా, ఎవరు చేసినా ఖండించాల్సిందే" అని ఉద్ఘాటించారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి."బహుళపక్ష విధానాల ద్వారా పరస్పర సహకారం, మెకానిజం నిర్మించడం వల్ల దేశాల మధ్య ఘర్షణలను నివారించవచ్చనేది భారతదేశ అభిప్రాయం"రక్షణ మంత్రి అన్నారు. అంతేగాక, "ఏ దేశమైనా, ఎంత శక్తివంతమైనదైనా, ఒంటరిగా ఈ సవాళ్లను ఎదుర్కోలేదు... ఇందులో భాగంగా దేశాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే సంస్థలు, విధానాల అవసరం ఉంది" అని ఆయన సూచించారు." ఉగ్రదాడులకు పాల్పడినవారిని, ఆ సంఘటనల వెనుక ఉన్నవారిని, నిధులు సమకూర్చిన వారిని, అండదండలు ఇచ్చిన దేశాలను గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.శాంతికి విఘాతం..ఈ ప్రాంతంలోని శాంతి, భద్రతకు ప్రధాన అడ్డంకులు ఉగ్రవాదం, మౌలికవాదం, విస్తరణవాదం, అలాగే వినాశకర ఆయుధాలను ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లిపోవడం అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. 'శాంతి, సంక్షేమం ఉగ్రవాదంతో సహజీవనం చేయలేవు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి స్పష్టమైన చర్యలు అవసరం. మనందరం కలిసే ఈ అశాంతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి' అని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలపై కూడా ఆయన స్పందించారు 'ఒకప్పుడు మనల్ని కలిపిన గ్లోబలైజేషన్ ఇప్పుడు బలహీనమవుతోంది. బహుళపక్ష వ్యవస్థలు దెబ్బతిని, శాంతి స్థాపన, ఆర్థిక పునర్నిర్మాణాల్లో విఫలమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పాత్రకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## రీల్స్ పిచ్చి.. 13వ అంతస్తుపై నుంచి పడి యువతి మృతి




**గౌహతి-నవభూమి:** ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. ప్రతి ఒక్కరి వద్దా స్మార్ట్ ఫోన్లు ఉండటంతో.. రాత్రికి రాత్రే స్టార్స్ అయిపోవాలని చూస్తున్నారు. ఇందుకోసం సోషల్ మీడియాను విచ్చల విడిగా వాడేసుకుంటున్నారు. ఎక్కడున్నాం.. ఏం చేస్తున్నాం..? అవేవీ పట్టించుకోకుండా ప్రాణాలకు తెగించి ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు. తాజాగా కర్ణాటకలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. 20 ఏళ్ల యువతి రీల్స్ చేస్తూ 13వ అంతస్తు నుంచి పడి ప్రాణాలు కోల్పోయింది.యువతి తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకునేందుకు బెంగళూరు లోని పరప్పన అగ్రహారా )లో నిర్మాణంలో ఉన్న ఓ భవంపైకి వెళ్లింది. పార్టీ మధ్యలో యువతి రీల్స్ కోసం టెర్రస్‌పైకి వెళ్లింది. అక్కడ వీడియో తీసుకుంటూ కాలుజారి 13వ అంతస్తు నుంచి కిందపడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటన అనంతరం ఆమె స్నేహితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలు బీహార్‌కు చెందిన యువతి అని, నగరంలోని ఓ షాపింగ్ మార్ట్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనను అసహజ మరణం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ముగిసిన అంబుబాచీ మేళా.. తెరుచుకున్న కామాఖ్యా ఆలయ ద్వారాలు




**గౌహతి-నవభూమి:** నీలాచల కొండపై ఉన్న కామాఖ్యా దేవి ఆలయ ద్వారాలను ఇవాళ తెరిచారు. అంబుబాచి మేళా సందర్భంగా నాలుగు రోజుల పాటు ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. అంబుబాచి మేళాను ప్రతి ఏడాది నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. కామాఖ్య అమ్మవారి రుతుస్రావం సందర్భంగా ఆ సమయంలో ఆలయాన్ని మూసివేస్తారు. ఆదివారం మూసిన ద్వారాలను ఇవాళ తెరిచారు. జూన్ 22వ తేదీ నుంచి మేళా సందర్భంగా అస్సాం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గత నాలుగు రోజుల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు కామాఖ్యా అమ్మవారిని దర్శించుకున్నారు. నిబృత్తి సందర్భంగా ఆలయ ద్వారాలను తెరిచినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ లో పోస్టు చేశారు. భారతదేశ సౌభాగ్యం కోసం అమ్మకు ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరినీ దీవించాలని, నాగరికతను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరుకున్నారు. అంబుబాచి మేళ సమయంలో ఆలయం వద్ద వీఐపీ లేదా వీవీఐపీ సేవలు ఉండవు. భక్తుల సందర్శన కోసం బ్రహ్మపుత్ర నదిలో ప్రత్యేక బోట్లను ఏర్పాటు చేశారు.

## ఆపరేషన్ సిందూర్ సహా పాక్‌కు కీలక రహస్యాలు చేరవేత.. నేవీ హెడ్‌క్వార్టర్స్ ఉద్యోగి అరెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలోని నేవీ హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్న విశాల్ యాదవ్ అనే ఉద్యోగి పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ పోలీసులకు చిక్కాడు. రాజస్థాన్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. విశాల్ యాదవ్ చాలా సంవత్సరాలుగా పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ కి సమాచారం చేరవేస్తున్నాడని తేలింది. అంతేకాకుండా భారత్ ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన సమాచారాన్ని కూడా అతడు దాయాదికి చేరవేసినట్టు నిర్ధారించారు. హర్యానాకు చెందిన విశాల్ యాదవ్ ఢిల్లీలోని నేవల్ కార్యాలయంలో క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. సోషల్ మీడియాలో అతడి అనుమానాస్పద కార్యకలాపాలను రాజస్థాన్ ఇంటెలిజెన్స్ పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు.
అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించగా, భారత నేవీకి సంబంధించిన చాలా ముఖ్యమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చెందిన ఒక మహిళకు చేరవేసినట్లు గుర్తించారు. డబ్బులు తీసుకొని ఆ సమాచారం ఆమెకు ఇచ్చినట్లు తేలింది. రాజస్థాన్ ఐజీ విష్ణుకాంత్ గుప్తా తెలిపిన వివరాల ప్రకారం.. విశాల్.. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ చెందిన ఒక మహిళతో సోషల్ మీడియాలో తరుచూ మాట్లాడుతూ ఉండేవాడు. ప్రియా శర్మ అనే పేరుతో పరిచయమైన ఆ పాకిస్థాన్ మహిళ, విశాల్‌కు డబ్బు ఆశ చూపి రహస్య సమాచారం తీసుకుంది. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై డబ్బులు పోగొట్టుకున్న విశాల్ యాదవ్.. ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ఇలా దేశ రహస్యాలను చేరవేస్తున్నాడని విష్ణుకాంత్ తెలిపారు. క్రిప్టో కరెన్సీ వ్యాలెట్‌లు, బ్యాంకు ఖాతాల ద్వారా అతడ డబ్బు తీసుకున్నట్లు గుర్తించామన్నారు.
విశాల్ యాదవ్‌ను అరెస్టు చేసి జైపూర్‌లో కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, రాజస్థాన్ పోలీసులు విచారిస్తున్నారు. ఈ గూఢచర్యంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందో, ఎలాంటి సమాచారం చేరవేశాడో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. 'సోషల్ మీడియాలో ఇలాంటి కార్యకలాపాలు అధికమవుతోన్న నేపథ్యంలో అనుమానాస్పద చర్యలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండి, వెంటనే సమాచారం అందజేయాలని సెక్యూరిటీ ఏజెన్సీలు విజ్ఞప్తి చేశాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పదంగా ఏదైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు గూఢచర్యం చేశారనే ఆరోపణలపై హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐఎస్ఐ ఏజెంట్‌తో ఆమెకు సంబంధాలున్నట్టు విచారణలో వెలుగులోకి వచ్చింది. అంతేకాదు, ఆమె పాకిస్థాన్‌లో పర్యటించి... అక్కడ ఉన్నతాధికారులతో సమావేశాల్లోనూ పాల్గొన్నట్టు కథనాలు వచ్చాయి. అలాగే, పహల్గామ్ ఉగ్రదాడికి ముందు ఆమె ఆ ప్రాంతంలో వీడియోలు చేయడం అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆమెతో పాటు మరికొందర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా పాకిస్థాన్‌కు సైనిక రహస్యాలను చేరవేసినట్టు అనుమానిస్తున్నారు.

## కొనసాగుతున్న ఆపరేషన్ సింధు.. ఇరాన్ నుంచి 3,426 మంది తరలింపు




**న్యూదిల్లీ-నవభూమి:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే.తాజాగా ఇరాన్‌లోని మషద్‌లో చిక్కుకున్న 272 మందిని భారత్ స్వదేశానికి తీసుకొచ్చింది. వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానం నిన్న రాత్రి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఈ విమానంలో ముగ్గురు నేపాలీ పౌరులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఈ ఆపరేషన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి తరలించిన వారి సంఖ్య 3,426కి చేరినట్లు వెల్లడించారు. ఇరాన్ నుంచి స్వదేశానికి చేర్చిన భారత ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది.

## ట్రంప్ విమర్శలతో హాట్ టాపిక్ అయిన భారత సంతతి జోహ్రాన్ మమ్దానీ




**న్యూయార్కు-నవభూమి :** అమెరికా రాజకీయాల్లో ప్రస్తుతం భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ పేరు హాట్ టాపిక్‌గా మారింది. న్యూయార్క్ మేయర్ రేసులో డెమోక్రాటిక్ పార్టీ ప్రైమరీలో అద్భుత విజయం సాధించిన మమ్దానీ, మేయర్ పదవికి అత్యంత చేరువలో ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ దాదాపు పూర్తవడంతో ఆయన మేయర్ కావటం ఇక లాంఛనమేనని భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో జోహ్రాన్ మమ్దానీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "100 శాతం కమ్యూనిస్ట్ పిచ్చివాడు" అంటూ ట్రంప్ మండిపడ్డారు. "డెమోక్రాట్లు హద్దులు దాటి పోయారు. మమ్దానీ మేయర్ అయ్యేందుకు సిద్ధమవుతున్నాడు. ఇది భయంకరమైన స్థితి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంతటితో ఆగకుండా ట్రంప్ మమ్దానీ గాత్రం దురదృష్టకరమని, ఆయన తెలివితక్కువ వ్యక్తి అని 'ప్లస్ 3' అనే పేరుతో కొందరు ప్రజాప్రతినిధులు మద్దతిస్తున్నారని ఎద్దేవా చేశారు. "మరోవైపు గొప్ప నాయకుడిగా చెప్పుకునే పాలస్తీనియన్ సెనేటర్ చక్ షూమర్ కూడా మమ్దానీకి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు" అని ట్రంప్ విమర్శించారు. ఇటీవలి కాలంలో ఒక అధ్యక్షుడు ఓ మేయర్ అభ్యర్థిపై ఇలా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశమైంది. జోహ్రాన్ మమ్దానీపై ట్రంప్ వ్యాఖ్యలు ఒక్కసారి కాకుండా చాలా తీవ్రంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మమ్దానీ స్పందించాల్సి ఉన్నా, ఆయన ఇప్పటివరకు ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించలేదు. అయితే ఆయన మేయర్‌గా బాధ్యతలు చేపడితే న్యూయార్క్ చరిత్రలో భారత సంతతికి చెందిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందనున్నారు. మొత్తానికి ట్రంప్ అసహనం స్పష్టంగా కనిపిస్తుండగా... మమ్దానీ విజయం మాత్రం కొత్త యుగానికి నాంది పలుకుతోందని అనేవారూ ఉన్నారు. అమెరికాలో వలసదారుల రాజకీయ చైతన్యం మరింత బలపడుతోందని విశ్లేషకుల అభిప్రాయం.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శుక్రవారం
27 । జూన్ । 2025



## బీజేపీలోకి నటి మీనా?



**చెన్నై-నవభూమి:** ప్రముఖ సినీ నటి మీనా బీజేపీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమె బీజేపీ పెద్దలతో మంతనాలు జరిపినట్లు సమాచారం. ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకున్న బీజేపీ.. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గణనీయ స్థానాలు సాధించాలని పట్టుదలగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా చిన్నా చితకా పార్టీలను ఎన్డీఏ కూటమిలోకి రప్పించడంతో పాటు ప్రజాదరణ వున్న వివిధ రంగాల ప్రముఖులను కూడా దరి చేర్చుకుంటోంది. మరీ ముఖ్యంగా తమిళనాట చరిష్మా వున్న సినీ ప్రముఖులను ఆకర్షిస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఖుష్బూ, నమిత, శరత్‌కుమార్ వంటి సినీ ప్రముఖులను చేర్చుకున్న బీజేపీ.. తాజాగా మీనాపై దృష్టి పెట్టింది. ఆ మేరకు ఆమె త్వరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. ఆమె పార్టీలో చేరగానే రాష్ట్ర స్థాయిలో క్రియాశీలక పదవి ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ యోచిస్తున్నారు. ఇప్పటికే ఆయన రాష్ట్రస్థాయి కీలక పదవుల్లో ఖుష్బూ, మీనాలను నియమించాలని పార్టీ అధిష్ఠానానికి సిఫారసు చేశారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

## చంచల్‌గూడ గోడలలో కలిసిన విభిన్న భావజాలాలు

ఎమర్జెన్సీ సమయంలో మీసా చట్టం కింద అరెస్టయి 21 నెలలు జైలులో గడిపిన వారిలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యు) వ్యవస్థాపకుడు వెంకటరమణి నాగరాజన్ ఒకరు. అప్పటి ఉద్యమ తీవ్రత, విద్యార్థి ఉద్యమాల ప్రభావం, భయంకరమైన నిర్బంధ రాజకీయం ౹ అన్నీ కలిసి ఒక తరం సాక్షిగా నిలిచాయి. ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదువుతున్న ఆయన, ఆర్ఎస్‌యు అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ కొద్ది రోజుల్లోనే జైలుపాలయ్యారు. విద్యార్థి ఉద్యమాల బలోపేతం కోసం ఏర్పాటైన సభల వల్లే అతనికి బలమైన శిక్ష ఎదురైంది. ఎమర్జెన్సీ ప్రకటించబడిన జూన్ 25 రాత్రే ఆయనను అరెస్టు చేశారు. అరెస్టు తరువాత నాగరాజన్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అక్కడ అరెస్టయిన పౌరహక్కుల నేతలు, విరసం కవులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, జమాతే ఇస్లామి, హేతువాదులు %-% ఇలా విభిన్న రాజకీయ సంఘాల వారందరూ ఒక్కచోట ఉన్నారు. రాజకీయంగా ఒకరికి ఒకరు విరుద్ధమైనవారైనా, జైలు గోడల మధ్య మాత్రం వారు మానవత్వాన్ని ప్రదర్శించారని నాగరాజన్ గుర్తు చేసుకుంటారు. వంటకాలు వేరు, ఆహార అలవాట్లు వేరు అయినా... వంట పాత్రలు పంచుకునే స్థాయికి చేరారు. రాజకీయ ఖైదీల హక్కుల కోసం లెఫ్ట్%-%రైట్ అనే భేదాలు పక్కనపెట్టి అందరూ కలసి నిరసనలు చేశారు. అదే కారణంగా వారికి బేసిక్ సౌకర్యాలు, హైజీన్ పదార్థాలు లభించాయి. ఆ జైలు అనుభవాల్లో భావోద్వేగాలు కూడా పంచుకున్నారు. భార్యాపిల్లల జ్ఞాపకంతో ఏడుస్తే, తమ అభిప్రాయాలకే పరిమితి లేకుండా పరస్పరం ఓదార్చుకునేవారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ దేశ్‌ముఖ్ యోగా శిక్షణ ఇస్తే, లెఫ్ట్ విద్యార్థులు కూడా పాల్గొనేవారు. ఇవే సంబంధాలు పరస్పర గౌరవానికి, పరస్పర మానవతా భావనకు నిదర్శనంగా నిలిచాయి. చంచల్‌గూడ జైలు పరిధిలో వాలీబాల్, బ్యాడ్మింటన్ మ్యాచ్‌లు, ఉత్సవాలలో పరస్పర ఆహ్వానాలు ఇవన్నీ నిర్బంధాన్ని మరిపించే మానవ అనుబంధాలుగా మిగిలిపోయాయి. నాగరాజన్‌కు ఆ జైలు కాలంలో ఎన్నో స్నేహితులు కలిశారు. ఆర్ఎస్ఎస్ నేతలే కాక, పరిటాల శ్రీరాములు, నాయిని నరసింహారెడ్డి వంటి వారితో ఆటలు ఆడే స్థాయికి చేరారు. వయస్సు తక్కువైనా, ఆయనలోని సామాజిక స్ఫూర్తిని చూసి పెద్దలంతా ప్రోత్సహించేవారు. తర్వాత కూడా వారు కలుసుకున్న సందర్భాలున్నాయి. జైల్లో ఉన్న కాలంలో మహాకవి శ్రీశ్రీ విరసం నేతలకు రాసిన లేఖ ఒక చర్చను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డును పొందడానికి అనుమతి కావాలని ఆయన రాసిన ఆ లేఖపై, విమర్శకులతో పాటు నాగరాజన్ కూడా స్పందించారు. చివరికి శ్రీశ్రీకి అనుకూలంగా ఒక సమాధానం వెళ్లిందని ఆయన గుర్తుచేస్తారు. నాగరాజన్‌కు విప్లవ రాజకీయాలపై ఆసక్తి జార్జిరెడ్డి ద్వారా కలిగింది. డిగ్రీ కాలేజీలో ఆయన లెక్చరర్‌గా ఉండగా మొదలైన ఆ బంధం, ఉస్మానియాలో బలమైన చర్చలకు దారితీసింది. మార్క్సిజం, లెనినిజం వంటి భావజాలాలు ఆయనకు అర్థమయ్యేలా నేర్పిన వాడు జార్జిరెడ్డే. ఆయన మరణం తర్వాత నాగరాజన్ మరింతగా విప్లవ రాజకీయాల్లో మమేకమయ్యారు. కొండపల్లి సీతారామయ్య నుంచి ప్రేరణ పొందుతూ, చెరుకూరి రాజ్‌కుమార్, కిషన్‌జీ, గణపతిలతో కలిసి ఉద్యమాలలో భాగమయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన అభిప్రాయం ఘాటుగా ఉంటుంది. “ఇప్పుడే అసలు ఎమర్జెన్సీ నడుస్తోంది. అది ప్రకటించకుండా సాగుతున్నా, తీవ్రతలో మాత్రం ఎన్నడూ లేనిది. భావప్రకటన స్వేచ్ఛ, హక్కుల పరిరక్షణ అన్నీ సంకుచితమయ్యాయి. ప్రజల మధ్య చీకటి మబ్బులు తొలిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి,” అంటారు ఆయన. చంచల్‌గూడ జైలు ఒక బ్యారక్‌లోని ఓ వింగ్‌లో విరసం, పౌరహక్కుల నేతలతో పాటు వామపక్ష భావజాలంతో సారూప్యత కలిగిన సోషలిస్టులు, హేతువాదులను ఉంచారు. జనసంఘ్, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, జమాతే ఇస్లామి, ఆనందమార్గంతో పాటు మిగతావారందరికి మరొక వింగ్ కేటాయించారు. అయితే, వంటశాల మాత్రం ఎవరిది వారికే. లెఫ్ట్ సంబంధిత మిత్రులందరికి ఒక కిచెన్ ఉండేది. ఆర్ఎస్ఎస్ వాళ్లది మరొకటి, వెజిటేరియన్స్ కావడంతో వీహెచ్‌పీ వారిది ఇంకొకటి... ఇలా ఎవరికివారుగా ఆహార పద్ధతులు, అభిరుచులు ఆధారంగా కలసి వంట చేసుకొనేవారు. అయితే, దోశ పెనం, చపాతీ కాల్చే తవ్వా వంటి కొన్ని వంట పాత్రలు ఒకరికొకరం ఇచ్చిపుచ్చుకొనేవాళ్లం. జైల్లో అడుగుపెట్టినప్పటికి మాకు కనీస సౌకర్యాలు లేవు. లెఫ్ట్ రైట్ తేడా లేకుండా రాజకీయ ఖైదీల హక్కులు అమలుపరచాలని నిరసనలు తెలిపారు.. ఫలితంగా మంచం, చద్దర్లు, టూత్‌పేస్ట్, బ్రష్... ఇలా ఒక్కొక్కటిగా సౌకర్యాలు సమకూరాయి. ఇప్పటి తరానికి ‘ఎమర్జెన్సీ’ ఒక చరిత్ర గ్రంథంలో దాగిన అధ్యాయం మాత్రమే అయి ఉండొచ్చు. కానీ, 1975లో ప్రకటించిన అత్యవసర స్థితి అనేది ఒక్క చట్టం ద్వారా హక్కులను కూల్చేయడమే కాదు, ఒక తరం యవతను నిశ్శబ్దమయేలా చేసిన దాడి. అలాంటి నిర్బంద కాలంలో విద్యార్థిగా, ఉద్యమకారుడిగా, విప్లవ భావజాలపు మార్గంలో తన జీవితం పెట్టిన వెంకటరమణి నాగరాజన్‌ను కూడా ఆ యంత్రం నలిపేసింది. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యు) వ్యవస్థాపక అధ్యక్షుడిగా తాను ఎన్నికవుతూ, రెండవ సంవత్సరం ఎమ్మెస్సీ చదువుతున్నప్పుడే తన రాజకీయ జీవితంలో శిక్షల బాట మొదలైంది. ఒక సభ ముగించుకుని నిద్రకే రాలేని అర్ధరాత్రి, పోలీసుల అరెస్ట్‌తో జీవిత దిశ మళ్లిపోయింది. అప్పటికి ఆయన వయసు కేవలం 22 సంవత్సరాలు. చంచల్‌గూడ జైలులో అడుగుపెట్టిన ఆ తొలిసారి అనుభవాన్ని తలుచుకుంటే, పోలీస్ కంట్రోల్ రూమ్‌లోనే న్యాయవాది పత్తిపాటి వెంకటేశ్వర్లును చూసిన ఆ క్షణం ఇప్పటికీ ఆయనకు గుర్తుంది. “నన్ను కూడా అరెస్టు చేశారు” అని ఆయన చెప్పిన తరువాత ఇద్దరూ నవ్వుకున్న తీరును ఓ వ్యంగ్యచిత్రంగా గుర్తుంచుకోవచ్చు. ఆ రాత్రి మాత్రమే కాదు, ఆ తరువాతి 21 నెలల కాలం – దేశంలోని విభిన్న భావజాలాలను నలుగురి జైలులో కలిపేసిన అరుదైన అధ్యాయం. చంచల్‌గూడ జైలు ఒకవైపు వామపక్ష నేత లతో, మరోవైపు ఆర్ఎస్ఎస్, జమాతే ఇస్లామి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. భావజాల విభేదాలున్నా, వ్యర్థమైన ఘర్షణలకంటే ఎక్కువగా మానవత్వమే అక్కడ ఓ ఆధారంగా నిలిచింది. వంటకాలు వేరు కావచ్చు, వంట పాత్రలు మాత్రం పంచుకోవడం కనిపించింది. వామపక్ష ఖైదీల వంటశాల వేరుగా ఉండగా, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ కార్యకర్తలకు వేరే వంట గది ఉండేది. అయినా ఒకరికొకరు దోశ పెనం, తవ్వా, గిన్నెలు ఇచ్చుకోవడం, వాడుకోవడం ఒక నిబంధనలా ఉండేది. ఇలాంటి రోజుల్లోనే రాజకీయ ఖైదీల హక్కులపై మంతనాలు మొదలయ్యాయి. కనీస సౌకర్యాల గురించి, మంచం, చద్దర్లు, టూత్‌పేస్ట్, బ్రష్ వంటి అవసరాల కోసం సాగిన సహచర పోరాటం అది లెఫ్ట్‌రైట్‌కు అతీతంగా, ఖచ్చితంగా మానవ హక్కుల గొంతుక.

### గణాంక శాస్త్ర పితామహుడు

# మహానుభావుడు ’మహలనోబిస్’



ప్రస్తుత వేగవంతమైన యుగంలో మెరుగైన గణాంకాలు మెరుగైన జీవితాలను అందించడానికి అవసరం. గణాంకాలు అవసరం లేని రంగం ఏదైనా ఉందంటే అది శాస్త్రమే కాదని చెప్పొచ్చు.

ఒక రంగానికి సంబంధించిన ప్రస్తుత గణాంకాల సమాచార విశ్లేషణ ఆధారంగా భవిష్యత్తులో ఆ రంగంలో అవసరమైన అనేక పోకడలను ఉహిస్తాం. ఉదాహరణకు ఈ రోజున ఉన్న జనాభా సంఖ్యను బట్టి రాబోయే పదేళ్లలో అనేక విషయాలలో జనాభా తీరును అంచనా వేయగలుగుతున్నాం. దేశాల బడ్జెట్ తయారీకైనా, సంక్షేమరంగంలోనైనా, సేవారంగంలోనైనా ఇలా ఏ రంగంలోనైనా గణాంకాలు అవసరం. గణాంకాలు జాతీయ, అంతర్జాతీయంగా ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, వ్యాపార, శాస్త్రీయ, వాతావరణ, స్టాక్ మార్కెట్, బ్యాంకింగ్, భీమా, బడ్జెట్, పర్యావరణం, ఆరోగ్యం, అంతరిక్షం లాంటి అనేక రంగాలలో పరిశోధనలను నిర్వహించడానికి, ఫలితాలను మూల్యాంకనం చేయడానికి, విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడానికి, సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి, పరిశోధించ డానికి, అధ్యయనం చేయడానికి ఉపయోగపడతాయి. ఇక పాలనలో గణాంకాలుచాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ విధానాలను ఎంచుకోవడానికి, పనులు ప్లాన్ చేసుకోవడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇవి ప్రాధాన్యతనిస్తాయి. ఈ సమాచారం వల్లే ప్రభుత్వ కార్యక్రమాలు పారదర్శకంగా జరుగుతాయి. వనరులను సమర్థవంతంగా వాడుకోగలం, సామాజిక-ఆర్థిక



పథకాలను ప్రభావవంతంగా రూపొందించగలం. నిరుద్యోగం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ వృద్ధిని అంచనా వేయడానికి ఇవి అవసరం. దేశాభివృద్ధిని పర్యవేక్షించడానికి, అసమానతలను తగ్గించడానికి, జనాభా లెక్కలు, జాతీయ సర్వేలు, జీడీపీ అంచనాల వంటి అన్ని సర్వేలలోనూ గణాంకాలు ఒక సాధనంగా ఉపయోగపడతాయి. ఇలా అన్ని రంగాలలో గణాంకాలు లేనిదే అభివృద్ధిని ఊహించలేము అన్నది అతిశయోక్తి కాదు. ఇటువంటి గణాంకాల ప్రాముఖ్యతను, అవసరాన్ని తెలియజేయడానికి మన దేశంలోని గొప్ప గణాంకవేత్తలలో ప్రముఖులు, భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థల పితామహుడు, గణాంకాలు, ఆర్థిక ప్రణాళిక రంగాల్లో విశేష కృషి చేసిన ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసింది. జన్మదినాన్ని పురస్కరించుకుని 2007 నుంచి ప్రతి సంవత్సరం “జాతీయ గణాంకాల దినోత్సవం”గా మన భారత ప్రభుత్వం జరుపుతోంది.

**ఆయన జన్మదినమే ఎందుకు ?**

స్వాతంత్ర్యం వచ్చే నాటికి మనదేశ పరిస్థితి నల్లేరుపై నడకలాలేదు. మనదేశ వనరులను కొల్లగొట్టి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బకొట్టారు అప్పటి వలస పాలకులు. దేశంలో పరిశ్రమలు లేని కారణంగా నిరుద్యోగం తాండవించింది. దీనికి విరుగుడుగా నాటి ప్రధానమంత్రి నెహ్రూ గారి ఆలోచనల నుండి పురుడు పోసుకొన్న పంచవర్ష ప్రణాళికల్లో భాగంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికీకరణకు పెద్దపీట వేశారు. దాని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనుభావుడే మహలనోబిస్. పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఈయన భారతీయ గణాంక సంస్థ స్థాపకుడు. భారతీయ గణాంక శాస్త్ర పితామహుడు. భారత మొదటి ప్రణాళికా సంఘంలో సభ్యుడు కూడా. మహలనోబిస్ అప్పటి బెంగాల్ ప్రెసిడెన్సీ బిక్రంపూర్లో జన్మించారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్తలు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ చంద్రరాయ్ వంటి వారు ఇతనికి గురువులు. 1912లో భౌతిశాస్త్రంలో పట్టా పొంది, లండన్ కేంబ్రిడ్జ్ కింగ్స్ కళాశాలలో ఉన్నతవిద్యను అభ్యసించారు. అక్కడే ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ ని కలుసుకున్నారు. అక్కడ నుండి మనదేశానికి తిరిగి వచ్చి 1932లో భారతీయ గణాంక సంస్థను (ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్)ని స్థాపించారు. 1950లో విధాన ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక డేటాను సేకరించడానికి ఆయన నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్)ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాదిలోనే మొదటి డిజిటల్ కంప్యూటర్ తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. దీన్ని బట్టి చూస్తే ఆయన గణాంక రంగంలో ఎంత ముందు చూపు ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. గణాంక రంగంలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. అందుకే ఆయనను భారతీయ గణాంక పితామహుడని పిలుస్తారు. భారతీయ గణాంకసంస్థకు కార్యదర్శిగా, భారత ప్రభుత్వ కేబినేటుకి గణాంకసలహాదారుడు గాను పనిచేశారు. ఆయన ఆవిష్కరించిన “మహాలనోబిస్ డిస్టెన్స్” పద్ధతి అనేది గణాంక డేటా విశ్లేషణలో అత్యంత ప్రజాదరణ పొందిన కొలమానాలలో ఒకటి. గణాంక విశ్లేషణలో నమూనా పద్ధతుల ప్రాముఖ్యతను సూచించే పైలట్ సర్వేలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించారు. భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసింది.

**సవాళ్లు:**

మనదేశంలో గణాంకశాస్త్ర రంగంలో పరిశోధన అభివృద్ధి సంస్థలు తక్కువగా ఉన్నాయి. జాతీయ గణాంక విద్యా సంస్థలు ఎక్కువగా లేవు. ఈ శాస్త్రాన్ని అభ్యసించిన వారికి మనదేశంలో ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. ఈ కారణం చేతఎక్కువ మంది విద్యార్థులు ఎక్కువమంది ఈ కోర్సులలో ప్రవేశం పొందడం లేదు. ప్రభుత్వం మరిన్ని జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పవలసిన అవసరం ఉంది. బడ్జెట్లో ఈ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

**(జూన్ 29 జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం సందర్భంగా..)**

**జనక మోహన రావు దుంగ**
**యం.యస్సీ (గణితం), బి.ఎడ్**
**ఫోన్: 8247045230**

# విపక్షాలకు ఉప శమనం

సర్వసాధారణంగా అధికారంలో ఉన్న పార్టీయే ఉపఎన్నికల్లో విజయం సాధిస్తూంటుంది కనుక పోలింగ్ సరళిమీద కానీ, ఫలితాలమీద కానీ ఎవరికీ అంత పట్టింపు ఉండదు. అయితే, నాలుగు రాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీస్థానాల్లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల మీద చర్చ...

సర్వసాధారణంగా అధికారంలో ఉన్న పార్టీయే ఉపఎన్నికల్లో విజయం సాధిస్తూంటుంది కనుక పోలింగ్ సరళిమీద కానీ, ఫలితాలమీద కానీ ఎవరికీ అంత పట్టింపు ఉండదు. అయితే, నాలుగు రాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీస్థానాల్లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల మీద చర్చ జరుగుతూండటానికి కొన్ని ప్రత్యేక కారణాలున్నాయి. ఈ నెల 19న జరిగిన ఈ ఉపఎన్నికల్లో గుజరాత్‌లోని కడిస్థానాన్ని మాత్రమే అధికారపక్షమైన బీజేపీ నిలబెట్టుకుంటే, ఈ రాష్ట్రంలోని విసావదర్, పంజాబ్‌లోని పశ్చిమ లూథియానా స్థానాలను ఆమ్‌ఆద్మీపార్టీ గెలుచుకుంది. కేరళ నిలంబూర్ స్థానాన్ని అధికార ఎల్‌డిఎఫ్ నుంచి కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సాధించుకుంది. పశ్చిమబెంగాల్‌లో కాళీగంజ్‌ను తృణమూల్ యాభైవేల పైచిలుకు ఓట్లతో నిలబెట్టుకుంది. ఈ ఏడాది చివర్లో బిహార్‌లోనూ, వచ్చే ఏడాది మొదట్లో పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ ఎన్నికలున్న నేపథ్యంలో, ఈ ఉప ఎన్నికల ఫలితాలు విపక్షపార్టీలకు ఏ మాత్రం ఉత్సాహాన్నిచ్చాయన్నది ముఖ్యం. ఢిల్లీలో ఘోరంగా ఓడిన తరువాత, ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ ఉపఎన్నికల్లో రెండుస్థానాలు దక్కడం విశేషం. గుజరాత్‌లో కడి నిలబెట్టుకున్నప్పటికీ, విసావదర్‌లో ఓడిపోవడం ఎంతకాదనుకున్నా బీజేపీకి అవమానకరమైన విషయమే. మోదీ రాష్ట్రంలో సాధించిన ఈ విజయం ఆప్ నైతికస్థైర్యాన్ని పెంచింది. తన బలమైన ఉనికికి ఇది ప్రబలనిదర్శనమని ఆప్ చెప్పుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో 17స్థానాలు నెగ్గిన కాంగ్రెస్‌నుంచి అనంతరం ఐదుగురు బీజేపీకి తరలిపోతే, ఐదుగురు నెగ్గిన ఆప్‌నుంచి ఒక్కరు మాత్రమే జంప్ చేశారు. ఇప్పుడు ఆ స్థానాన్ని సైతం ఆప్ తిరిగి సాధించడం విశేషం. పాటిదార్ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన గోపాల్ ఇటాలియా ఆప్ కు ఈ విజయాన్ని అందించారు.



గుజరాత్‌లో బీజేపీ కంచుకోటలను బద్దలుకొట్టలేకపోయినా, కాంగ్రెస్ సంప్రదాయ ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకుంటూ బలమైన విపక్షంగా అవతరిస్తానని నమ్ముతున్న ఆప్‌కు ఈ విజయం మహదానందకరంగా ఉంది. అధికారంలో ఉన్నది తామే అయినా, పంజాబ్‌లోని లూథియానా (పశ్చిమ) విజయం కూడా కేజ్రీవాల్ పార్టీకీ, అప్రదిష్టపాలైన మాన్ ప్రభుత్వానికీ పెద్ద ఉపశమనం. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సునీల్ జాఖడ్‌ను రాష్ట్రశాఖ శాఖ అధ్యక్షుడిగా తెచ్చిన బీజేపీ ఈ స్థానం కోసం బలంగా పోరాడినా ఫలితంలేకపోయింది. దాని మాజీ మిత్రపక్షం శిరోమణి అకాలీదళ్ నాలుగోస్థానంలో నిలవడం మరో ఆశ్చర్యం. గుజరాత్‌లో గట్టి దెబ్బతిన్న కాంగ్రెస్‌కు కేరళ నిలంబూర్‌లో ఉపశమనం దక్కింది. యూడీఎఫ్ పని అయిపోయిందన్న ప్రచారానికి ఈ ఫలితం అడ్డుకట్టవేసింది. బలమైన స్థానికనాయకత్వం లేక, అంతర్గతపోరుతో తీసుకుంటున్న కాంగ్రెస్‌కు ఈ విజయం ఉత్సాహాన్నిస్తే, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు పోతున్న తరుణంలో ఎల్‌డీఎఫ్‌కు ఇది ఎదురుదెబ్బ. తనపాలనకు మంచిమార్కులు పడుతున్నాయని, ప్రజల్లో వ్యతిరేకత లేదంటున్న పినరయ్ విజయన్‌కు ముందస్తు పరీక్ష. ఐదుస్థానాల్లోనూ ఒక్కటి మాత్రమే గెలుచుకున్న బీజేపీ ఈ ఫలితాలను ఇప్పట్లో మరిచిపోలేదు. గుజరాత్‌లో, అదీ కంచుకోట కడిలో గెలవడం వినా, విసావదర్‌లో 18వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం, మిగతాచోట్ల పనితీరు మరీ పేలవంగా ఉండటం గమనార్హం. పశ్చిమ లూధియానాలో మూడోస్థానంలో అదీ సుదూరంగా మిగిలిపోవడం కంటే, పశ్చిమబెంగాల్ కాళీగంజ్‌లో యాభైవేల ఓట్ల తేడాతో తృణమూల్ చేతిలో ఓడిపోవడం పెద్ద అవమానం. ఎన్నికల ఫలితాల తరువాత తృణమూల్ విజయోత్సవ ర్యాలీ హింసాయుతంగా మారడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఎంత ఉద్రిక్తంగా ఉండబోతున్నాయనడానికి సంకేతం. ఐదేళ్ళక్రితం 77స్థానాలతో ప్రధానప్రతిపక్షంగా అవతరించిన బీజేపీ ఈ మారు అధికారంలోకి రావడం ఖాయమని నమ్ముతోంది. ‘ఆట మళ్ళీ మొదలవుతోంది’ అన్న నినాదంతో ప్రతీ అంశంమీదా బలమైన బీజేపీ వ్యతిరేక పోరాటంతో ఎన్నికలకు ఏడాది ముందునుంచే ప్రచారాన్ని ప్రారంభించిన మమతకు ఈ ఫలితం పెద్ద ఉపశమనం. స్థానిక అంశాలే ఉపఎన్నికల ఫలితాలను అధికంగా ప్రభావితం చేస్తాయన్నది నిజమే అయినప్పటికీ, ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకొని, మిగతా నాలుగింటినీ ఇండియాబ్లాక్‌కు ఇచ్చినందుకు బీజేపీకి కొంతకాలం కలతనిద్ర తప్పదు.

ఈసారి ‘పరోపకార్’లో ఇండియా ఫైన్ ఆర్ట్స్ గ్యాలరీకి చెందిన చిత్రాలు, తోట వైకుంఠం, లక్ష్మణ్ ఏలే, బదరీనాథ్, శక్తి వర్మ, లక్ష్మాగౌడ్, సచిన్ జల్దారే, రమేష్ గురజాల, లాలూ ప్రసాద్ షా తదితరుల పెయింటింగ్స్‌ను ప్రదర్శించారు.

పాటిదార్ ఉద్యమం వంటి సామాజిక ఉద్యమాల నేపథ్యంతో ఆప్ గుజరాత్‌లో పెనవేస్తోంది. గోపాల్ ఇటాలియాని ముందుంచి బలమైన ప్రజా ఆదరణ పొందడం, విసావదర్‌లో విజయం సాధించడం ఆ పార్టీకి పెద్ద మోరల్ బూస్ట్. కడిలో గెలిచినప్పటికీ, విసావదర్‌ను కోల్పోవడం బీజేపీకి నిద్రలేపే బెల్లే. ఇది కేవలం ఓటు శాతం కోల్పోవడమే కాదు, అక్కడి సామాజిక వర్గాల మద్దతును కోల్పోయిన సంకేతం.

**పంజాబ్: ఆప్‌కు నష్టాల్లో స్వల్ప ఊరట**

పంజాబ్‌లోని లూధియానా (పశ్చిమ) ఉపఎన్నికలో ఆప్ విజయం, మాన్ ప్రభుత్వం దెబ్బతిన్న ప్రతిష్టను కొంతమేరకు పునరుద్ధరించినట్లే. కాంగ్రెస్ నుంచి బీజేపీకి వెళ్లిన జాఖత్‌ను నిలబెట్టలేకపోవడం బీజేపీకి మళ్లీ సంకేతం ఇచ్చింది – రాష్ట్ర రాజకీయాల్లో వారి పునర్నిర్మాణం ఇంకా భద్రమైన దశలోకి రాలేదని.

**కేరళ: కాంగ్రెస్‌కు విశ్వాసం, ఎల్‌డిఎఫ్‌కు హెచ్చరిక**

నిలంబూర్‌లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ విజయం, ఎల్‌డిఎఫ్ పాలనలో ప్రజలలో ఉన్న అసంతృప్తికి పరిమిత మాదిరి. పినరయ్ విజయన్ ప్రభుత్వానికి ఇది తొలిసారి ఎదురొచ్చిన ‘రెడ్ లైట్’. అంతర్గత పోరులు, పాలనా పరిపక్వత కొరతలు ఉన్న కాంగ్రెస్‌కు ఇది కొంత ఊరటగా మారినప్పటికీ, దీన్ని భవిష్యత్తులో మలుపుగా మలచుకోవాలంటే తగిన ప్రణాళిక అవసరం.

**పశ్చిమ బెంగాల్: మమతకు మళ్లీ హవా**

కాళీగంజ్‌లో తృణమూల్ ఘన విజయం, మమత బెనర్జీకి రాజ్యాధికారంలో ఉన్నప్పటికీ ప్రజల్లో ఇంకా విశ్వాసం ఉందని సూచిస్తోంది. బీజేపీ ఇక్కడ పూర్తిగా విఫలమవడం, ఒకింత రాజకీయ ఆందోళనకే దారి తీస్తోంది. ఐదేళ్ల క్రితం 77 స్థానాలతో శక్తివంతమైన ప్రతిపక్షంగా అవతరించిన బీజేపీ, మళ్లీ అలాంటి జోరు అందుకోవాలంటే పునర్వ్యాఖ్యానం తప్పదు.

**బీజేపీకి చిన్నగెలుపు పెద్ద నష్టమా?**


ఈసారి బీజేపీ గెలిచిన ఏకైక స్థానం కడి కంచుకోట అని భావించే గుజరాత్‌లోనే. కానీ అదే రాష్ట్రంలో విసావదర్‌ను కోల్పోవడం, ఇతర రాష్ట్రాల్లో పూర్తిగా నిష్క్రియగా కనిపించడం, పార్టీకి ఆత్మవిమర్శ అవసరమని సూచిస్తోంది. భవిష్యత్తులో అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుంటే, రాష్ట్రవారిగా వేరువేరు వ్యూహాలు అవలంబించకపోతే నష్టాలు తప్పవు.

**ఓటరు అభిప్రాయ మార్పుకు సంకేతమా?**

ఈ ఉపఎన్నికల ఫలితాలను కేవలం స్థానిక అంశాలకు పరిమితం చేయలేం. కొంతమేర రాజకీయ ధోరణి మారుతున్న సంకేతాలు ఇవి. అధికారపక్షాల పట్ల ఒక పరిమిత నిరాశ, విపక్షాల పట్ల కొంత మేర నూతన ఆశలు – ఈ రెండూ ఈ ఎన్నికలలో స్పష్టంగా కనిపించాయి. ఇది పార్లమెంటరీ ఎన్నికల దిశగా ముందుగానే ప్రజా అభిప్రాయాల మార్పును సూచించవచ్చు.



## నిధి చాలా సుఖమా!



‘ధన దారాదులు వృద్ధి చెందితే దుఃఖించాలి కాని, సంతృప్తి చెందరాదు. మోహమాయ పెరిగితే ప్రపంచంలో ఎవనికి శాంతి కలుగుతుంది?’ అని పై ఉపనిషత్ వాక్య భావం. ధనదారాదులంటే డబ్బు, భార్యా పిల్లలు మొదలైనవి. ఇవి పెరిగే కొద్దీ సమస్యలే తప్ప మనశ్శాంతి లభించదు కదా! ధనం పట్ల ఏ రకమైన యావ లేని మహానుభావుని జీవిత వృత్తాంతం ఒకటి ఈ సందర్భంగా తెలుసుకుందాం. తంజావూరు దగ్గర ‘తిరువయ్యూరు’ గ్రామంలో ఒక భిక్షుకుడు చిరుతలు వాయిస్తూ పాడుతున్నాడు. చేతిలో తంబురా.. వీపున పాత్ర ఉన్నవి. గృహస్తులు భిక్ష వేస్తున్నారు. ఈ లోపల ఆ పాత్రలో ఒక బ్రాహ్మణుడు బియ్యం వేశాడు. భిక్షుకుడు వెంటనే వణికిపోయాడు. ఎందుకంటే బియ్యంతోపాటు అందులో బంగారు నాణేలు ఉన్నాయి. అది చూసి వెంటనే బియ్యాన్ని నడివీధిలో పారబోశాడు. నాణేలతో బియ్యం మైలపడ్డా యనుకున్నాడేమో! అని బ్రాహ్మణుడు ఆశ్చర్యపోయాడు. ఆ భిక్షుక గాయకునికి బంగారం అంటే వైరాగ్యం. తంజావూరు పాలకుడు శరభోజి మహారాజు అతనికి ఎలాగైనా ధనం సమర్పించాలని వ్యర్థ ప్రయత్నాలు చాలా చేశాడు. చివరకు బియ్యంలో నాణేలు నింపి భిక్ష వెయ్యమని బ్రాహ్మణుడిని నియోగించాడు. అదీ ఇలా విఫలం అయింది. అంతటి ‘వైరాగ్యం’ కలిగిన గాయకుడు సామాన్యుడా! శ్రీరామచంద్రుని కల్యాణ గుణాలను కీర్తిస్తూ కృతులను విరచించిన భారతీయ వాగ్గేయకారులలో మొట్టమొదటివాడు, త్యాగరాజు. ‘నిధి చాలా సుఖమా! రాముని/ సన్నిధి సేవ సుఖమా! నిజముగ పల్కు మనసా..’ మొదలైన కీర్తనలు ఆయన వైరాగ్యాన్ని, రామభక్తిని వేనోళ్ల నిరూపిస్తాయి. రాజులెంత గొప్పవాళ్లు అయినా వారిని స్తుతించరాదని ఈ కీర్తనలోనే.. ‘మమతా బంధనయుత నరస్తుతి సుఖమా..’ అని బాహాటంగా చెప్పాడు. తన సంగీతాన్నంతా సర్వేశ్వరుడైన శ్రీరామచంద్రునికి సమర్పించుకున్న మహాభక్తుడుగా, ‘నాదబ్రహ్మ’గా పేరు గాంచిన సంగీత చక్రవర్తి త్యాగరాజు.

# అసెంబ్లీ ఎన్నికల్లో నా అనుచరులకే టికెట్లు..



**చెన్నై-నవభూమి:** వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్దాలుగా తన వెంటే ఉన్నవారికి మాత్రమే పార్టీ టిక్కెట్ ఇస్తానని పీఎంకే వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్‌ప్రకటించారు. గత ఆరు నెలలుగా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్బుమణి, వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. పార్టీపై పట్టు సాధించేందుకు ఇద్దరూ పావులు కదుపుతూనే ఉన్నారు. అన్బుమణి వంద మంది జిల్లా కార్యదర్శులతో కలిసి పోటీ సమావేశాలు జరుపుతున్నారు. అదే సమయంలో ఆయన తండ్రి, పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్ కూడా తైలాపురం గార్డెన్‌లో తన మద్దతుదారులతో తరచూ సమావేశమవుతున్నారు.అన్బుమణి వెంట ఉన్న జిల్లా కార్యదర్శులను వరుసగా తొలగిస్తూ కొత్తగా జిల్లా శాఖలకు నాయకులను నియమిస్తున్నారు. ఆ మేరకు 61 జిల్లాలకు కొత్త అధ్యక్షులు, 78 మంది జిల్లా కార్యదర్శులను నియమించారు. ఈ నేపథ్యంలో దిండివనం తైలాపురం గార్డెన్‌లో కొత్త జిల్లా నేతలు, జిల్లా కార్యదర్శుల సమావేశం బుధవారం ఉదయం నిర్వహించారు. ఆ సమావేశంలో పార్టీకి కొత్తగా నియమితులైన ప్రధాన కార్యదర్శి మురళి శంకర్, సామాజిక న్యాయవిభాగం నేత గోపు, కోశాధికారి సయ్యద్ మన్సూర్ హుసేన్‌ను జిల్లా నేతలు, కార్యదర్శులకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా రాందాస్ మీడియాతో మాట్లాడుతూ... వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను వెన్నంటి ఉన్నవారికే పోటీ చేసే అవకాశం కల్పిస్తానని చెప్పారు.

## మూత్రంతో కళ్లు కడగడమా.. ఇదేం పోయేం కాలం తల్లి..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆరోగ్య ప్రయోజనాల కోసం మూత్రాన్ని ఉపయోగించడంపై ఒక ముంబై మహిళ చేసిన వీడియో ఆన్‌లైన్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎర్రబడిన కళ్లకు, వాపుకు మూత్రంతో కడగడం వల్ల ఉపశమనం లభిస్తుందని ఆమె చేసిన వాదనలు వైద్య నిపుణుల నుండి తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి. సోషల్ మీడియాలో నిరాధారమైన ఆరోగ్య వాదనలు ఎంత ప్రమాదకరమో ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. పుణెకు చెందిన "మెడిసిన్-ఫ్రీ కోచ్"గా తనను తాను పరిచయం చేసుకున్న నూపుర్ పిట్టీ అనే మహిళ ఉదయం మొదటి మూత్రాన్ని కళ్లకు శుభ్రం చేసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తన వీడియోలో పేర్కొంది. ఈ వివాదాస్పద వీడియో ఒక్క రోజులోనే 1.5 లక్షలకు పైగా వ్యూస్ సాధించి, ఆగ్రహం రెండింతలై రేకెత్తించింది. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ తన మూత్రాన్ని సేవించడం ద్వారా దీర్ఘాయుష్కుడిగా జీవించారనే ఒకప్పటి ప్రచారం కూడా ఈ సందర్భంలో మళ్లీ తెరపైకి వచ్చింది. – వైద్య నిపుణుల తీవ్ర ఖండన వైద్య నిపుణులు నూపుర్ పిట్టీ వాదనలను తీవ్రంగా ఖండించారు, ఇటువంటి పద్ధతుల వల్ల కలిగే ప్రమాదాలను నొక్కి చెప్పారు. "ది లివర్‌డాక్"గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ సైరియాక్ అబ్బీ ఫిలిప్స్ ఈ వీడియోపై స్పందిస్తూ "దయచేసి మీ కళ్లలో మూత్రాన్ని వేయకండి. అది స్టెరైల్ కాదు, ప్రమాదకరం" అని తీవ్రంగా హెచ్చరించారు. ఇటువంటి ధోరణులను ఆయన 'భయానకమైనవి'గా అభివర్ణించారు. నూపుర్ పిట్టీకి 'మెడికల్ హెల్ప్' అవసరమవుతుందని కూడా సూచించారు. – ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత సోషల్ మీడియాలో ఈ వీడియోపై ప్రజల నుండి భారీ ప్రతిస్పందనలు వచ్చాయి. కొందరు ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని చెప్పినప్పటికీ, ఎక్కువ మంది మాత్రం దీని 'వికారమైన చర్య', 'అసహ్యంగా ఉంది' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మూత్రంలో యూరిక్ యాసిడ్, బ్యాక్టీరియా ఉంటాయి. అటువంటి వాటిని కన్నుల్లోకి ఎందుకు వేయాలి?" అంటూ ప్రశ్నించారు. – ప్రత్యామ్నాయ చికిత్సలు వర్సెస్ శాస్త్రీయ ఆధారాలు ఈ ఘటన 'ఆల్టర్నేటివ్ థెరపీల' పేరుతో ప్రజలు ఎంత దూరం వెళ్తున్నారు అనే అంశంపై పెద్ద చర్చకు దారితీసింది. ఆరోగ్య ప్రయోజనాల పేరిట చేయబడుతున్న పనులు నిజంగా శాస్త్రీయంగా గానీ, సురక్షితంగా గానీ ఉన్నాయా అనే ప్రాథమిక ప్రశ్నలను ఇది లేవనెత్తింది. కళ్ల వంటి సున్నితమైన అవయవాల విషయంలో, ఇంట్లో చిట్కాల కంటే వైద్య నిపుణుల సలహాలే అత్యవసరం. సోషల్ మీడియాలో ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని చూసినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, విమర్శనాత్మకంగా ఆలోచించాలని, ఎల్లప్పుడూ నిపుణులైన వైద్యుల మార్గదర్శకత్వాన్ని పాటించాలని ఈ సంఘటన ఒక స్పష్టమైన హెచ్చరిక. మన ఆరోగ్యం విషయంలో శాస్త్రీయ ఆధారాలు లేని పద్ధతులకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం.

## వారిని ప్రభుత్వమే ఆదుకోవాలి..



**చెన్నై-నవభూమి:** చందనపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ వేటలో టాస్క్‌ఫోర్స్‌కు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తూ చివరకు వీరప్పన్ అమర్చిన మందుపాతరకు బలైన 15 మంది కుటుంబాలు దయనీయ స్థితిలో ఉన్నాయి. భర్తలను కోల్పోయిన మహిళలంతా కటిక దారిద్ర్యం అనుభవిస్తున్నారు. 1993 ఏప్రిల్ 9న వీరప్పన్‌ను పట్టుకునేందుకు టాస్క్‌ఫోర్స్ సభ్యులతోపాటు ఎస్పీ గోపాలకృష్ణన్, మేట్టూరు సమీపం పాలారు అటవీ ప్రాంతానికి వెళ్ళారు.అదే సమయంలో తమకు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తున్న మేట్టూరు గ్రామాలకు చెందిన 16మందిని,తన సహాయకుడు మేట్టూరు క్లిమెన్స్ తదితరులను వెంటబెట్టుకుని వెళ్ళారు. అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉండటంతో వీరప్పన్‌ను నిర్బంధించడం ఖాయమనే భావనతో వ్యాన్‌లో వెళ్తుండగా పాలారు సమీపం సురక్కాయ మడువు ప్రాంతంలో వీరప్పన్ పాతిపెట్టిన మందుపాతర పేలడంతో ఆ వ్యాన్ తునాతునకలైంది.ఆ పేలుడులో పోలీసు లు, అటవీశాఖకు చెందిన ఏడుగు రు, గ్రామస్థులు 15మంది దుర్మర ణం చెందారు.ఆ వ్యాన్‌లోనే ప్రయాణించిన ఎస్పీ గోపాలకృష్ణన్,ఆయన సహాయకుడు క్లిమెన్స్,గోవిందప్పాడి గ్రామానికి చెందిన ఇన్‌ఫార్మర్ ఇరుసార్ మాత్రమే తీవ్ర గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.టాస్క్‌ఫోర్స్ బెదిరింపులు...మందుపాతర పేలుడులో వంటి నిండా గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డ ఇరుసార్ (76) మాట్లాడుతూ టాస్క్‌ఫోర్స్ అధికారుల బెదిరింపులకు భయపడి ఎప్పుడు పిలిచినా వ్యాన్‌లో వీరప్పన్ కోసం దట్టమైన అటవీ ప్రాంతాలకు వెళ్తుండేవారమని తెలిపారు. 1993లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనను పట్టుకునేందుకు వస్తున్నారని పసిగట్టిన వీరప్పన్ దారిలో మందుపాతరను అమర్చాడని,ఆ సందర్భంగా జరిగిన పేలుడులో వంటి నిండా గాయాలతో బయటపడ్డానని, ప్రభుత్వం నష్టపరిహారంగా ఇచ్చిన రూ.25వేలు చికిత్సకు కూడా చాలలేదని తెలిపారు.ప్రస్తుతం వృద్ధా ప్య సమస్యలతో బాధపడుతూ మేకలను మేపుతూ కాలయాపన చేస్తున్నానని వాపోయాడు. ఇక టాస్క్‌ఫోర్స్ ఎస్పీ గోపాలకృష్ణన్ దగ్గర సహాయకుడిగా పనిచేసిన క్లిమెన్స్ మాట్లాడుతూ మందుపాతర పేలుడులో తీవ్రంగా గాయపడిన తనకు ప్రభుత్వం రూ.25వేలు నష్టపరిహారంగా ఇచ్చిందని,గాయాలు మానటానికి అది ఏ మాత్రం సరిపోలేదని తెలిపాడు.ప్రస్తుతం 75 యేళ్ళ వయస్సులో కూలీ పనులకు వెళ్ళి కడుపు నింపుకోవాల్సిన దుస్థితిలో ఉన్నానని, కనీసం తన కుమార్తెకు ప్రభుత్వం ఏదైనా ఉద్యోగం కల్పిస్తే తన కుటుంబం దారిద్ర్యం నుండి బయటపడగలదన్నారు. మూడు దశాబ్దాలుగా వీరప్పన్ మందుపాతరకు బలైన 15 మంది కుటుంబీకులు, ఆ పేలుడులో బతికి బయటపడ్డ వారిద్దరిని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆదుకోవాల్సిన అవసరం ఉందని మేట్టూరు గ్రామస్థులు కోరుతున్నారు. దుస్థితిలో మృతుల కుటుంబాలు...టాస్క్‌ఫోర్క్ దళానికి దారి చూపేందుకు వెళ్లి వీరప్పన్ అమర్చిన మందుపాతర పేలుడులోవిగతజీవులైన 15 మంది కుటుంబాలకు తలా లక్ష రూపాయలు చొప్పున, గాయపడిన క్లిమెన్స్, ఇరుసార్‌కు తలా రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంది. వీరప్పన్ మందుపాతరకు ప్రాణాలు కోల్పోయినవారి భార్యలు పిన్న వయస్సులోనే వితంతువులయ్యారు. కూలి పనులు చేసుకుంటూ చాలీచాలని సంపాదనతో కుటుంబాన్ని పోషించలేకపోతున్నారు. మందుపాతరకు బలైనవారిలో కొందరి భార్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేకలు మేపుకుంటూ, కూలిపనులకు వెళ్ళి సంపాదిస్తూ తామంతా ప్రశాంతంగా జీవిస్తుండేవారమని, వీరప్పన్‌ను పట్టుకునేందుకు ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ అధికారులు తరచూ వచ్చి అడవిలో తమకు దారి చూపేందుకు రావాలంటూ తమ భర్తలను వెంటబెట్టుకుని వెళ్లేవారని తెలిపారు.

# తీవ్ర విషాదం.. అలకనంద నదిలో బస్సు బోల్తా... 11 మంది గల్లంతు



**రుద్రప్రయాగ్-నవభూమి:** ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో గురువారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. రిషికేశ్- బద్రీనాథ్ జాతీయ రహదారిపై 18 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి అలకనంద నదిలో పడిపోయింది. రుద్రప్రయాగ్ జిల్లాలోని ఘోల్తీర్ ప్రాంతం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో కనీసం ఒకరు మృతి చెందగా, మరో 10 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఏడుగురు ప్రయాణికులను స్థానికుల సహాయంతో రెస్క్యూ దళాలు రక్షించాయి. వీరిలో ఏడుగురికి తీవ్ర గాయాలు కావడంతో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే రాష్ట్ర విపత్తు స్పందనా దళం (%వాణ=ఖీ%), స్థానిక పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయని అధికారులు తెలిపారు. హెలికాప్టర్ల సహాయం తీసుకోవాలా అనే దానిపై కూడా ఆలోచనలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ప్రమాదం ఎలా జరిగిందన్న అంశంపై పూర్తి సమాచారం బయటకు రాలేదు. డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడా? వాహనంలో లోపమా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఉత్తరాఖండ్‌లో బుధవారం కురిసిన భారీ వర్షాలకు పలు నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అలకనంద నదిలోనూ ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరింది. బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు.బస్సు నియంత్రణ కోల్పోయినట్టు ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రప్రయాగ్ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ అధికార ప్రతినిధి ఐజీ నీలేశ్ ఆనంద్ భరానే ప్రకటన విడుదల చేశారు. ' 18 మంది ప్రయాణికులతో వెళ్తోన్న బస్సు నియంత్రణ కోల్పోయి రుద్రప్రయాగ్ జిల్లాలోని ఘోల్తీర్ ప్రాంతంలో అలకనంద నదిలో పడిపోయింది. సహాయక సిబ్బంది ప్రయాణికులను వెలికితీయేందుకు కృషి చేస్తున్నారు. మరిన్ని వివరాలు ఇంకా అందాల్సి ఉంది" అని తెలిపారు.పౌరీ-గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మాట్లాడుతూ.. 'ఒకరు మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. పోలీసు, రెవెన్యూ బృందాలు ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి' అని పేర్కొన్నారు. గల్లంతైన మరో 10 మంది ప్రయాణికుల కోసం తీవ్ర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో సహాయక చర్యలకు కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి.ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ. సంబంధిత అధికారులను వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందజేయాలని సూచించారు. గతేడాది కూడా అలకనంద నదిలో వాహనం బోల్తాపడి 13 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# కేరళలో రెండు వారాలుగా యూకే యుద్ధ విమానం



**తిరువనంతపురం-నవభూమి:** దాదాపు రెండు వారాల కిందట కేరళ రాజధాని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా దిగిన బ్రిటన్‌కు చెందిన F-35B ఫైటర్ జెట్ ఇంకా అక్కడే ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి అయిన ఈ జెట్ ఎప్పుడు ఎగురుతుందన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో బెంగళూరులోని బ్రిటిష్ హైకమిషన్ మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ ఈ అంశంపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. హెచ్‌ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌కి చెందిన ఈ యుద్ధ విమానం.. ఇది ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత నౌకాదళంతో నిర్వహించిన సంయుక్త విన్యాసాల్లో పాల్గొంది. ఈ కార్యక్రమం ముగించుకొని తిరిగి బేస్‌కు వెళుతుండగా వాతావరణం అనుకూలించకపోవడంతో త్రివేండ్రంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఎఫ్ 35బి యుద్ధం విమానం ఫోటోలను ఓఎల్ఎక్స్‌లో ఉంచి.. అమ్ముతున్నట్టు ప్రకటన ఇచ్చిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే."రాయల్ నేవీకి చెందిన -35బి యుద్ధ విమానం ప్రతికూల వాతావరణంతో %ఎమీా గ్రాతీఅఅషెవ శీట ఔశ్రీవం%కు తిరిగి వెళ్లలేకపోయింది.. ముఖ్యంగా భద్రతను పరిగణనలోకి తీసుకుని, త్రివేండ్రం అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే, ఈ విమానం దిగిన తర్వాత ఒక సాంకేతిక సమస్య ఏర్పడింది.. దీంతో అది అక్కడే నిలిచిపోయింది.. ఇంజినీర్లు మొదట గుర్తించిన సమస్యను పరిష్కరించేందుకు యూకే నుంచి ప్రత్యేక బృందాన్ని పిలిపించారు. ప్రస్తుతం, ఈ విమానం ఎప్పుడు మరమ్మతులు పూర్తయ్యి తిరిగి ఎగురుతుందో చెప్పలేం" అని హైకమిషన్ తెలిపింది.


# 3 ఏళ్లకే బాలికకు పీరియడ్స్.. క్యాన్సర్‌గా భావించి 14 ఏళ్లుగా చికిత్స.. తీరా చూస్తే..!



**భరత్‌పూర్-నవభూమి:** సాధారణంగా మహిళల్లో 9 ఏళ్ల నుంచి 16, 17 ఏళ్ల వరకు రుతుస్రావం మొదలు అవుతుంటుంది. వారి వారి శరీర తత్వాలు, జన్యు సంబంధాలను బట్టి ఇలా జరుగుతుంటుంది. కానీ ఓ బాలికకు మూడేళ్లకే పీరియడ్స్ మొదలయ్యాయి. అది చూసిన తల్లిదండ్రులు ఆందోళన చెందారు. వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. పరీక్షించిన వైద్యులు బాలికకు క్యాన్సర్ సోకిందని చెప్పారు. ఇక అప్పటి నుంచి గత 14 ఏళ్లుగా అందుకోసం చికిత్సను అందిస్తూనే వస్తున్నారు. కానీ ఇటీవలే పరిస్థితి విషమించగా మరో ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడే పరీక్షించిన వైద్యులు బాలికకు సోకింది క్యాన్సర్ కాదని.. ఓ అరుదైన వ్యాధితో బాధ పడుతుందని వివరించారు. అది విన్న కుటుంబ సభ్యులు షాకయ్యారు. ఇన్నాళ్లుగా బిడ్డ క్యాన్సర్ చికిత్సతో నరకం చూసిందని.. ఇకనైనా విముక్తి కల్పించమంటూ వైద్యులను ప్రాధేయపడ్డారు. మరి ఆ తర్వాత ఏం జరిగిందంటే..?రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌కు చెందిన ఓ 17 ఏళ్ల యువతికి... కేవలం మూడేళ్ల వయసులోనే పీరియడ్స్ రావడం మొదలైంది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు సహా వైద్యులు కూడా తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ పరిస్థితితో కంగారుపడిన తల్లిదండ్రులు.. ఎన్నెన్నో ఆసుపత్రులు చుట్టూ తిరిగారు. ఈక్రమంలోనే ఆమెకు సోనోగ్రఫీ, సీటీ స్కాన్ పరీక్షలు నిర్వహించగా.. ఆమె అండాశయంలో (ఓవరీ) ఒక భాగంలో కంతి ఉన్నట్లు గుర్తించారు. అప్పటి నుంచి దాదాపు 14 ఏళ్లపాటు ఈ సమస్యను క్యాన్సర్‌గా భావించి.. అందుకు తగ్గ చికిత్సను అందిస్తూ వచ్చారు.కానీ ఎన్ని మందులు వాడినా.. ఇన్నేళ్లుగా చికిత్స పొందుతున్నా బాలిక పరిస్థితి మాత్రం మెరుగు పడలేదు. అంతేకాకుండా ఆమె పెరుగుదల కూడా ఆగిపోయింది. దీంతో ఏమీ చేయలేకపోయిన వైద్యులు.. చివరి ప్రయత్నంగా ఆమెను జేకే లోన్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ఇక్కడే వైద్యులు ఆమెకు అన్ని రకాల పరీక్షలు చేశారు. ఈక్రమంలోనే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఆమెకు సోకింది క్యాన్సర్ కాదని రుజువైంది. ఆమెకు ఉన్నది ఓ అరుదైన వ్యాధి అని.. దాని వల్లే ఆమె ఓవరీలో కంతులు, శారీరరక పెరుగుదల ఆగిపోవడం, మూడేళ్ల నుంచే పీరియడ్స్ రావడం వంటివి జరుగుతున్నాయని చెప్పారు.ఇదే అత్యంత అరుదైన 'వాన్ విక్ అండ్ గ్రున్‌బాచ్ సిండ్రోమ్' గా గుర్తించారు. ఇందుకోసం ఓ 15 రోజులు బాలికను ఆస్పత్రిలో ఉంచుకుని చికిత్స అందించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి కాస్త మెరుగు పడింది. ముఖ్యంగా నెలకు కేవలం వెయ్యి రూపాయలతోనే ఈ వ్యాధికి చికిత్స చేయొచ్చని.. సరైన రోగ నిర్ధారణ చేయకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని వైద్యులు చెబుతున్నారు. మరికొన్ని రోజుల పాటు యువతి తామిచ్చిన మందులు వాడితే.. శారీరకంగా కూడా ఎదుగుతుందని చెప్పారు.

ఓఎల్ఎక్స్‌లో బ్రిటన్ ఫైటర్ జెట్.. ధరెంతో తెలుసా?దీంతో కుటుంబ సభ్యులంతా తెగ సంబుర పడిపోతున్నారు. ఇక తమ కుమార్తె మంచిగా మారిపోతుందని చెబుతున్నారు. సరైన రోగ నిర్ధారణ చేయకపోవడం వల్ల గత 14 ఏళ్లుగా బాలికకు క్యాన్సర్ చికిత్స ద్వారా నరకం చూసిందని.. ఇక దాన్నుంచి విముక్తి కలగడం తమకు చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

# నితీష్ వారసుడు బీహార్ సీఎం అవుతారా ?



**పాట్నా-నవభూమి:** బీహార్ రాజకీయాల్లో నితీష్ కుమార్ ఫ్యాక్టర్ ని కొట్టిపారేయడానికి ఏ మాత్రం వీలు లేదు. ఆయన యాభై ఏళ్ళ క్రితం ఎమర్జెన్సీ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పిలుపు మేరకు విద్యార్థిగా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చారు. అలా ఆయన మీద లోక్ నాయక్ ప్రభావంతో పాటు రాం మనోహర్ లోహియా వంటి వారి ప్రభావం ఉంది. ఇక 1985లో తొలిసారి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన నితీష్ కుమార్ ఎన్నికల రాజకీయానికి నాలుగు దశాబ్దాలు అయింది. ఆయన రాష్ట్రంలో మంత్రిగా కేంద్రంలో మంత్రిగా ఎన్నో కీలక శాఖలను చూశారు. దాదాపుగా పాతికేళ్ళ పాటు బీహార్‌ని పాలించిన సీఎంగా అరుదైన రికార్డుని ఆయన సొంతం చేసుకోబోతున్నారు. ఇదే సమయంలో నితీష్ కుమార్ కి క్లీన్ ఇమేజ్ ఉంది. అవినీతి మచ్చ లేదు. నిజాయతీపరుడు అన్న పేరు ఉంది. బీహార్‌ని నయా బీహార్‌గా మార్చి అభివృద్ధికి బాటలు వేశారు అన్న కీర్తి కూడా ఉంది. ఒకప్పుడు బీహార్ అంటే లా అండ్ ఆర్డర్ సరిగ్గా ఉండదని ఇంకా ఏవేవో విమర్శలు ఉండేవి. దానిని విమర్శగా కూడా చేసుకుని ఇతర రాష్ట్రాల వారు ప్రత్యర్థులు మీద ఆరోపణలకు ఉపయోగించేవారు. అటువంటి బీహార్ ఇపుడు చూస్తే కనుక చాలా మారిపోయింది అంటే సుదీర్ఘకాలం పాలించిన నితీష్ కుమార్ కే ఆ గొప్పతనం దక్కుతుంది. ఇక చూడబోతే నితీష్ కుమార్ ఈ మధ్య ఆరోగ్యపరంగా కొంత ఇబ్బందిపడుతున్నారని వార్తలు ఉన్నాయి. ఆయన వింత పోకడల మీద విపక్షం విమర్శలు చస్తోంది. దాంతో ఆయన సొంత పార్టీ జేడీయూ నేతలు అంతా ఇపుడు కొత్త ఆల్టర్నేషన్ గా పార్టీలో చూస్తున్నారు అని టాక్ ఉంది. ఆ ప్రత్యామ్నాయమే నితీష్ కుమార్ కొడుకు నిశాంత్ కుమార్ అని వారంతా భావిస్తున్నారు. నితీష్ కుమార్ వయసు ఏడున్నర పదులుగా ఉంది. ఆయనకు ఏకైక కుమారుడు నిశాంత్. ఇక నితీష్ సతీమణి చాలా కాలం క్రితమే మరణించారు. నితీష్ కుమార్ అయితే వారసత్వ రాజకీయాలకు విరుద్ధం. ఆయన లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబ పాలనను పూర్తిగా వ్యతిరేకించారు. అలాంటి నితీష్ కుమార్ సైతం ఇపుడు కుమారుడి మీద మొగ్గు చూపుతున్నారు అని వార్తలు వస్తున్నాయి. మరో వైపు చూస్తే తనకు రాజకీయాలు అసలు పడవని ఆధ్యాత్మిక మార్గమే ఇష్టమని గతంలో అనేక సార్లు చెప్పిన నిశాంత్ కుమార్ ఇపుడు పార్టీ వేదికల మీద కనిపిస్తున్నారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. దాంతో వచ్చే ఎన్నికల్లో ఆయన బీహార్ లోని నలందా జిల్లా హర్నాట్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేస్తారు అని అంటున్నారు. ఈ సీటు నుంచే ఎందుకు అంటే నితీష్ కుమార్ కూడా తొలిసారి ఇక్కడ నుంచే పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత ఆయన రాజకీయ జీవితం అప్రతిహతంగా ముందుకు సాగింది. ఇక రెండు దశాబ్దాలుగా చూస్తే జేడీయూ నుంచే ఎమ్మెల్యేలు అక్కడ నుంచి గెలుస్తూ వస్తున్నారు ఒక విధంగా చెప్పాలీ అంటే జేడీయూకి ఈ సీటు కంచుకోట. అంతే కాదు సెంటిమెంట్ సీటు అని అంటున్నారు. దాంతో నిశాంత్ రాజకీయ అరంగేట్రానికి సీటు రెడీ అని చెబుతున్నారు. తొందరలోనే పార్టీ శాసనసభా పక్ష వేదిక మీద ఈ విషయం ప్రస్తావించాలని నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు నిశాంత్ రాజకీయ ఎంట్రీ మీద భారీ ప్రకటనలు చేస్తున్నారు మరో వైపు చూస్తే నితీష్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్డీయే కూటమి వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగుతుందని జేడీయూ నేతలు చెబుతున్నారు. ఎన్నికలు ముగిసి ఎండీయే మరోసారి అధికారం చేపడితే సహజంగానే నితీష్ సీఎం అవుతారని ఆ తరువాత కొంతకాలం తరువాత తండ్రి నుంచి నిషాంత్ కి సీఎం సీటు బదిలీ అయ్యేలా చక్రం తిప్పాలని జేడీయూ నేతలు భావిస్తున్నరుట. మరి నితీష్ కుమారుడికి సీఎం యోగం ఉందా అంటే వేచి చూడాల్సిందే.


## సగం ధరకే మలేరియా వ్యాక్సిన్.. ప్రకటించిన భారత్ బయోటెక్ చైర్మన్..!



**హైదరాబాద్-నవభూమి:** ప్రపంచంలోనే తొలి పిల్లల మలేరియా వ్యాక్సిన్ తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు భారత్ బయోటెక్ ప్రకటించింది. హైదరాబాద్‌కు చెందిన ఫార్మా దిగ్గజం 2028 నాటికి వ్యాక్సిన్ ధరను సగానికి పైగా తగ్గిస్తామని ప్రకటించింది. దాంతో వ్యాక్సిన్ రూ.429కే అందుబాటులోకి రానున్నది. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, జీఎస్‌కే పీఎల్‌సీ తాము అభివృద్ధి చేస్తున్న ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని ప్రకటించాయి. గతంలో వ్యాక్సిన్ ధర రూ.859కు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ధర కనీసం 60శాతం తగ్గనున్నది.

రెండు కంపెనీలు వ్యాక్సిన్ల తయారీ ప్రక్రియను మెరుగుపరచడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం, ఖర్చులను తగ్గించుకొని తక్కువ లాభాల ద్వారా వ్యాక్సిన్‌ను 2028 నాటికి వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని రెండు కంపెనీలు ప్రకటించాయి. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా, భారత్ వంటి ప్రభావిత దేశాల్లో పిల్లలకు మలేరియా సోకకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్లు వేయనున్నారు. వాస్తవానికి ఏటా ఐదులక్షల మందికిపైగా పిల్లలు మలేరియా బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆఫ్రికాలో పిల్లలకు తక్కువ ధరకే మలేరియా వ్యాక్సిన్లు అందించేందుకు వ్యాక్సిన్ అలయన్స్ (గ్లాక్సోస్మిత్‌క్లైన్) గవి అనే స్వచ్ఛంద సంస్థ పని చేస్తోంది.ఈ సంస్థకు జీఎస్‌కే వ్యాక్సిన్లు సరఫరా చేస్తూ వస్తున్నది. ఈ సందర్భంగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ.. జీఎస్‌కే, పాత్ తదితర ఫార్మా కంపెనీలు కలిసి ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ వ్యాక్సిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం లభించిందని.. జేఎస్‌కే ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని భారత్ బయోటెక్‌కు బదిలీ చేసిందని చెప్పారు. వ్యాక్సిన్‌ను తయారు చేసేందుకు గవికి సరఫరా చేసేందుకు 2021లోనే ఒప్పందం కుదిరిందన్నారు. వ్యాక్సిన్ల తయారీ, అభివృద్ధి కోసం భారత్ బయోటెక్ 200 మిలియన్ల పెట్టుబడి పెట్టిందన్నారు.చారిత్రాత్మక ప్రకటన ద్వారా కోట్లాది మంది పిల్లలు, కుటుంబాలను మలేరియా భూతం నుంచి కాపాడబోతున్నామన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ప్రక్రియ మెరుగుదలలు, చౌకైన తయారీ పద్ధతులు, కనీస లాభ విధానం ద్వారా ఈ ధర తగ్గింపు సాధ్యమైంది. మలేరియాను ఎదుర్కోవడానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి 2021 నుంచి భారత్ బయోటెక్‌తో కలిసి పనిచేస్తున్నామని జీఎస్‌కే చీఫ్ గ్లోబల్ హెల్త్ ఆఫీసర్ థామస్ బ్రూయర్ అన్నారు.

## ఎమ్మెల్యే ఆగ్రహం.. పనులు కావాలంటే డీసీఎంకు జై అనాల్సిందే..



**బెంగళూరు-నవభూమి:** రాష్ట్ర కాంగ్రెస్‌లో సీనియర్ నేతల అసంతృప్తి పెరుగుతోంది. ఐదు గ్యారెంటీలతో గ్రాంట్లు లభించడం లేదని ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యేలు మరింత ముందుకే వెళ్తున్నారు. ప్రభుత్వంలో పనులు కావాలంటే.... డీసీఎం డీకే శివకుమార్‌కు జై అనాల్సిందే అనిపిస్తోందని బెళగావి జిల్లా కాగవాడ ఎమ్మెల్యే రాజుకాగె ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాగవాడలో ఆయన మీడియాతో మాట్లా డుతూ నేనేమీ తప్పుచేయలేదని, నేను ఎవరికీ జై కొట్టేది లేదన్నారు. అది నా జీవితంలోనే రాలేదన్నారు. పార్టీ అన్ని ప్రక్రియలను సరిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ మావైపు తిరిగి కూడా చూడడం లేదని, మేం ఎందుకు పార్టీలో ఉండాలన్నారు.లెజిస్లేచర్ భేటీ లోనూ సమస్యలు ప్రస్తావించానన్నారు. గతంలో ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించానన్నారు. కొందరు మంత్రుల ప్రవర్తన పట్ల బాధతోనే ఫిర్యాదు చేశానన్నారు. ప్రతిపక్షాలకు అనుకూలమ య్యేలా మాట్లాడేందుకు నాకేమీ వారు బంధువులు కాదన్నారు. వ్యవస్థలోని తప్పిదాలను ఎత్తి చూపానన్నారు.



## మీ పిల్లలు మెచ్చేలా

నవతార



తల్లిప్రేమకు నియమ నిబంధనలు ఉండవు. ఎలాంటి స్వార్థమూ లేకుండా స్వచ్ఛమైన ప్రేమ, ఆదరణలను పిల్లలకు పంచాలి. పిల్లలు తమ అభిప్రాయాలను మనసులోని భావాలను బయటికి చెప్పేస్తూ ఉంటారు. వాటన్నింటినీ ఓపికగా విని తగ్గట్టుగా వ్యవహరించాలి. వాళ్లు ఆడిగే రకరకాల ప్రశ్నలకు వివరంగా సమాధానాలు చెప్పాలి. పిల్లలకు ఎప్పటికప్పుడు మంచి, చెడు వివరిస్తూ మద్దతుగా నిలబడాలి. వాళ్లు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ధైర్యం చెప్పాలి. విజయాలు సాధించినప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహించాలి. పిల్లలు నిత్యం గమనిస్తూ ఉంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. నిజాయితీ, క్రమశిక్షణ, కృషి, పట్టుదల గురించి పిల్లలకు వివరించడమే కాకుండా ఆచరించి చూపాలి. వాళ్లకి ఆదర్శంగా నిలవాలి. చదువుతోపాటు ఆటలు, కళలు ఇలా ఆసక్తి ఉన్నవాటిని నేర్చుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి. ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ తలచుకుంటే ఏదైనా సాధించగలమన్న నమ్మకాన్ని కలిగించాలి. పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉండేలా చూడాలి. ఎంత పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ రోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. సొంత అవసరాలను పక్కన పెట్టి వారికి ఇస్తున్న ప్రాముఖ్యాన్ని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. మంచి అలవాట్లు, వ్యక్తిత్వం, చదువు, పోటీ తత్వం ఆవశ్యకతను వివరించాలి. పిల్లలకు సంబంధించిన ప్రతి అంశాన్ని గమనిస్తూ ఉండాలి. వారి అవసరాలు, సమస్యలు, ఇష్టాలను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.

# అది నాకు దక్కిన అదృష్టం



శాస్త్రీయ నృత్యానికి సామాజిక గాథలను మేళవించి జన రంజకమైన రూపకాలను రూపొందించడంలో నిష్ణాతురాలు ప్రఖ్యాత నాట్యాచారిణి అలేఖ్య పుంజాల. ఆమె ప్రదర్శించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ నృత్యరూపకం' ఎంతోమంది కళాభిమానుల నీరాజనాలు అందుకుంది. ఒకవైపు నృత్య ప్రదర్శనలు, మరోవైపు తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు,

**అది నాకు దక్కిన అదృష్టం**

శాస్త్రీయ నృత్యానికి సామాజిక గాథలను మేళవించి జన రంజకమైన రూపకాలను రూపొందించడంలో నిష్ణాతురాలు ప్రఖ్యాత నాట్యాచారిణి అలేఖ్య పుంజాల. ఆమె ప్రదర్శించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ నృత్యరూపకం' ఎంతోమంది కళాభిమానుల నీరాజనాలు అందుకుంది. ఒకవైపు నృత్య ప్రదర్శనలు, మరోవైపు తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు, ఇంకోవైపు నృత్య శిక్షణతో భిన్న పాత్రలు పోషిస్తున్న అలేఖ్య నృత్య రూపకల్పన అనుభవాలను 'నవ్య'తో చెబుతున్నారిలా..!

"తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు... ఇది నాకు దక్కిన హోదా లేదా పదవి కాదు, కేవలం బాధ్యత మాత్రమే. ఈ కుర్చీలో కూర్చున్నప్పుడు పదిమందికి మంచి చేయాలి. మనం చేసే పని మిగతా వారిలా కాకుండా, ఒక కళాకారిణిగా భిన్నంగా నిర్వర్తించాలి. కళలకు, కళాకారులకు చేయూత అందించాలి. తద్వారా నేను స్వీకరించిన ఈ బాధ్యతకు సార్థకత చేకూర్చడమే నా కర్తవ్యం. ఈ మధ్య కాలంలో నాకు వృత్తిరీత్యా అత్యంత సంతృప్తి కలిగించింది 'చాకలి ఐలమ్మ' నృత్య రూపకాన్ని రూపొందించడం. ఇప్పటివరకు పురాణ ఇతిహాసాలలోని మండోదరి, దుస్సల, నాయకి, ద్రౌపది, సత్యభామ లాంటి ఎన్నో స్వాభిమానానికి ప్రతీకలైన పాత్రల్లో అభినయించాను. లకుమ, రుద్రమ తదితర చారిత్రక పాత్రలు ఇతివృత్తంగా సాగిన రూపకాలు ప్రదర్శించాను. అలాంటిది వాటన్నింటికన్నా భిన్నంగా మొట్టమొదటిసారిగా సాంఘిక నేపథ్యం కలిగిన ఓ వీరోచిత మహిళ పాత్రను ఎంచుకొన్నాను. అది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ' గాథ. ఆ ధీర జీవితాన్ని నృత్య రూపకంగా ప్రదర్శించడం నాకు దక్కిన అదృష్టం. రవీంద్రభారతి వేదికగా 45నిమిషాలకుపైగా ప్రదర్శితమైన ఈ రూపకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో పాటు ఇతర మంత్రులు కూడా ఆద్యంతం తిలకించడం నాకు గొప్ప విషయం. 'ఎంతో నిబద్ధత, కృషి ఉంటేకానీ ఇలాంటి ఒక నృత్య రూపకాన్ని ప్రదర్శించడం సాధ్యం కాదు" అని ఎంతోమంది ప్రశంసించారు.

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా...నాకు ఈ నృత్య రూపకం చేయాలన్న ఆలోచన రావడానికి ప్రధాన కారణం తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క గారు. "తెలంగాణలో భూపోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ గారి జీవితం మీద నృత్యరూపకం చేయచ్చు కదా" అని ఒక సందర్భంలో ఆయన నాకు సూచించారు. యాభై ఏళ్ళ నా నృత్య జీవితంలో ఇప్పటి వరకు నేను ఆత్మస్థైర్యం, స్వాభిమానం కలిగిన ఎన్నో మహిళల పాత్రలు పోషించాను. కానీ సాంఘిక పాత్ర ఒక్కటి కూడా చేయలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో ఐలమ్మ ధైర్యసాహసాల గురించి విన్నాను. కనుక ఆ మహనీయురాలి జీవితగాథ మీద ఒక వైబ్రెంట్ ప్రొడక్షన్ చేయాలి అని నిర్ణయించుకున్నాను. ఐలమ్మ జీవితంమీద అధ్యయనం ప్రారంభించాను. మొదటగా ఆ వీరనారి జీవితంమీద వచ్చిన పుస్తకాలు చదివాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై పరిశోధన చేసిన కొంతమంది విద్యార్థులతో సంభాషించాను. ప్రముఖ రచయిత వడ్డేపల్లి కృష్ణని సంప్రదించి, రూపకాన్ని రాసివ్వాల్సిందిగా కోరగానే అందుకు ఆయన అంగీకరించారు. ముఖ్యంగా గ్రాంథిక భాష వాడకుండా, అలా అని మరీ పలుచన కాకుండా సమకాలీన తెలంగాణ భాష, సంస్కృతులను ఎత్తిపట్టేలా రూపకాన్ని ప్రేక్షకులకు అందించాలన్నది నా అభిమతం. అనుకున్నట్టుగానే నా ఆలోచనలకు తగ్గట్టుగా స్క్రిప్ట్ వచ్చింది. వాస్తవానికి కాస్త భిన్నంగా కథకు మరింత బలాన్ని చేకూర్చడానికి బతుకమ్మ, బోనాలు ఉత్సవాలను జోడించాం. తెలంగాణ పల్లె వాతావరణాన్ని, ఆనాటి సామాజిక పరిస్థితులను ప్రబింబించేలా రూపకాన్ని తీర్చిదిద్దాం.

**మరెన్నో ప్రయోగాలు చేయాలనుంది...**

నాట్య శాస్త్రంలో లోకధర్మి, నాట్యధర్మి అని ఉంటాయి. మరీ ముఖ్యంగా ఈ రూపకాన్ని లోకధర్మిని అనుసరిస్తూ ప్రదర్శించాను. మా మామయ్య శివశంకర్ అమ్మ సత్తెమ్మ నోట రజాకార్ల ఆగడాల గురించి గతంలో ఎన్నోసార్లు విన్నాను. పాటల రూపంలో గాథల రూపంలో నిజాం కాలం నాటి పరిస్థితులను ఆమె మాకు చెబుతుండేవారు. సత్తెమ్మ అమ్మమ్మ చనిపోయి చాలాకాలం అవుతున్నా, ఆమె మాటలు, రూపం నా మనోఫలకంమీద అలాగే ఉండిపోయాయి. కనుక ఈ రూపకానికి ఆహార్యం, వస్త్రధారణ ఎలా ఉండాలి అన్నవిషయంపై నాకంటూ ఒక అవగాహన మొదటి నుంచి ఉంది. ఇదివరకటి నా పాత్రలకు భిన్నంగా పాత్రకు తగినట్టుగా నేత చీర కట్టు, బొట్టు, దండ కడియాలు లాంటి వాటితో చాలా సాధారణమైన ఆహార్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఆ సహజత్వమే నాకు చాలామంచి పేరు తెచ్చింది. దీన్ని ఒక శాస్త్రీయ నృత్యరూపకంగా నేను ఎక్కడా చెప్పలేదు. నా నాట్యానుభవాన్ని జోడించి మొత్తంగా జానపద శైలిలో ప్రదర్శించాను. ఐలమ్మ లాంటి మరెంతో మంది పోరాట యోధురాళ్ల జీవితాలు ఆధారంగా ఇలాంటి ప్రయోగాత్మక నృత్యరూపకాలు మరెన్నో చేయాలి అనుకుంటున్నాను.

## బెల్లం తింటే ప్రయోజనాలు



పురాతన కాలం నుంచి మనం వాడుతూ వస్తున్న బెల్లం గురించి ఇప్పటికీ చాలామందికి సరైన అవగాహన లేదు. "చక్కెర కన్నా బెల్లమే మంచిదని అంటారు, కానీ నిజంగా ఎలాంటి లాభాలుంటాయి?" అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల విషయంలో బెల్లం ఒక్కసారి అర్థం చేసుకుంటే... మన ఆహారంలో దానికి స్థానం పెరుగుతుందనే చెప్పాలి. బెల్లం ప్రధానంగా చెక్కర గనుల గానీ, పటాసు లేకుండా తేనె తియ్యతనంతో ఉండే చెరకు రసాన్నే ఉడికించి తయారు చేస్తారు. అందులో ఐరన్, మాంగనీస్, కాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, మాగ్నీషియం వంటి ఖనిజాలు, విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. బెల్లం తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. రక్తహీనతతో బాధపడేవారికి ఇది మంచి సహాయకారి. ముఖ్యంగా మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత, జీర్ణ సమస్యలున్నవారికి బెల్లం తినడం వల్ల ఉపశమనం కలుగుతుంది. రోగనిరోధక శక్తిని పెంచే సత్తా బెల్లానికి ఉంది. చలికాలంలో వేడిగా పాలలో లేదా టీతో బెల్లం వేసుకుని త్రాగితే గొంతు తేలికగా మారుతుంది. జలుబు, దగ్గు తగ్గుతుంది. మహిళలకు రుతు చక్రం సమయంలో వచ్చే ఒత్తిడి, ఒగ్గుపులు తగ్గేందుకు సహాయపడుతుంది. బెల్లం శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించే డిటాక్స్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. బెల్లం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌తో ఉంటుంది కనుక రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగవు. అందువల్ల మితంగా తీసుకుంటే డయాబెటిక్ వారికి కూడా ఇది మంచిదే. ముఖ్యంగా శుద్ధి చేసిన పారంపర్య బెల్లాన్ని మాత్రమే తీసుకోవడం మంచిది. ఒక్కటే జాగ్రత్త బెల్లాన్ని కూడా మితంగా తినాలి. ఎలాగూ ఇది తియ్యన పదార్థమే కాబట్టి, రోజూ రెండు స్పూన్లకంటే ఎక్కువ కాకుండా పరిమిత పరిమాణంలోనే వాడాలి.

# మసాలా మేమ్‌సాబ్!

'ఆధునిక సమాజంలో పనుల ఒత్తిళ్లతో మనం ఆహారం తినే తీరుతెన్నుల్లో అనేక మార్పులు వచ్చాయి. ఈ మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందరికీ ఆరోగ్యకరమైన, రుచికరమైన వంటలను అందించటానికి ప్రయత్నిస్తున్నా' అంటారు వంటల పుస్తకాల రచయిత కరేన్ ఆనంద్. దేశంలోని వంటలపై సుమారు ఇరవై పుస్తకాలు రాసిన ఆమె... తాజాగా 'మసాలా మేమ్‌సాబ్' పుస్తకాన్ని విడుదల చేశారు. జైపూర్‌లో జరిగిన 'జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్' (జేఎల్ఎఫ్)కు ప్రత్యేక అతిథిగా వచ్చిన ఆమెను పలుకరించింది.

**మన దేశంలో వంటలను మనం ఎలా చూడవచ్చు?**

మన దగ్గర ఉన్నన్ని వంటలు మరే ఇతర ప్రాంతంలోనూ దొరకవు. ప్రతి ప్రాంతానికీ ఒక ప్రత్యేకత ఉంటుంది. అత్యంత సులభమైన వంటల నుంచి అత్యంత క్లిష్టమైన వంటల దాకా రకరకాల వంటలు మన వాళ్లు చేస్తూ ఉంటారు. అయితే ఇక్కడ మనకొక వైరుధ్యం కూడా కనిపిస్తుంది. కొంకణి, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో కేవలం రెండు, మూడు పదార్థాలతో వంటలు చేసేస్తారు. అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, బంగాళదుంపలతో రుచికరమైన కూర వండుతారు. కొన్ని ప్రాంతాల్లో కూర చేయాలంటే కనీసం 12 నుంచి 15 రకాల దినుసులు వాడతారు. అందుకే మన భారతీయ వంటలు సంక్లిష్టంగానూ ఉంటాయి.

**యూరప్ వంటలతో మనవాటిని పోల్చవచ్చా?**

లేదు. ఎందుకంటే వారి వంటలు వన్ డైమన్షన్‌లో ఉంటాయి. అంటే ఒక ప్రధానమైన విషయంపైనే మొత్తం ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు చేపతో చేసే వంట అనుకుందాం. అది చేప రుచే ఉంటుంది. మసాలా దినుసులు, గ్రేవీ ఉండవు. ఎందుకంటే వారు పోషకాల కోసం కొన్ని పదార్థాలపై ఆధారపడతారు. ఉదాహరణకు వైన్‌తో పాటు చీజ్ తింటారు. ఒకవేళ చేప సరైంది కాకపోతే మొత్తం వంట చెడిపోతుంది. మన దగ్గర అలా కాదు. ఒక కూరలో రకరకాల రుచులు ఉండాలి. అప్పుడే మనకు నచ్చుతుంది. అందుకే మనం మసాలాలు ఎక్కువ వాడతాం. దీనివల్ల ఎక్కువ సందర్భాలలో కాయగూరల రుచి కన్నా మసాలా రుచే ఎక్కువగా తెలుస్తుంటుంది.

**మీ ఉద్దేశంలో మంచి వంటకు కావల్సిన పదార్థాలేంటి?**

అన్నింటి కన్నా ముఖ్యం సమయం. ఎక్కువ సమయాన్ని వెచ్చించగలిగితే మంచి రుచి వస్తుంది. కానీ ప్రస్తుతం ఎవ్వరికీ అంత సమయం ఉండటంలేదు. ముఖ్యంగా ఒక కుటుంబంలో భార్య, భర్త... ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, వారిద్దరికీ వంట చేయటానికి అతి తక్కువ సమయం ఉంటోంది. అందువల్ల వంటకన్నా వారు ఇతర అంశాలపై దృష్టి పెడతారు. అవసరమైతే బయట నుంచి ఆర్డర్ చేసుకొని తింటారు. అంతేకాకుండా వంటలు రుచిగా ఉండాలంటే... ఆహార పదార్థాల నాణ్యత బాగుండాలి. లేదంటే వంట బాగుండదు. గతంలో అందరూ సేంద్రియ పంటలే పండించేవారు. అందువల్ల కూరగాయలు, ఆకుకూరలు, రకరకాల ధాన్యాలు రుచిగా ఉండేవి. ఇప్పుడు ఎక్కువ ఎరువులు వేయటంవల్ల రుచి తగ్గిపోయింది.

**ఈ మధ్యకాలంలో వంటను కెరీర్‌గా తీసుకొనేవారి సంఖ్య పెరిగింది కదా..!**

కెరీర్‌గా మాత్రమే తీసుకొంటున్నారు. కానీ ఇంట్లో ఎంతమంది వంట చేస్తున్నారు? ఇంకో విషయం కూడా చెబుతాను. వంట చేయటం కెరీర్‌గా తీసుకొనేవారు మహిళల కన్నా పురుషులే ఎక్కువ. ఎందుకంటే... చెఫ్‌లుగా పనిచేయాలంటే అనేక రకాల సమస్యలు ఎదురవుతాయి. ఉదాహరణకు



అర్ధరాత్రి పెళ్లి ఉందనుకుందాం... ఆ పెళ్లి విందుకు వంట చేయాలంటే మహిళలు అర్ధరాత్రి దాకా ఉండలేరు కదా. పురుషులకు ఇలాంటి సమస్యలు ఉండవు కాబట్టి ఎక్కువమంది చెఫ్‌లు వారే కనిపిస్తారు. భారతీయ ఆహారం చాలా సంక్లిష్టమైందని అన్నారు కదా. ఒక కిచెన్‌ను ఏర్పాటు చేసుకోవటం ఎంత కష్టమైన పని అని మీరు అనుకుంటున్నారు?

ఒక మసాలా డబ్బా.. కొన్ని గిన్నెలు ఉంటే కిచెన్ అవుతుంది. అయితే వంట ఎలా చేయాలో కూడా తెలియాలి కదా. ఈ మధ్యకాలంలో ఎక్కువమంది వంట పుస్తకాలు చదువుతున్నారు. యూట్యూబ్‌లో వీడియోలు చూస్తున్నారు. కానీ వంట చేయటానికి ఇష్టపడరు. అంతేకాకుండా చాలా వంటలు ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వంగా వస్తాయి. వాటిని ఎక్కడైనా రికార్డు చేసి పెడితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మీకో ఉదాహరణ చెబుతాను. మా అమ్మమ్మ కొన్ని వంటలు అద్భుతంగా చేసేది. కానీ అవి ఎలా చేయాలో ఎవరికీ చెప్పేది కాదు. మా అమ్మకు కూడా అవి ఎలా చేయాలో తెలియదు. నేను పెద్దయిన తర్వాత ఆ వంటలు సేకరిం చటానికి ప్రయత్నించా. మా అమ్మమ్మ దగ్గర పనిచేసే ఒకామెను పట్టుకొని, ఆవిడ దగ్గర నుంచి వివరాలు తెలుసుకున్నా. కానీ మా అమ్మమ్మ వంట రుచి రావాలం టే ఎలా? ఒక్కో వంటను పదేసిసార్లు చేశా. అలా చేయగా చేయగా కొన్ని ప్రత్యేకమైన వంటల గురించి తెలిసింది. కానీ ఇంత సమయం ఎవరికి ఉంటుంది? అందువల్ల వంట చేసే ప్రతివారూ తమకు నచ్చిన వంట లను ఎలా చేయాలో ఒక పుస్తకంలో రాసి పెట్టుకుంటే భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపకరిస్తుంది. చాలా వంటలు ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వంగా వస్తాయి. వాటిని ఎక్కడైనా రికార్డు చేసి పెడితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మీకో ఉదాహరణ చెబుతాను. మా అమ్మమ్మ కొన్ని వంటలు అద్భుతంగా చేసేది. కానీ అవి ఎలా చేయాలో ఎవరికీ చెప్పేది కాదు. మా అమ్మకు కూడా అవి ఎలా చేయాలో తెలియదు.

# స్ట్రాబెర్రీ గర్ల్‌గా మార్మోగుతున్న గుర్లీన్ చావ్లా



2021 సంవత్సరపు మొదటి 'మన్ కీ బాత్'లో నరేంద్ర మోడీ గుర్లీన్ చావ్లాను ప్రస్తావించారు. 'ఆమె బుందేల్‌ఖండ్ ఆశాజ్యోతి' అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌లో వ్యవసాయం దుర్భరంగా ఉంది. ఉష్ణోగ్రత ఎక్కువ. వానలు, నీటివసతి తక్కువ. అలాంటి చోట సంప్రదాయ పంటలే కష్టం. కాని లా చదువుతున్న 23 ఏళ్ల గుర్లిన్ లాక్‌డౌన్‌లో తన ఊరు ఝాన్సీ వచ్చి ఊరికే ఉండకుండా తండ్రి పొలంలో స్ట్రాబెర్రీ వేసింది. విజయవంతంగా పండించింది. 'స్ట్రాబెర్రీ గర్ల్'గా ఇవాళ ఆమె పేరు ఉత్తరప్రదేశ్‌లో మారుమోగుతోంది.

లాక్‌డౌన్ ఎవరికి ఏం హాని చేసినా బుందేల్‌ఖండ్‌కి ఒక మేలు చేసింది. ఒక లా చదివే అమ్మాయి%--% గుర్లిన్ చావ్లా అక్కడ స్ట్రాబెర్రీ పంటను పండించి ఆదాయం గడించవచ్చని రైతులకు అర్థమయ్యేలా చేసింది. నిజంగా ఇది అనూహ్యమైన విషయమే. ఎందుకంటే స్ట్రాబెర్రీ 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఎండలు కాసే చోట పండదు. నీటి వసతి కూడా ఉండాలి. బుందేల్‌ఖండ్‌లో ఉష్ణోగ్రత ఎక్కువే అయినా నీరు తక్కువే అయినా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని గుర్లిన్ ఈ ఘనత సాధించింది. అందుకే ఇప్పుడు ఆమె అక్కడ 'స్ట్రాబెర్రీ గర్ల్'గా ఖ్యాతి పొందింది.

**ఇంటి పంటతో మొదలు**

గుర్లిన్ చావ్లాది బుందేల్‌ఖండ్ (ఉత్తరప్రదేశ్ దక్షిణాది ప్రాంతం)లో ఝాన్సీ. పూనెలో లా చదువుతోంది. లాక్‌డౌన్‌లో కాలేజీ మూతపడటంతో ఇంటికి చేరుకుంది. ఇంట్లో తండ్రి టెర్రస్ మీద ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు పండించడం గమనించి ఎలాగూ ఖాళీగా ఉంది కనుక తోటపనిలో పడింది. రసాయనాలు లేని తాజా కూరగాయలు ఇంట్లోనే దొరుకుతున్నాయి అని అర్థం చేసుకుంది. 'ఇలాంటి ఆరోగ్యకరమైన కూరగాయలు ఝాన్సీలో ప్రతి ఒక్కరూ తినే వీలు కల్పించాలి కదా' అని తండ్రితో అంది. తండ్రి 'అదంత సులభం కాదు తల్లీ' అని గుర్లిన్‌తో అనేవాడు.

స్ట్రాబెర్రీలను కోస్తున్న గుర్లీన్ చావ్లా

**మార్చిన స్ట్రాబెర్రీ**

ఒకరోజు గుర్లిన్ 20 స్ట్రాబెర్రీ మొలకలను తెచ్చి తన ఇంటి డాబా మీద ఉన్న తోటలో నాటింది. కోకోపీట్ ఉన్న మట్టికుండీలలో వాటిని వేసింది. 'ఇవి బతకవు' అని అందరూ అన్నారు. 'కాని ఆ మొక్కలు బతికాయి. ఇంకా ఆశ్చర్యంగా కాయలు కూడా కాశాయి. అవి సైజులు చిన్నగా, జ్యూస్ తక్కువగా ఉన్నా రుచిగా ఉన్నాయి. అరె... వీటిని పొలంలో ఎందుకు పండించకూడదు అనుకుంది గుర్లిన్. తండ్రితో పోరు పెట్టడం మొదలెట్టింది. తండ్రికి ఝాన్సీ దాపునే నాలుగున్నర ఎకరాల పొలం ఉంది. అందులో సేద్యం ఏమీ చేయడం లేదు. ఝాన్సీ ఉత్సాహం చూసి 'కావాలంటే అందులో ట్రై చెయ్' అన్నాడు తండ్రి. లాక్‌డౌన్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంది గుర్లిన్. 2020 అక్టోబర్‌లో సేంద్రియ పద్ధతి ద్వారా ఒకటిన్నర ఎకరాలో స్ట్రాబెర్రీ పంట వేసింది. ఈ విషయం రైతులకు వింత వార్త అయ్యింది. కాని గుర్లిన్‌కు తెలుసు.. తాను ఎలాగైనా విజయం సాధిస్తానని.

**పది వేల కిలోల దిగుబడ్...**

జనవరి నెల వచ్చేనాటికి స్ట్రాబెర్రీని పండించడంలో మెళకువలన్నీ తెలుసుకుంది గుర్లిన్. 'ఈ సీజన్‌లో పది వేల కిలోల దిగుబడిని ఆశిస్తున్నాను. ఇప్పుడు రోజూ కాయను కోసి మార్కెట్‌లో కిలో 250 రూపాయలకు అమ్ముతున్నాను' అని చెప్పిందామె. ఆమె పొలంలో స్ట్రాబెర్రీ కాయ పెద్దదిగా కాయడమే కాదు రంగులో, జ్యూస్‌లో మరింత ఫలవంతంగా ఉంది. 'రైతులు ఒక పంట ఒకే పద్ధతిలో పోకుండా భిన్నంగా ఆలోచిస్తే ఇలాంటి విజయాలు సాధించవచ్చు' అని కూడా గుర్లిన్ అంది. అంతే కాదు ఒకవైపు స్ట్రాబెర్రీ వేసి మరోవైపు మిగిలిన మూడు ఎకరాల్లో ఆమె సేంద్రియ పద్ధతిలో బెంగళూరు మిర్చి, టొమాటో, కాలిఫ్లవర్ పండిస్తోంది. 'చదువుకున్న యువత కూడా సేద్యం చేయడానికి ఆసక్తిగా ఉంది. కాకపోతే ప్రభుత్వం నుంచి వారికి సపోర్ట్ కావాలి' అని గుర్లిన్ అంది.

**స్ట్రాబెర్రీ అంబాసిడర్**

జనవరి 16 నుంచి ఝాన్సీలో 'స్ట్రాబెర్రీ ఫెస్టివల్' జరుగుతోంది. ప్రభుత్వమే దానిని నిర్వహిస్తోంది. బుందేల్‌ఖండ్ ప్రాంతంలో స్ట్రాబెర్రీని ప్రోత్సహించడానికి చేస్తున్న ఈ ఉత్సవానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ గుర్లిన్‌ను 'స్ట్రాబెర్రీ అంబాసిడర్'గా ప్రకటించారు. అంతే కాదు ప్రధాని మోడి తన మన్ కీ బాత్‌లో గుర్లిన్‌ను ప్రస్తావించారు. దాంతో గుర్లిన్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. భవిష్యత్తులో ఈమె కథా ఒక బయోపిక్ అయినా ఆశ్చర్యపోవాల్సింది లేదు.

## ఐస్‌క్రీమ్ తింటే ప్రయోజనాలు



చిన్న పిల్లల నుంచి పెద్దవారికి వరకు ఐస్‌క్రీమ్‌ను ఇష్టపడని వారు ఉండరు. కొంతమంది మాత్రం శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుతుందనో, మధుమేహం వస్తుందనో ఐస్‌క్రీమ్ తినడం మానేస్తూ ఉంటారు. కానీ ప్రత్యేక సందర్భాల్లో మితంగా ఐస్‌క్రీమ్ తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఐస్‌క్రీమ్ తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం...

పాలు, క్రీమ్, చక్కెర కలిపి తయారుచేసే ఐస్‌క్రీమ్‌లో ఎ విటమిన్, కొలిన్ అధికంగా ఉంటాయి. వీటివల్ల కంటిచూపు మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా పని చేస్తుంది. శరీరానికి కాల్షియం, జింక్, పొటాషియం, అయొడిన్, మెగ్నీషియం, పాస్ఫర్‌సలాంటి పోషకాలుబీ బి, డి, ఇ విటమిన్లతోపాటు ప్రోటీన్లు కూడా లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తక్షణ శక్తిని అందిస్తాయి.

భోజనం తరవాత ఐస్‌క్రీమ్ తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎముకలు, దంతాలు, చిగుళ్లు బలపడతాయి. తగినంత తేమ అంది చర్మం మృదువుగా మారుతుంది. నిర్జలీకరణ సమస్యలు రావు.

ఐస్‌క్రీమ్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఐస్‌క్రీమ్ తిన్నప్పుడు దానిలోని చక్కెర వేగంగా రక్తంలోకి చేరలేదు. శరీరం బరువు పెరగదు. ఐస్‌క్రీమ్ తినడం వల్ల ఒత్తిడి, చిరాకు, అసహనం తొలగి మానసిక ఆనందం కలుగుతుంది. ఇది మంచి ప్రో బయోటిక్ పదార్థం. ఇందులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. అందుకే ఐస్‌క్రీమ్ తిన్న వెంటనే నీరసం, నిస్సత్తువ తగ్గి చురుకుగా అనిపిస్తుంది.





నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

హైదరాబాద్
11
శుక్రవారం
27 । జూన్ । 2025


## 700 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

**ముంబై-నవభూమి:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లబడిన నేపథ్యంలో ఏర్పడిన సానుకూలతల నడుమ మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు జోరుగా సాగడంతో ఈక్విటీ మార్కెట్ సూచీలు ఒక శాతం మేరకు దూసుకుపోయాయి. సెన్సెక్స్ 700.40 పాయింట్ల లాభంతో 82,755.51 వద్ద ముగియగా నిఫ్టీ 200.40 పాయింట్ల లాభంతో 25,244.75 వద్ద క్లోజయింది. మార్కెట్ లాభాల్లో ముగియడం వరుసగా ఇది రెండో రోజు. ఎక్స్ఛేంజిల వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు మంగళవారం రూ.5,266.01 కోట్ల విలువ గల షేర్లు విక్రయించగా దేశీయ సంస్థలు రూ.5,209.60 కోట్ల విలువ గల షేర్లు కొనుగోలు చేశాయిఎస్‌బీఐ నుంచి రూ.25,000 కోట్ల క్యూఐపీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఈ ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబరులో రూ.25,000 కోట్ల మొత్తాన్ని క్యూఐపీ ద్వారా సమీకరించనుంది. 2017లో జారీ చేసిన రూ.15,000 కోట్ల క్యూఐపీ తర్వాత ఎస్‌బీఐ ఇంత పెద్ద క్యూఐపీ జారీ చేయడం ఇదే మొదటిసారి. యూనియన్ బ్యాంక్ రూ.6 వేల కోట్ల సమీకరణ: ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యాపార వృద్ధి కోసం ఈక్విటీ, రుణపత్రాల రూపంలో రూ.6,000 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది.

## వాష్‌జి1 - తడి, పొడి శుభ్రత ఒకేసారి



**న్యూఢిల్లీ-నవభూమి:** వెట్ క్లీనింగ్ అలవాట్లు, ప్రవర్తనలు, ప్రజలు తమ వెట్ క్లీనింగ్ పరికరాలతో ఎదుర్కొంటున్న చిరాకులతో పాటు, మనం ఆశించే పరిశుభ్రమైన ఇళ్లను అందించేలా మన ఉత్తమ ఉద్దేశ్యాలను ఎందుకు సాధ్యం కావడం లేదు అనే అంశంపై సమగ్ర దర్యాప్తు చేసి డైసన్ తన మొదటి గ్లోబల్ వెట్ క్లీనింగ్ స్టడీ ఫలితాలను ప్రకటించింది. భారతీయ గృహాలు తరచూ శుభ్రం చేస్తున్నప్పటికీ, ప్రస్తుతం వినియోగిస్తున్న పరికరాలు, అలవాట్లు ఇళ్లను శుభ్రంగా కాకుండా తక్కువ పరిశుభ్రంగా మారుస్తున్నాయని గ్లోబల్ అధ్యయనం తేటతెల్లం చేసింది. కఠినమైన ఫ్లోర్లు భారతీయ ఇళ్లలో ఆధిపత్యం చెలాయిస్తుండగా, 94.5% మంది ప్రజలు టైల్స్, రాయి లేదా కలపతో చేసిన ఫ్లోరింగ్‌ను కలిగి ఉన్నారని అధ్యయనం ద్వారా గుర్తించారు- ఇవి ధూళిని సులభంగా ఆకర్షించే, తరచుగా తడి శుభ్రపరచడం అవసరమయ్యే పదార్థాలు. అయితే, సాంప్రదాయ మాప్‌లు, బకెట్లు, వస్త్రాలతో సహా శుభ్రపరిచేందుకు అనుసరిస్తున్న ప్రముఖ పద్ధతులు ధూళిని తొలగించడం కన్నా, వ్యాప్తి చేస్తున్నాయి అని అధ్యయనం ద్వారా వెల్లడైంది. దక్షిణ కొరియా లేదా ఆస్ట్రేలియా మాదిరిగా కాకుండా, వెట్ క్లీనింగ్ అనేది అప్పుడప్పుడు లేదా నిర్దిష్ట గందరగోళాలకు మరింత రియాక్టివ్‌గా జరిగే భారతదేశంలో, వెట్ క్లీనింగ్ రోజువారీ దినచర్యలో భాగం. సంప్రదాయ విధానాల్లో తడి గచ్చును శుభ్రపరిచే పద్ధతులు పలు భారతీయ నివాసాలకు అత్యంత ఇష్టపడే ఎంపికగా మిగిలిపోయాయి. మాప్‌లు, వస్త్రం లేదా వెగ్ స్వీపర్‌లను నిరంతరం వినియోగిస్తున్నారు. అయినప్పటికీ, వాటికి ప్రజాదరణ ఉన్నప్పటికీ, ఈ సాధనాలు తమదైన సొంత సవాళ్లను తెస్తాయి: ప్రతి 3 మంది భారతీయులలో 1 మంది తడి శుభ్రపరచడం చాలా సమయం తీసుకుంటుందని అంటున్నారు. వాస్తవానికి, 75% మంది తమ శుభ్రపరిచే దినచర్యలకు ఒక గంటకు పైగా గడుపుతారు. దాదాపు 35 నిమిషాలు వెట్ క్లీనింగ్ ఫ్లోర్లకు కేటాయించారు.


అంతేకాకుండా, మాప్‌లు, తడి వస్త్రాలు వంటి సాధారణ సాధనాలు పెద్ద లేదా ఘనమైన శిథిలాలను తీయడానికి కష్టపడతాయి. తరచుగా బ్రూమింగ్, మాపింగ్‌ను వేర్వేరు దశల్లో చేయవలసి ఉంటుంది. ఇవి శుభ్రపరిచే సమయాన్ని రెట్టింపు చేస్తుంది. బిజీగా ఉండే పట్టణ నివాసాలకు, ఈ పొడిగించిన సమయ నిబద్ధత డ్రై వెట్ క్లీనింగ్‌ను సజావుగా కలిపే మరింత సమర్థవంతమైన పరిష్కారం అవసరాన్ని నొక్కి చెబుతుంది. దుమ్ము తడి శాస్త్రంలో దశాబ్దాల నైపుణ్యాన్ని మిళితం చేస్తూ, డైసన్ వాష్‌జి1ను డైసన్ పరిచయం చేసింది. ఇది దాని మొట్టమొదటి అంకితమైన వెట్ ఫ్లోర్ క్లీనర్, ఇది పరిశుభ్రమైన, కాళ్లకు చెప్పులు లేకుండానే శుభ్రం చేసేలా తయారు చేశారు. తడి పొడి చెత్త రెండింటినీ ఒకే సారి తొలగించడాన్ని చేసేలా రూపొందించబడిన డైసన్ వాష్‌జి1™ హైడ్రేషన్, అబ్జార్షన్, వెలికితీత సాంకేతికతలను మిళితం చేసి చిందిన నీరు, మొండి మరకలు, వెంట్రుకలను కూడా తీసుకుంటుంది. అదే సమయంలో మరింత పరిశుభ్రమైన నిర్వహణ కోసం చెత్తను ఆటోమేటిక్‌గా వేరు చేస్తుంది. దాని ప్రధాన భాగంలో రెండు కౌంటర్-రొటేటింగ్, అధిక అబ్జార్షన్ మైక్రోఫైబర్ రోలర్లు ఉన్నాయి. ఇవి అన్ని వైపులా శుభ్రపరుస్తాయి. వేగవంతమైన, మరింత క్షుణ్ణంగా లోతైన శుభ్రతను అందిస్తాయి. యంత్రం 30% తక్కువ పాస్‌లలో మరకలను తొలగిస్తుంది. సాంప్రదాయ మాపింగ్‌తో పోలిస్తే ఫ్లోర్లను 80% వరకు వేగంగా ఆరబెట్టడానికి వీలు కల్పిస్తుంది.

## జియో నా జీవితంలోనే అతిపెద్ద రిస్క్



**న్యూఢిల్లీ-నవభూమి:** రిలయన్స్ జియో ద్వారా 2016లో టెలి కం రంగంలోకి పునఃప్రవేశించడం తాను జీవితం తీసుకున్న అతిపెద్ద రిస్క్ అని ముకేశ్ అంబానీ అభివర్ణించారు. ఒకవేళ విశ్లేషకులు అంచనా వేసినట్లు రిలయన్స్ జియో ఆర్థికంగా విఫలమైనప్పటికీ, భారత్‌ను డిజిటలీకరించడంలో పోషించిన పాత్రకుగాను కంపెనీ ఇప్పటికీ విలువైనదిగా ఉండేదన్నారు. అంతర్జాతీయ కన్సల్టింగ్ సేవల దిగ్గజం 'మెకిన్సే అండ్ కో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంబానీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో 4జీ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వేల కోట్ల రూపాయల సొంత నిధులను పెట్టుబడిగా పెట్టిందన్నారు. జియో ప్రస్తుతం 47 కోట్లకు పైగా కస్టమర్లతో దేశంలోనే అతిపెద్ద టెలికం కంపెనీగా ఉంది. డీప్ టెక్ కంపెనీగా మారడమే లక్ష్యం: రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతి 3-5 ఏళ్లకోసారి వ్యాపారంలో ఆర్జించిన రాబడితో తిరిగి పెట్టుబడులు పెడుతుందని ముకేశ్ అంబానీ అన్నారు. అలాగే, డీప్ టెక్నాలజీ, ఆధునిక మాన్యుఫాక్చరింగ్ కంపెనీగా ఎదగాలన్నదే రిలయన్స్ లక్ష్యమని ఆయన అన్నారు. జియోహాట్‌స్టార్ కస్టమర్లు 30 కోట్లు: రిలయన్స్ ఇండస్ట్రీసకు చెందిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ మొత్తం చందాదారుల సంఖ్య 30 కోట్లకు చేరింది. ప్రపంచ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ చివరగా ప్రకటించిన 30.16 కోట్ల మంది కస్టమర్ల సంఖ్యకు చేరువైనట్లు కంపెనీ బుధవారం తెలిపింది.

## జీఆర్‌టీ జ్యువెలర్స్ గోల్డ్ ఫర్ ఆల్ ఆఫర్



**హైదరాబాద్-నవభూమి:** ఆభరణాల రిటైలింగ్ దిగ్గజం జీఆర్‌టీ జ్యువెల్లర్స్ తమ వినియోగదారుల కోసం మరో వినూత్న ఆఫర్‌ను ప్రకటించింది. అతి తక్కువ వేస్టేజ్ చార్జీల (వీఏ) ద్వారా వినియోగదారులు తాము నిర్దేశించుకున్న బడ్జెట్‌కు ఎక్కువ బంగా రం కొనుగోలు చేసేలా "గోల్డ్ ఫర్ ఆల్" పేరుతో ఈ ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఆఫర్‌లో వేస్టేజ్ చార్జీలు కేవలం 5 శాతం నుంచి ప్రారంభమవుతాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్ తెలిపారు.

ఈ ఆఫర్ ద్వారా తక్కువ ఖర్చులో కస్టమర్లకు ఆకర్షణీయమైన డిజైన్లను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కోసారి వారు పొందే అదనపు బంగా రం ఒక గ్రాము వరకు కూడా ఉంటుందన్నారు. తమ చేతిలోకి అదనంగా ఏదైనా డబ్బు వచ్చినట్టయితే భారతీయులకు బంగారం కొనడం సాంప్రదాయికంగా వస్తున్న ఆచారమని, బంగారం ధరలు ఎప్పుడెలా ఉంటాయో ఊహించడం కష్టంగా ఉన్న సమయంలో "గోల్డ్ ఫర్ ఆల్" తమ కస్టమర్లకు విలువను జోడిస్తుందని చెప్పారు.

# సిఆర్‌ఐ సోలార్‌కు 3 రాష్ట్రాల నుంచి భారీ ఆర్డర్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** సిఆర్‌ఐ పంప్స్ ఒక విభాగం పునరుత్పాదక ఇంధన - ఆధారిత నీటి పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న సిఆర్‌ఐ సోలార్, 6,894 సౌర పంపింగ్ సిస్టమ్ సరఫరా, వ్యవస్థాపన నెలకొల్పడం కోసం మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పంజాబ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి గణనీయమైన ఆర్డర్లను సంపాదించింది, వీటి మొత్తం విలువ ?210 కోట్లుగా ఉంది. ప్రతిష్టాత్మకమైన ఈ ఆర్డర్లు భారతదేశ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పునరుత్పాదక ఇంధన వ్యవసాయ ఉత్పాదకత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి చేయూత ఇవ్వడంలో సిఆర్‌ఐ పెరుగుతున్న పాత్రను ఈ నిమగ్నతలు నొక్కి చెబుతున్నాయి. సిఆర్‌ఐ సోలార్, కచ్చితత్వం నాణ్యత భరోసాతో పెద్ద ఎత్తున సౌర నీటి పంపింగ్ ప్రాజెక్టులను అమలు చేయడంలో తన విస్తృత నైపుణ్యాన్ని వెలికితీసి ఉపయోగించుకుంటుందగా సంబంధిత ఏజెన్సీల సమయరేఖలకు అనుగుణంగా ప్రాజెక్టు విస్తరణ మొదలవుతుంది. ఈ గణనీయమైన మైలురాయి గురించి వ్యాఖ్యానిస్తూ, సిఆర్‌ఐ గ్రూప్ ఛైర్మన్ జి. సౌందరరాజన్ ఇలా అన్నారు: "భారతదేశంలోని గ్రామీణ వ్యవసాయ సంబంధిత సన్నివేశాలలో పరిశుభ్రమైన, నమ్మదగిన సుస్థిరమైన నీటి ప్రాప్యతను కల్పించడంలో సిఆర్‌ఐ అకుంఠితమైన నిబద్ధతను ఈ ఏకీకృత సాధన ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలకు అతీతంగా ముందుకు వెళతాయి - అవి గ్రామీణ శ్రేయస్సు, ఇంధన సామర్థ్యం పర్యావరణ బాధ్యతకు దోహదకారులు అవుతాయి. భారతదేశం తన స్వచ్ఛ ఎనర్జీ ఎజెండాను కొనసాగిస్తూ ఉన్నందువల్ల, సిఆర్‌ఐ సోలార్, వినూత్నఆవిష్కరణ ప్రభావంతో ముందుండి నడిపించడానికి సిద్ధంగా ఉంది" అన్నారు.

భారతదేశ వ్యాప్తంగా 181,000 కి మించిన సౌర పంపింగ్ వ్యవస్థలు ఐఓటీ ఆధారిత చక్కని పరిష్కారాలను ప్రారంభించడంతో, సిఆర్‌ఐ పంప్స్ ఇంధన-సమర్థవంతమైన సుస్థిరమైన నీటి యాజమాన్య పరిష్కారాల పరివర్తనకు ఆధిపత్యం వహిస్తూనే ఉంది. ఈ చొరవ కార్యక్రమాలు 6,100 మిలియన్ యూనిట్లకు పైగా ఎనర్జీ ఆదాకు దోహదపడ్డాయి 4.80 మిలియన్ టన్నులకు పైగా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను నివారించడంలో సహాయపడుతూ పర్యావరణ సారధ్యానికి సిఆర్‌ఐ నాయకత్వాన్ని బలోపేతం చేశాయి. ప్రభుత్వ నేతృత్వంలోని స్వచ్ఛ ఎనర్జీ చొరవలకు కంపెనీని విశ్వసనీయమైన భాగస్వామిగా ఉంచుతున్న సిఆర్‌ఐ సోలార్ అందజేతలలో అధిక సామర్థ్యం గల సోలార్ పంపింగ్ సిస్టమ్‌లు, తెలివైన రిమోట్ పర్యవేక్షణ సమీకృతమైన విక్రయానంతర సేవ ఉన్నాయి.

**సిఆర్‌ఐ పంప్స్ గురించి**

1961లో స్థాపించబడిన సిఆర్‌ఐ పంప్స్, సమీకృతమైన ద్రవ యాజమాన్య పరిష్కారాలలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటిగా ఉద్భవించింది. నిబద్ధత, విశ్వసనీయత వినూత్న ఆవిష్కరణల మూల విలువలకు ప్రాతినిధ్యం వహిస్తూ, సిఆర్‌ఐ సుస్థిరమైన రీతిలో పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచించే ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ కస్టమర్-కేంద్రీకృత వినూత్న ఆవిష్కరణలను స్థిరంగా అందజేస్తోంది.

కంపెనీ విస్తారమైన ఉత్పాదనా పని విభాగము పంపులు, మోటార్లు, తో నడిచే పంపులు కంట్రోలర్లు, సోలార్ పంపింగ్ సిస్టమ్స్, పైపులు, వైర్లు కేబుల్స్‌తో సహా 9,000 మోడళ్లను కలిగి ఉంది. అంతర్జాతీయంగా బలమైన ఉనికితో, సిఆర్‌ఐ ఉత్పత్తులు 30,000 కి మించి ఔట్‌లెట్లు కలిగిన విస్తారమైన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా 120 కి పైగా దేశాలలో అందుబాటులో ఉన్నాయి ప్రపంచవ్యాప్తంగా 1,500 సేవా కేంద్రాల బలమైన సేవా వ్యవస్థచే మద్దతు అందించబడుతున్నాయి.

సిఆర్‌ఐ పంప్స్ ఇంజనీరింగ్ చతురత భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతికతా మంత్రిత్వ శాఖచే గుర్తింపు పొంది, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పరిశోధన అభివృద్ధి స్థావరం అయిన ఫ్లూడిన్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ చే చేయూత ఇవ్వబడుతోంది. ఈ కేంద్రం నిరంతర ఆవిష్కరణలను పెంపొందిస్తూ, సిఆర్‌ఐ ఫ్లూయిడ్ టెక్నాలజీలో ముందువరుసలో ఉండటానికి వైవిధ్యమైన పరిశ్రమ రంగాలకు తెలివైన, సమర్థవంతమైన భవిష్యత్తుకు తయారుగా ఉన్న పరిష్కారాలను అందించడానికి వీలు కల్పిస్తోంది. శ్రేష్ఠత సుస్థిరత్వం పట్ల కంపెనీ నిబద్ధత అనేది 22 ఇంజనీరింగ్ ఎగుమతి ప్రోత్సాహక మండలి అవార్డులు భారత ప్రభుత్వం నుండి 8 జాతీయ ఎనర్జీ పరిరక్షణ అవార్డుల ద్వారా గుర్తించబడింది. సిఆర్‌ఐ పంపులు నీరు మురుగునీరు, సౌరశక్తి, ప్రాసెస్ పరిశ్రమలు, మురుగునీటి వ్యర్థ ఉద్గారాల శుద్ధి కర్మాగారాలు, అగ్నిమాపక, మెటల్ మైనింగ్, ఆహారం పానీయాలు, వ్యవసాయం నివాసం వంటి విభిన్న రంగాలకు సేవలు అందిస్తున్నాయి.

## ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ -ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్యాంకష్యూరెన్స్ భాగ్యస్వామ్యం

**న్యూఢిల్లీ-** వినియోగదారులకు అత్యధిక ఆర్థిక భద్రతతో సాధికారతను అందించే ఉద్దేశముతో, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎఫ్‌బి) ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈరోజు తమ బ్యాంకష్యూరెన్స్ భాగస్వామ్యాన్ని ప్రకటించయి. ఈ భాగస్వామ్యము ద్వారా ఎడెల్విస్ లైఫ్ సమగ్ర జీవిత బీమా పరిష్కారాలను బ్యాంక్ విస్తృతమైన కస్టమర్ బేస్ యాక్సెస్ చేయగలుగుతుంది. ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యానికి సంతోషిస్తూ, మురళి వైద్యనాథన్, సీనియర్ ప్రెసిడెంట్ కంట్రీ హెడ్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఇలా అన్నారు, "ఈక్విటాస్ వద్ద మేము వినియోగదారులకు అందించే విలువను పెంచే దృఢమైన భాగస్వామ్యాల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాము. మా సేవింగ్ ఉత్పత్తుల శ్రేణిని విస్తరిస్తూ, మేము ఓపెన్ మార్కెట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా మా వినియోగదారులకు బీమా కవరేజ్‌ను అందించుటకు థర్డ్-పార్టి ప్రొవైడర్స్ తో చేయికలుపుతున్నాము. ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో కలిసి మేము రక్షణ, సేవింగ్స్, ఎండోమెంట్ మొదలైన విభిన్న ప్రణాళికలు ఉండే సేవలను అందిస్తాము. ఈ భాగస్వామ్యము ద్వారా వినియోగదారులు తమ ఆర్థిక శ్రేయస్సుకు తోడ్పడే విస్తృత శ్రేణి ఆర్థిక సేవలను అందిస్తాము."అనూప్ సేథ్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్, మాట్లాడుతూ, "ఈ భాగస్వామ్యము దక్షిణ ప్రాంత మార్కెట్లలో మా ఉనికిని బలోపేతం చేసుంది, తద్వారా మేము మరింత ఎక్కువమంది వినియోగదారులకు వారి వారి కలలు ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడిన పరిష్కారాలను అందించగలుగుతాము. మేము చేసే ప్రతి పనిలో ఉండే విలువలు కలిగిన - వినియోగదారుడి ప్రాధాన్యత సలహా సహకారం అందించాలనే మా ఉద్దేశాలను పంచుకునే ఒకే-రకమైన ఆలోచనలు కలిగిన సంస్థతో కలిసి పనిచేయడం మాకెంతో గర్వకారణం."తన బహుళ-ఉత్పత్తి వ్యూహములో భాగంగా, సేవింగ్స్, పెట్టుబడులు రక్షణలను ఒకేచోట చేర్చే సంపూర్ణ ఆర్థిక పరిష్కారాలను అందించాలనే ఈక్విటాస్ ఎస్ఎఫ్‌బి ఉద్దేశాలకు ఈ భాగస్వామ్యం ప్రాధాన్యతను ఇస్తుంది. ఈనాటి తెలివైన పొదుపరుల కొరకు తయారుచేయబడిన ఈ ఆఫర్స్ సంపద సృష్టిని ఆవశ్యక ఆర్థిక భద్రతతో కలుపుతాయి వినియోగదారుడి భవిష్యత్ జీవిత లక్ష్యాలతో సజావుగా సమలేఖనం చేస్తాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ కలిసి తమ వినియోగదారులకు రక్షణ, సంపద సృష్టి ఉత్తమమైన బీమా సలహాలను అందించుటకు ఒక శక్తివంతమైన ఎకోసిస్టమ్ రూపొందించుటకు సిద్ధంగా ఉన్నాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ గురించి..భారతదే శములో ఉన్న అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్ లో ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి. ఒక కొత్త-తరం బ్యాంక్ గా, మేము, అధికారిక ఫైనాన్సింగ్ కు పరిమిత ప్రాప్యత కలిగిన, అలాగే ధనికులు అయిన, చిన్న - మధ్య తరహా సంస్థలు (ఎస్ఎంఈలు) కార్పొరేట్స్ వంటి మా వినియోగదారుల అవసరాలను నెరవేర్చుటకు తయారుచేయబడిన ఉత్పత్తులు సేవలను అందిస్తాము. గ్రాన్యులార్ డిపాజిట్లు 'డబ్బుకు విలువ' ద్వారా ఆధారితమై 'అట్టడుగున ఉన్నవారి' పెరుగుతున్న ఆకాంక్షలను నెరవేర్చుటకు ఉత్పత్తులను తయారుచేస్తూ సుస్థిరమైన మా వ్యూహము అన్‌బ్యాంక్డ్ అండర్‌బ్యాంక్డ్ సూక్ష్మ చిన్నతరహా వ్యవస్థాపకులకు క్రెడిట్ అందించడముపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

# కోల్గేట్ ఓరల్ హెల్త్ ఉద్యమం

**న్యూఢిల్లీ-నవభూమి:** కోల్గేట్-పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ నోటి ఆరోగ్య సంరక్షణ విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యాన్ని, ఓరల్ హెల్త్‌ను మెరుగుపరచేందుకు లోతైన నిబద్ధతతో ఉంది. భారతదేశంలో దాదాపు 100% కుటుంబాలు టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ, సరైన నోటి సంరక్షణ విధానాలను అలవర్చుకునేందుకు ఒక అవకాశాన్ని అందిస్తూనే ఉంది. టూత్‌పేస్ట్‌ను వినియోగించే ప్రతి ఒక్కరూ సరైన నోటి సంరక్షణ విధానాన్ని తప్పనిసరిగా అనుసరించవలసి ఉంటుంది. ఇది లోతైన, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలతో సరళమైన, చవకైన రోజువారీ అలవాట్లను పెంపొందించుకోవడం గురించి వివరిస్తుంది. 90%లి భారతీయులు దంత సమస్యలను ఎదుర్కొంటుండగా, 9% మంది మాత్రమే క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సందర్శిస్తున్నారు కనుక, ఈ క్లిష్టమైన సమస్య చుట్టూ చర్చ ప్రారంభించడం, అర్థవంతమైన చర్యను రూపొందించడం అత్యవసరం. ప్రస్తుత ప్రవర్తన, ఆదర్శం మధ్య ఉన్న అవగాహన అంతరాన్ని తగ్గించేందుకు కోల్గేట్ నవంబర్ 2024లో ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌ను ప్రారంభించింది- లక్షలాది మంది భారతీయులకు సాధికారత కల్పించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ చేసిన ఈ ప్రయత్నం, వారి మొబైల్ ఫోన్ల ద్వారా వారి నోటి ఆరోగ్యాన్ని పరీక్షించుకునేందుకు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ భాగస్వామ్యంతో 50,000 మంది దంతవైద్యుల నెట్‌వర్క్ ద్వారా ఉచిత దంత పరీక్షలను చేయించుకునుందుకు వీలు కల్పించింది. లి2019లో కాంటార్ చేసిన డెంటల్ క్యాంప్ అధ్యయనంకోల్గేట్ ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌లో భాగంగా, 700 కన్నా ఎక్కువ జిల్లాలను కవర్ చేసే 18,000ం పిన్ కోడ్‌ల నుంచి దేశవ్యాప్తంగా 4.5 మిలియన్లకు పైగా భారతీయులు తమ నోటి ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. ఇంకా, వారిలో 1/6వ వంతు మంది దంతవైద్యులను స్క్రీనింగ్ తర్వాత సందర్శించారు. తద్వారా ఈ ఉద్యమం భారతీయులను తదుపరి చర్య వైపు ఎలా విజయవంతంగా నడిపించిందో ప్రతిబింబిస్తుంది. అదనంగా, దేశవ్యాప్తంగా కొనసాగిన ఉద్యమం భారతదేశ నోటి ఆరోగ్యంపై కార్యాచరణ మేధస్సును అందించింది. అత్యవసర శ్రద్ధను, జోక్యం అవసరమయ్యే కీలక రంగాలను హైలైట్ చేసింది. ఈ పరిశోధనలు దేశంలో నోటి ఆరోగ్య సంరక్షణ ప్రయత్నాల భవిష్యత్తును రూపొందిస్తాయి. కోల్గేట్ ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌లో వినియోగదారుల భాగస్వామ్యం ఆధారంగా, భారతదేశ సగటు ఓరల్ హెల్త్ స్కోర్ 5.0కి 2.6. ఓరల్ హెల్త్ స్కోర్ అనేది దంతాల్లో రంధ్రాలు, చిగుళ్ల సమస్యలు, మరకల ప్రమాదాన్ని అంచనా వేయడం ద్వారా ఒక వ్యక్తి నోటి ఆరోగ్యంపై శక్తివంతమైన, వ్యక్తిగతీకరించిన ఇన్‌సైట్‌ను అందిస్తుంది. అధిక ఓరల్ హెల్త్ స్కోర్‌లను సాధించే భారతీయులలో ఒక సాధారణ అంశం ఏమిటంటే వారు నిర్దిష్ట ఆరోగ్యకరమైన పద్ధతులకు కట్టుబడి ఉండటం. వీటిలో రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడం, కెఫిన్, చక్కెర పానీయాల వినియోగం నియంత్రించడం, ఆరోగ్యకరమైన, పోషకాలున్న ఆహారం తినడం పొగాకును నివారించడం ఉన్నాయి.

భారతదేశ ఓరల్ హెల్త్ ల్యాండ్‌స్కేప్ ఇక్కడ ఉంది: 41% మంది వ్యక్తులు కావిటీస్ ప్రమాదాన్ని ఎక్కువగా ఎదుర్కొంటుండగా, 44% మంది చిగుళ్ల సమస్యలు, 14% మంది దంతాలపై మరకలతో ఇబ్బంది పడుతున్నారు.

72% మంది భారతీయులు కనీసం ఒక నోటి ఆరోగ్య సమస్యకు అధిక ప్రమాదంలో ఉన్నారు. అయితే 4% మంది ఈ మూడింటితో (కావిటీస్, చిగుళ్ల సమస్యలు, దంతాల మరకలు) సమస్య ఎదుర్కొంటున్నారు. దంత వైద్య పరీక్షలు చేయించుకున్న 4.5 మిలియన్ల భారతీయులలో 10% మంది మాత్రమే 5/5 దంత ఆరోగ్య స్కోరును పొందారు. ఈ పోకడలు వయస్సు గ్రూపులు, ప్రాంతాల ఆధారంగా మారుతూ ఉంటాయి: 50 ఏళ్లు పైబడిన భారతీయులలో 60% కన్నా ఎక్కువ మంది చిగుళ్ల సంబంధిత సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉంది.

తూర్పు భారతదేశం పొగాకు వాడకంతో ముడిపడి ఉన్న దంతాల మరకలు ఎక్కువగా ఉన్నాయని తేటతెల్లం చేసింది.

కేరళ, జార?ండ్ రాజస్థాన్‌లలో కావిటీస్ ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ దంత వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో 50% కన్నా ఎక్కువ మంది అధిక ప్రమాదంలో ఉన్నట్లు వెల్లడైంది. రెండు ముఖ్యమైన జనాభాలలో కావిటీస్‌కు అధిక దుర్బలత్వం: 3-12 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలలో 50% 64 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులలో 72%. ఈ గ్రూపులకు ప్రత్యేక శ్రద్ధ లక్ష్య నివారణ సంరక్షణ అవసరం.

## నాణ్యతకు భరోసా : బ్రాండెడ్ టీ ప్యాకేజీలను కొనుగోలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు




**చెన్నై-నవభూమి:** టీ కేవలం పానీయం కంటే ఎక్కువ ఇది ఒక సాంస్కృతిక అనుభవం, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభవం పునరుజ్జీవనాన్ని అందించే ఆచారం. టీ వినియోగంలో నాణ్యత ప్రాముఖ్యతను అతిగా చెప్పలేము, ఎందుకంటే ఇది పానీయం రుచి, వాసన మొత్తం ఆనందాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. ఆరోగ్యం సంక్షేమం పై పెరుగుతున్న అవగాహనతో, వినియోగదారులు పరిమాణం కంటే నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. బ్రాండెడ్ టీ ప్యాకేజీలను ఎంచుకోవడం అనేది నాణ్యతను నిర్ధారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. టీ నాణ్యతను కాపాడుకోవడంలో ప్యాకేజింగ్ కీలక పాత్ర పోషిస్తుంది, కాలక్రమేణా టీ రుచి తాజాదనాన్ని కాపాడుతూ బాహ్య కలుషితాల నుండి కాపాడుతుంది.

"బ్రాండెడ్ టీ" అంటే ఏమిటి?..హైగ్రోస్కోపిసిటీ, ఆక్సీకరణం, శోషణం, త్వరగా పాడవడం వైవిధ్యం వంటివి టీ లక్షణాలు, కాలుష్యాన్ని నిరోధించడానికి పర్యావరణ మార్పుల వల్ల ఏర్పడే క్షీణతను తగ్గించడానికి ప్యాకేజింగ్ అవసరం. బ్రాండెడ్ టీ అనేది బాగా తెలిసిన గుర్తింపు పొందిన పేరుతో విక్రయించబడే టీని సూచిస్తుంది, తరచుగా నాణ్యత స్థిరత్వం నిర్దిష్ట ప్రమాణాలతో ఇది అందించబడుతుంది. ఈ బ్రాండ్‌లు సమర్థించదగిన ఖ్యాతిని కలిగి ఉంటాయి, కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలకు కట్టుబడి ఉండేలా చేస్తాయి. టీ పరిశ్రమలో, అత్యుత్తమమైన టీ ఆకులను ఎంచుకోవడం, పరిశుభ్రమైన ప్రాసెసింగ్ పరిస్థితులను నిర్వహించడం టీ సరైన స్థితిలో వినియోగదారునికి చేరుతుందని నిర్ధారించడానికి అధునాతన ప్యాకేజింగ్ సాంకేతికతలను ఉపయోగించడం వంటి ప్రామాణిక పద్ధతులు ఉన్నాయి.

బ్రాండెడ్ టీ కంపెనీలు సాధారణంగా అధిక-నాణ్యత ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన నిర్దిష్ట ప్రాంతాల నుండి తమ టీ ఆకులను ఎంచుకుంటాయి. ఈ కంపెనీలు తరచుగా టీ ఎస్టేట్‌లతో దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉంటాయి, ప్రీమియం టీ ఆకుల స్థిరమైన సరఫరాను నిర్ధారిస్తాయి. అంతేకాకుండా , బ్రాండెడ్ టీ ఉత్పత్తి వివిధ దశలలో-ప్లకింగ్ ప్రాసెసింగ్ నుండి ప్యాకేజింగ్ పంపిణీ వరకు కఠినమైన నాణ్యత తనిఖీలకు లోనవుతుంది. నాణ్యతకు సంబంధించిన ఈ నిబద్ధత, రుచిలో స్థిరత్వం లేకుండా ప్యాకేజీలో కాకుండా విడిగా విక్రయించే టీకు భిన్నంగా బ్రాండెడ్ టీని సెట్ చేస్తుంది.

**బ్రాండెడ్ టీ ప్యాకేజీల ప్రయోజనాలు**

**1. రుచిలో స్థిరత్వం**

బ్రాండెడ్ టీని కొనుగోలు చేయడం ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి రుచిలో స్థిరత్వం. టీ ప్రేమికులు వివిధ ప్రాంతాలు ప్రాసెసింగ్ పద్ధతుల నుండి రుచిలో సూక్ష్మమైన సూక్ష్మ నైపుణ్యాలను అభినందిస్తారు. బ్రాండెడ్ టీలు స్థిరమైన రుచి ప్రొఫైల్‌లను నిర్వహించడానికి ప్రసిద్ధి చెందాయి, ప్రతి కప్పు అదే ఆనందకరమైన అనుభవాన్ని అందజేస్తుందని నిర్ధారిస్తుంది. ఈ స్థిరత్వం జాగ్రత్తగా చేసే బ్లెండింగ్ నాణ్యత నియంత్రణ ప్రక్రియల ద్వారా సాధించబడుతుంది, ప్రతి బ్యాచ్ బ్రాండ్ ఏర్పాటు చేసిన రుచి ప్రొఫైల్‌తో సరిపోలుతుందని నిర్ధారిస్తుంది.

**2. నాణ్యత నియంత్రణ**

ప్రసిద్ధ టీ బ్రాండ్‌లు అత్యధిక ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యత నియంత్రణ పై భారీగా పెట్టుబడి పెడతాయి. ఇది పురుగుమందుల అవశేషాలు, కలుషితాలు మొత్తం ఆకు నాణ్యత కోసం తనిఖీలతో సహా పలు దశల పరీక్షలను కలిగి ఉంటుంది. బ్రాండెడ్ టీని కొనుగోలు చేయడం ద్వారా, వినియోగదారులు తాము తాగుతున్న టీ కఠినమైన పరిశీలనకు గురైందని బ్రాండ్ నిర్దేశించిన భద్రత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని విశ్వసించవచ్చు. ఆహార భద్రతపై ఆందోళన చెందుతున్న యుగంలో ఈ హామీ ప్రాథమికమైనది. 3. ట్రేస్బిలిటీ: బ్రాండెడ్ టీ మరొక ముఖ్యమైన ప్రయోజనం ట్రేస్బిలిటీ. అనేక టీ బ్రాండ్‌లు తమ టీ మూలం గురించి అంటే, అది పెరిగిన ప్రాంతం లేదా ఎస్టేట్ సమాచారాన్ని అందిస్తాయి, ఈ పారదర్శకత వినియోగదారులను సమాచారంతో కూడిన ఎంపికలను చేయడానికి ఉత్పత్తితో లోతైన సంబంధాన్ని పెంపొందించడానికి అనుమతిస్తుంది.

తోటల నుండి కప్పు వరకు టీ ప్రయాణాన్ని అర్థం చేసుకోవడం నమ్మకం ప్రామాణికత మూలకాన్ని జోడిస్తుంది,

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ శుక్రవారం 27, జూన్, 2025

# అభిమానులకు రష్మిక బంపరాఫర్.. నా కొత్త సినిమా టైటిల్ ఎంటో చెబితే మిమ్మల్ని కలుస్తా.!



నేషనల్ క్రష్ టాలీవుడ్ నటి రష్మిక మందన్నా తమ అభిమానులకు బంపరాఫర్ ప్రకటించింది. తన కొత్త సినిమా టైటిల్‌ను సరిగ్గా చెబితే తానే అభిమానులను స్వయంగా కలుస్తానని రష్మిక మందన ప్రకటించింది. ఈ సినిమాకు సంబంధించిన ఒక పోస్టర్‌ను విడుదల చేస్తూ ఈ విషయాన్ని పంచుకుంది ఈ భామ. ఈ పోస్టర్ చూస్తే.. రష్మిక ఇందులో వారియర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. పిరీయాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. అన్‌ఫార్ములా బ్యానర్‌పై ఈ సినిమా రాబోతుంది. ఇటీవల కుబేరా సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. ఛావాతో ఇప్పటికే ఈ ఏడాది సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు కుబేరతో మరో హిట్‌ను అందుకుంది.

నవచిత్ర



# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్



ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. తమన్నా ప్రియుడితో లింకప్ వార్తలపై నటి స్పందన దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మీ దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. 1862 కోట్ల ఆస్తులతో టాప్ 5 హీరోల్లో ఒకడు ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.



# సమంతకి ఇచ్చిన మాట మర్చిపోయిన త్రివిక్రమ్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత టాలీవుడ్ కి కాస్త దూరమై బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తుంది. సిటాడెల్ వెబ్ సీరీస్ తో అలరించిన సమంత అక్కడే మరో రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. ఐతే సమంత తెలుగులో ఛాన్స్ లు వచ్చినా చేయట్లేదా.. లేదా ఆమెను ఎవరు తీసుకోవట్లేదా అన్న క్లారిటీ లేదు. లాస్ట్ ఇయర్ అలియా భట్ జిగ్రా సినిమా తెలుగు ప్రమోషన్స్ లో త్రివిక్రం లాంటి వాళ్లు సమంత తెలుగులో వరుస సినిమాలు చేయాలని అన్నారు. ఆ టైం లో సమంత కూడా మీరు రాస్తే నేను నటిస్తానని చెప్పింది. సమంత నటిస్తానంటే తను రాస్తా అన్నట్టుగా అప్పుడు చెప్పారు. ఐతే సమంత కోసం త్రివిక్రం ఇచ్చిన మాట మర్చిపోయినట్టు ఉన్నాడు. గుంటూరు కారం తర్వాత త్రివిక్రం తీసే సినిమాల్లో అయినా సమంత ఉంటుందని అనుకున్నారు కానీ అలా జరగట్లేదు. త్రివిక్రం తీసిన సన్నాఫ్ సత్యమూర్తి, అ ఆ సినిమాల్లో సమంత నటించింది. సో త్రివిక్రం ఛాన్స్ ఇస్తానంటే సమంత కాదనే ఛాన్స్ లేదు కానీ.. ఆయనే సమంతకు సూటయ్యే పాత్ర ఇవ్వాలని అనుకుంటున్నాడు. సౌత్ సినిమాల్లో నటించాలన్న ఆలోచన లేని సమంత ఒకవేళ గురూజీ ఛాన్స్ ఇస్తానన్నా ఓకే అంటాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండ ఖుషి సినిమాలో నటించిన సమంత శుభం సినిమా తో సర్ ప్రైజ్ చేసింది. ఐతే శుభం సినిమా ఆమె నిర్మాణంలో వచ్చింది. ప్రొడ్యూసర్ గా సమంత మొదటి సినిమాతో సక్సెస్ అందుకుంది. ఇక ఆమె నిర్మాతగా కూడా వరుస ప్రాజెక్ట్ లు చేయాలని చూస్తుంది. కథానాయికగా సినిమాలు చేస్తూ నిర్మాతగా కూడా కొనసాగాలని చూస్తుంది సమంత. తెలుగులో ఒక్కటంటే ఒక్క ఆఫర్ రావట్లేదని ఫీల్ అవుతున్న సమంత త్రివిక్రం లాంటి వాళ్లు కూడా తనను పట్టించుకోవట్లేదని ఫీల్ అవుతుంది. బాలీవుడ్ లో అయితే సమంతకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లతో ఆమె అక్కడ స్టార్ రేంజ్ అందుకుంది. నటిగా వెబ్ సీరీస్ లతో తన కొత్త యాంగిల్ ని చూపిస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది సమంత. ఐతే వెబ్ సీరీస్ లతో కాదు అమ్మడు సినిమాలతో ఇంకాస్త ప్రభావం చూపించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.



# సీనియర్లలో బాలయ్య ఒక్కడే బ్యాలెన్స్!

సీనియర్ హీరోలంతా మల్టీస్టారర్ చిత్రాలు చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఓ స్టార్ హీరో చిత్రంలో మరో స్టార్ హీరో గెస్ట్ రోల్ పోషించడానికి కూడా ఆలోచించడం లేదు. ఇండస్ట్రీ ట్రెండ్‌కు తగ్గట్టు వాళ్లు మౌల్డ్ అవుతున్నారు. ఈ విషయంలో నాగార్జున, వెంకటేష్ ఎప్పటి నుంచో ముందులో ఉన్నారు. ఇటీవలే చిరంజీవి కూడా అందుకు సంసిద్దంగా ఉన్నట్లు వెల్లడించారు. తోటి స్టార్ హీరోల చిత్రాల్లో తాను సైతం కీలక పాత్రలకు సిద్దంగా ఉన్నట్లు రివీల్ చేసారు. ఈ విషయంలో కింగ్ నాగార్జున తనని ఎంతగానో ఇన్ స్పైర్ చేసారన్నారు. అలాగే ఓటీటీ సిరీస్‌లు కూడా చేయడానికి తాను సిద్దంగా ఉన్నట్లు వెల్లడించారు. దీంతో చిరంజీవి తెరపై ఎలా చూపించాలనుకున్నా? అందుకు ఆయన సిద్దంగానే ఉన్నట్లు అర్దమవుతుంది. బాలయ్య కూడా స్టార్ హీరోల చిత్రాల్లో గెస్ట్ పాత్రలు ఆఫర్ చేస్తే ఆయన నో చెప్పే అవకాశం లేదు. చిరంజీవితో కలిసి నటించడానికి తాను సిద్దంగా ఉన్నట్లు సంకేతాలు పంపించేసారు. ఆ సినిమాకు బోయపాటి దర్శకత్వం వహిస్తే ఆయన నోట నో అనే మాట రాదు. కానీ బాలయ్య నుంచి ఓ క్లారిటీ రావాలి. ఇంత వరకూ ఆయన ఓటీటీ సిరీస్‌ల గురించి స్పందించలేదు. వాటిలో నటించడానికి బాలయ్యకు అసక్తిగా ఉన్నారా? లేదా? అన్నది ఏ సందర్భంలోనూ రివీల్ చేయలేదు. కానీ ఆహా ఓటీటీ వేదికపై అన్ స్టాపబుల్ షోను మాత్రం హోస్ట్ చేస్తున్నారు. ఆ టాక్ షో అంత పెద్ద సక్సెస్ అయిందంటే కారణం బాలయ్య వల్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి బాలయ్య వెబ్ సిరీస్ ల్లోకి ఎంట్రీ ఇస్తే మామూలుగా ఉండదు. ఫ్యాన్స్ లో పూనకాలే. దర్శకులు ఆయనలో కొత్త కోణాన్ని కూడా ఆవిష్కరించడానికి అవకాశం ఉంటుంది. మిగతా ముగ్గురు సీనియర్ స్టార్లకంటే కూడా బాలయ్య ఓటీటీలో ఇంకా గొప్ప సక్సెస్ సాధించే అవకాశం ఉంటుంది.

# ఆ లిస్ట్‌లో సూపర్ స్టార్, గ్లోబల్ స్టార్ లేరు



టాలీవుడ్‌లో ఒకప్పుడు లేని సీక్వెల్స్ ట్రెండ్ ఈ మధ్య బాగా ఎక్కువైపోయింది. ఒక సినిమా హిట్ అవకముందే ఆ సినిమా సక్సెస్ పై నమ్మకంతో దానికి సీక్వెల్స్ ను అనౌన్స్ చేసి, ఆ తర్వాత మొదటి సీక్వెల్ కు ఏ మాత్రం సంబంధం లేకుండా కొంతమంది సినిమాలు చేస్తుంటే మరికొందరు మాత్రం ఒకే కథను రెండు భాగాలుగా చేసి సీక్వెల్ పేరుతో కథను కంటిన్యూ చేస్తున్నారు. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీ ఈ సీక్వెల్స్ ను విపరీతంగా ఫాలో అవడానికి కారణం మాత్రం రాజమౌళినే. బాహుబలి సినిమాతో రాజమౌళి ఈ ట్రెండ్ ను మొదలుపెట్టగా తర్వాత దాన్ని అందరూ ఫాలో అవుతున్నారు. బాహుబలి తర్వాత సీక్వెల్స్ ట్రెండ్ ను ఫాలో అవుతూ ఇప్పటికే పదుల సంఖ్యలో సినిమాలొచ్చాయి. అందులో టాలీవుడ్ లోని అగ్ర హీరోలకు సంబంధించిన సినిమాలు కూడా ఉన్నాయి. టాలీవుడ్ లోని టైర్1 హీరోల్లో సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మినహాయించి మిగిలిన అందరూ ఈ సీక్వెల్స్ ను చేసిన వాళ్లే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పటికే పుష్ప1, పుష్ప2 పేరిట సీక్వెల్ సినిమాలు చేయగా, ఆ రెండు సినిమాలూ ఒకదాన్ని మించి మరొకటి బ్లాక్ బస్టర్లుగా నిలవడంతో పాటూ ఎన్నో రికార్డులను కూడా సొంతం చేసుకున్నాయి. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నుంచి గతేడాది దేవర1 రాగా దానికి సీక్వెల్ గా దేవర2 రావాల్సి ఉంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కనున్న దేవర2లోనే సినిమా అసలు కథ దాగి ఉంది. ఇక పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అయితే ఈ ట్రెండ్ మొదలైందే తనతో కాబట్టి అందరికంటే ఎక్కువ సీక్వెల్స్ అతని ఖాతాలోనే ఉన్నాయి. ఆల్రెడీ బాహుబలి సిరీస్‌లను చేసి వాటితో మంచి హిట్లు అందుకున్న డార్లింగ్ ప్రభాస్.. సలార్, కల్కి 2898ఏడి సినిమాలకు సీక్వెల్స్ చేయాల్సి ఉంది. ఇక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ విషయానికొస్తే ప్రస్తుతం ఆయన చేస్తున్న హరి హర వీరమల్లు కూడా రెండు భాగాలుగా రానుంది మొదటి భాగం జులై లో రిలీజ్ కానుండగా, రెండో భాగం ఎప్పుడొస్తుందనేది తెలియదు. దీంతో ఇప్పటివరకు సీక్వెల్స్ అనౌన్స్ చేయని టాలీవుడ్ టైర్1 హీరోలుగా మహేష్, చరణ్ మిగిలారు.



# తండేల్ కాంబో మరో ప్రాజెక్ట్..?

హీరో, డైరెక్టర్ కాంబో హిట్ పడింది అంటే ఆ కాంబినేషన్ లో మరో సినిమా చేయడం కామన్. అలాంటి కాంబో సినిమా వస్తే ఆడియన్స్ లో కూడా ఒక స్పెషల్ క్రేజ్ ఏర్పడింది. అలాంటి ఒక సూపర్ హిట్ కాంబో మళ్లీ సినిమా చేసే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇంతకీ ఎవరా హీరో, డైరెక్టర్ అంటే అక్కినేని యువ సామ్రాట్ నాగ చైతన్య, డైరెక్టర్ చందు మొండేటి అని తెలుస్తుంది. అంతకుముందు ఇద్దరు కలిసి సవ్యసాచి, ప్రేమం సినిమాలు చేశారు. ఐతే హ్యాట్రిక్ సినిమా తండేల్ మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. %ూశ్రీంశీ =ఝుం% - హిట్ మూవీ ఫ్రాంచైజీ కాదంటే ఎవరు చూస్తారు...? ఒక సినిమా సెట్స్ మీద నుంచి పాజిటివ్ బజ్ ఏర్పరిస్తే అది పక్కా సూపర్ హిట్ అవుతుందని ప్రూవ్ చేసిన సినిమా తండేల్. సినిమా షూటింగ్ దశలోనే తండేల్ హిట్ అనే టాక్ వచ్చింది. చందు, నాగ చైతన్య కాంబో అలా క్లిక్ అయ్యింది. ఐతే ఈ సినిమా తర్వాత నాగ చైతన్య నెక్స్ట్ విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండుతో సినిమా లాక్ చేసుకున్నాడు. తండేల్ తర్వాత నాగ చైతన్య సినిమా ఓకే అవ్వగా చందు నెక్స్ట్ సినిమా ఏంటన్నది క్లారిటీ రాలేదు. ఐతే చందు మొండేటి హీరోల లిస్ట్ లో తెలుగు, తమిళ స్టార్స్ ఉన్నారని తెలుస్తుంది. ఇదిలా ఉంటే చందు మొండేటి మళ్లీ నాగ చైతన్యతోనే సినిమా చేయాలనే ప్లానింగ్ లో ఉన్నారని టాక్. ఎలాగు తండేల్ హిట్ ఇచ్చాడు కాబట్టి చందు తో సినిమా అంటే నాగ చైతన్య కాదనే ఛాన్స్ లేదు. అందుకే మరో అద్భుతమైన కథతో చందు నాగ చైతన్య కలుస్తున్నారని తెలుస్తుంది. %ూశ్రీంశీ =ఝుం% - బిగ్గెస్ట్ 'వార్'కి కౌంట్ డౌన్ షురూ నాగ చైతన్య కూడా కార్తీక్ దండు సినిమా పూర్తి కాగానే వెంటనే మరో సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లానై చూస్తున్నాడు. అక్కినేని హీరోల్లో వరుస సినిమాలు చేస్తూ వాటితో హిట్లు కొడుతూ కెరీర్ లో దూకుడు చూపిస్తున్నాడు నాగ చైతన్య. తప్పకుండా చందుతో మరో సినిమా ఉంటే మాత్రం అతనికి మరో సూపర్ హిట్ దక్కుతుందని చెప్పొచ్చు. నాగ చైతన్య కూడా ఇక మీదట కంటెంట్ ఉన్న సినిమాలనే చేయాలని ఫిక్స్ అయ్యాడు. అందుకే అతనికి వరుస సక్సెస్ లు పడుతున్నాయి.

# సౌదీకి షాక్ ఇచ్చిన బీసీసీఐ, ఈసీబీ..! టీ20 లీగ్‌కు సహాయ నిరాకరణ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సౌదీకి షాక్ ఇచ్చాయి. ఆ దేశ టీ20 లీగ్ ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చేందుకు నిరాకరించాయి. సౌదీ టీ20 లీగ్‌ను అడ్డుకునేందుకు రెండుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఈ క్రమంలో రెండు బోర్డులు తమ ఆటగాళ్లు సౌదీ టీ20 ఈగ్‌లో పాల్గొనేందుకు ఎన్‌వోసీ ఇవ్వబోవడం లేదు. సౌదీ టీ20 లీగ్‌లో సుమారు రూ.3,442 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఈ నెలలో లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా కొత్త లీగ్‌ను వ్యతిరేకించే విషయంలో ఐక్యంగా ఉండాలని ఈసీబీ, బీసీసీఐ అంగీకరించినట్లుగా బ్రిటిష్ వార్త పత్రిక గార్డియన్ ఓ కథనాన్ని ప్రచురించింది. కొత్త టోర్నీలో ఆడాలనుకునే ఆటగాళ్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయకూడదని రెండు బోర్డులు అంగీకారానికి వచ్చాయి. ఐసీసీ వద్ద సైతం లాబీయింగ్ చేయాలని నిర్ణయించినట్లు ఆ నివేదిక తెలిపింది. మరోవైపు, క్రికెట్ ఆస్ట్రేలియా లీగ్‌లో సౌదీ భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది. నివేదిక ప్రకారం.. సౌదీ అరేబియాకు ఆస్ట్రేలియాకు చెందిన ఎస్ఆర్‌జే స్పోర్ట్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ కొత్త లీగ్‌ను ఏర్పాటు చేసేందుకు 400 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. ఇందులో, ఎనిమిది జట్లు ప్రతి సంవత్సరం వేర్వేరు వేదికల్లో నాలుగు టోర్నమెంట్లు ఆడతాయి. దీన్ని టెన్నిస్ గ్రాండ్ స్లామ్‌తో పోలుస్తున్నారు. బిగ్ బాష్ లీగ్ (%దీదీూ%) ఫ్రాంచైజీలు పాలకమండలి, రాష్ట్రాల యాజమాన్యంలో ఉన్నందున ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి లాభాలను ఆర్జించడంపై సీఏ ప్రధానంగా లక్ష్యం పెట్టుకున్నది. ఇదిలా ఉండగా.. ఐసీసీ చైర్మన్‌గా జై షా కొనసాగుతున్నారు.

# త్వరలో టీపీబీఎల్



**హైదరాబాద్-నవభూమి:** త్వరలో మరో లీగ్ క్రీడాభిమానులను అలరించబోతున్నది. తెలంగాణ ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్(టీపీబీఎల్) అన్ని హంగులతో రాబోతున్నది. ఆరు జట్ల కలయికతో వచ్చే నెల 3 నుంచి 6వ తేదీ వరకు టీపీబీఎల్ ప్రి సీజన్ జరుగనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 500 మందికి పైగా ప్లేయర్లు పోటీపడే అవకాశమున్న లీగ్‌కు సంబంధించిన వివరాలను అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లీగ్ వివరాలను ప్రకటించారు. లీగ్‌లో ఆరు జట్లు హైదరాబాద్ హ్యాక్స్, రంగారెడ్డి రైనోస్, వరంగల్ వారియర్స్, కరీంనగర్ కింగ్స్, నిజామాబాద్ నవాబ్స్, మహబూబ్‌నగర్ బుల్స్ పోటీపడనున్నట్లు టీబీఏ అధ్యక్షుడు రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిభ కల్గిన ప్లేయర్లను వెలుగులోకి తీసుకొచ్చేందుకు టీపీబీఎల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

నవక్రీడ

# భారత్, ఇంగ్లాడ్ టెస్ట్‌ల మధ్య జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి.. నిజమేనా..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరినప్పుడు, గెలుస్తుందని అందరికీ చాలా ఆశలు ఉన్నాయి. మొదటి మ్యాచులో పలువురు ఆటగాళ్లు సెంచరీలు సాధించగా, జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటి ఐదు వికెట్లు తీసినా కూడా లీడ్స్‌లో జరిగిన మ్యాచ్ భారత్ ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన వ్యక్తిగత ప్రదర్శనలు ఉన్నప్పటికీ, జట్టు తుది ఫలితాన్ని మార్చుకోలేకపోయింది. ప్రస్తుతం భారత జట్టు 0-1 తేడాతో వెనుకబడి ఉంది. ఇంగ్లాండ్‌తో ఆడిన తొలి టెస్ట్‌లో ఓటమి పాలైంది. ఈ సందర్భంగా బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడం అనే ఆలోచన చర్చకు వచ్చింది.దీనిపై రవిచంద్రన్ అశ్విన్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడం కంటే, అతను రెండో టెస్ట్ ఆడాలని, 1-1 తేడాతో సిరీస్‌ను సమం చేయడానికి ప్రయత్నించాలని అభిప్రాయపడ్డారు. భారత బౌలింగ్ యూనిట్‌లో జస్ప్రీత్ బుమ్రా పేస్ అటాక్‌ను ఆధిపత్యం చూపించినప్పటికీ, ఇంగ్లాండ్ పర్యటనలో అతనికి పెద్దగా సపోర్ట్ లభించలేదు. లీడ్స్ మ్యాచ్‌లో, బుమ్రా రెండు ఇన్నింగ్స్‌లలో దాదాపు 45 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఇది భారత బౌలర్ల మధ్య రెండో అత్యధిక ఓవర్ల మ్యాచ్ అని చెప్పవచ్చు. దీంతో అతనికి రెస్ట్ అవసరం అని చెబుతున్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**